అగ్రి క్లినిక్ SM

సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

సంపుటి: 9 సంచిక: 7 డిసెంబర్, 2018 పేజీలు: 64 వెల: ₹30/-

సంక్షుభిత వ్యవసాయానికి సమగ్ర సస్య చికిత్స

ధాన్యపు జాతి, పప్పుజాతి పశుగ్రాసం పంట రకాలు
సాగు విధానం, వాటి పోషక విలువలు

హస్తినలో కదం తొక్కిన కర్షక సేన

రైతు ఉద్యమ నామ సంవత్సరానికి ఘనవీడ్కోలు

ఆతిథ్య రాజధానిలో ఘనంగా మోగిన
"కొక్కొరోకో" మేలుకొలుపు

పాల దిగుబడి పెరగాలంటే
ఎంపిక చేయవలసిన పశువులు - జాగ్రత్తలు

ఉద్యాన పంటల్లో జిగురు అట్టల, బుట్టల ఉపయోగాలు



An ISO 9001-2015 and 14001-2004 Certified Company

JUNNA SOLAR

Save Energy Sell Energy

సబ్సిడితో సోలార్ పంప్ సెట్

కరెంట్ కోతతో పనిలేదు - జున్నా సోలార్ పంపు సెట్లు
మరియు ప్యానల్స్‌కు ఏదీ సాటిరాదు !!

జున్నా సోలార్ సిస్టమ్స్ ప్రై. లిమిటెడ్.

An ISO 9001-2015 and 14001-2004 Certified Company

కూకట్‌పల్లి, హైదరాబాద్. సెల్ : 07702425678/040-6599 9222

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
RNI APTEL / 2010 /34567

సంపుటి: 9 సంచిక: 7 డిసెంబర్, 2018

ఎడిటర్
ఏలూరి సాంబశివరావు, M.Sc., (Hort),
శాసన సభ్యులు, ఆంధ్రప్రదేశ్

సంపాదక మండలి
ఏటుకూరి కిరణ్ కుమార్, B.Sc. (Ag), M.B.A
యెనిగళ్ళ శ్రీకాంత్, B.Sc. (Ag), M.B.A
సయ్యద్ ఫాజిల్ అహ్మద్, M.Sc. (Ag)

అసోసియేట్ ఎడిటర్
వై.వి. నరసింహారావు

డిజైనింగ్ & డి.టి.పి.
మోటూరి ఆదినారాయణ (బాబు)
మేడికొండూరు మధుబాల

కమ్యూనికేషన్స్ & మార్కెటింగ్
ఎలిమిశెట్టి రాంబాబు

Printer, Publisher, and Owned by :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)
MLA, Andhra Pradesh

Printed at Prajasakthi Daily Printing Press
M.B. Bhavan, RTC 'X' Roads, Hyderabad - 20.

Published at :
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. Telangana, India

Editor :
Yeluri Sambasiva Rao, M.Sc., (Hort)
MLA, Andhra Pradesh

Editorial & Marketing Office :
Agri ClinicTelugu Monthly
Plot No. 5, MJR Residency, Vittal Nagar,
Chinatokatta, New Bowenpally,
Secunderabad - 11. Telangana, India
Phone : 040-40206238
E-mail : agriclinic.org@gmail.com

No Part of this magazine can be reproduced, limited or transmitted in any form, including electronic, mechanical, photo copying, recording or any information stage retrieval system or extracted in any way without permission from the publisher. Views expressed in the magazine need not necessarily be those of the Editor / Publisher

చదవండి! చదివించండి!!
అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
Visit us at : www.agriclinic.org

సంపాదకీయం

పౌష్టిక వృద్ధికి, రైతు ప్రగతికి వేదిక కోళ్ళ పరిశ్రమ

వ్యవసాయ అనుబంధ రంగాల్లో అతి ప్రాముఖ్యత కలిగిన రంగం కోళ్ళ పరిశ్రమ. అంతర్జాతీయంగా ప్రభుత్వాల సహకారం లేకుండా రైతన్నలే ఛోదకులుగా విస్తరించిన కోళ్ళ పెంపకం నేడు ప్రపంచ దేశాల ఆర్థిక స్థితి గతులను శాసించడమే కాకుండా, తృతీయ ప్రపంచ దేశాలను పట్టి పీడిస్తున్న పౌష్టిక ఆహార లోపాలను సరిదిద్ది శక్తివంతమైన మానవ వనరుల వికాసానికి కోడిగుడ్లు, మాంసం, కోళ్ళ విసర్జితాలు ఎన్నో ఆశలను మోసులెత్తించి వికాసంలో తమదైన శైలిలో మానవ మనుగడకు దోహదం చేస్తున్నాయి. ఆదిమకాలం నుండి జంతువులను, పక్షులను మచ్చిక చేసుకొని వాటి అండతో మానవుడి భోజన విస్తరి ప్రమాణాలను పెంచుకోవడమే కాకుండా క్రమేణా వాణిజ్యపరంగా లాభసాటి వృత్తిగా మాంసం, పాలు అందచేసి ఈ జీవరాశి మనకెంతో మేలు చేస్తున్న సంగతి విదితమే. ముఖ్యంగా మన గృహపరిసరాల్లో మన మధ్యనే తిరుగుతూ మనం వృధా చేస్తున్న, విసిరిపారేసిన ఆహార పదార్థాలను తిని మనకు మేలైన పోషకాహారంగా గుడ్లను, మాంసాన్ని అందిస్తున్న కోళ్ళ పరిశ్రమ మానవ జీవితాన్ని ఎంత ప్రభావితం చేస్తుందో ఆధునిక యుగంలో మనం చూస్తున్నాం. ప్రకృతి వైపరిత్యాలతో, పలు రకాల చీడపీడలతో వ్యవసాయ పంటలు రైతుకు గిట్టుబాటుగా లేనప్పుడు ఒకప్పుడు మనలను ఆదుకున్న పెరటికోళ్ళు ఇప్పుడు బృహత్తర పరిశ్రమగా మారి మన జీవన విధానాన్ని శాసించే స్థాయికి ఎదగడం ముదావహం. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా లక్షలాది మందికి ఉపాది కల్పిస్తూ, పేదవాడి పౌష్టికాహారంగా మనం మలచుకున్న ఈ కోడి మాంసం, గుడ్ల ఉత్పత్తి వ్యాపకం మానవ వికాసంలో ఒక అరుదైన వృత్తి. మాంసం పరిశ్రమలో అగ్రస్థానంలో ఉన్న తెలంగాణ రాష్ట్ర రాజధాని ఆ మాటకొస్తే తెలుగు వెలుగుల ఆతిధ్యరాజధాని హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం జరిగే ఉత్సవాలు కేవలం హైటెక్స్ ప్రాంగణానికే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ప్రగతి వెలుగులను వ్యాపింపచేస్తుంది. పౌల్ట్రీ ఇండియా పేరుతో ఆసియా ఖండంలోనే అతిపెద్ద ప్రదర్శన, సాంకేతిక సదస్సుల వేదికగా జరిగే ఈ మహా ఉత్సవం 2018 నవంబరులో హైటెక్స్ వేదికగా కన్నుల పండుగగా జరుగడం ముదావహం. భారత దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా మేధోరాజధానిగా కీర్తి శిఖరాలను అందుకుంటున్న సాఫ్ట్‌వేర్ పరిశ్రమలే కాకుండా, ఆరోగ్య రాజధానిగా ప్రపంచంలోనే రోగ నిరోధక వ్యవస్థకు కొత్త నిర్వచనం చెప్పిన మహానగరం ఈ వేడుకలకు 12 సం॥లుగా నిలయంగా మారడం తెలుగు ప్రజలందరూ గర్వించదగిన అంశం. ముఖ్యంగా రెండు తెలుగు రాష్ట్రాలూ, కోడి మాంసం, గుడ్ల ఉత్పత్తిలో అగ్రస్థానానికి పోటీపడుతుండగా మనదేశం ఈ పరిశ్రమ పరంగా ప్రపంచ స్థాయిలోనే మూడవ స్థానంలో ఉండడం కేవలం మన రైతాంగం, పారిశ్రామిక వేత్తల స్వయం కృషి, ఎదుగుదల గురించిన పట్టుదలే ప్రధానమైనది, ప్రశంసనీయమైనది కూడా. భారత్‌లోని జనాభాలో 50 శాతం కలిగిన మహిళలు ఆకాశంలో సగం, భూమిపైనా సగం అన్న నినాదంతో పురుషులతో సమానంగా ముందుకు వెళుతున్న నేపద్యంలో, గర్భిణీ సమయంలోనూ, ప్రసవ సమయంలోనూ, పౌష్టికాహార లోపంతో ఆ తరువాత జీవిత మంతా వారి పిల్లలతో రక్తహీనత వల్ల వచ్చే దీర్ఘరోగాలతో కృంగి కృశిస్తున్న సమయంలో నవతరాన్ని ప్రసాదించే తల్లుల, వారి పిల్లల భవిష్యత్ కొరకు కోళ్ళ పెంపకాన్ని, దాని వేదికగా మారిన పరిశ్రమను సంక్షోభాల నుండి రక్షించుకోవడానికి తీసుకోవలసిన చర్యలు, అవరోధాలను అధిగమించి పరిశ్రమను ముందు యుగం వికాసకేంద్రంగా తీర్చి దిద్దడానికి పౌల్ట్రీ ఇండియా 2018 ఘనవిజయం సాధించడాన్ని అభినందిస్తూ, ఈ పరిశ్రమ పితామహుడుగా పద్మశ్రీ డా॥ బి.వి రావు గారి స్ఫూర్తితో మరింత ముందుకు వెళ్ళాలని సస్య విప్లవ శుభాకాంక్షలు సంబంధిత వర్గాలకు అందచేస్తూ...

ఏలూరి సాంబశివరావు

విషయ సూచిక

1. రబీలో శనగ పంటలో ఎరువుల యాజమాన్యం 5
   మరియు ఆశించే పురుగులు, తెగుళ్ళ వాటి నివారణ చర్యలు
2. దాళ్వాలో నేరుగా విత్తే వరి సాగుకు అనువైన వరి రకాలు - వాటి లక్షణాలు 7
3. మొక్కజొన్నలో నీటి యాజమాన్య పద్ధతులు 10
4. రబీలో వరి నారు పెంచడంలో మెళకువలు 12
5. మెంతుల పంట - సాగు విధానం 13
6. జామ తోటల సాగులో నులిపురుగుల బెడద 15
   సమగ్ర యాజమాన్య పద్ధతులు
7. పాల దిగుబడి పెరగాలంటే ఎంపిక చేయవలసిన పశువులు - జాగ్రత్తలు 17
8. అధిక ఆదాయానికి విత్తన ఎంపిక ప్రాముఖ్యత 22
   రైతు స్థాయిలో విత్తన నాణ్యత పరీక్షలు
9. పత్తి తరువాత శనగసాగు లాభాలు బాగు 26
10. ధాన్యపు జాతి, పప్పుజాతి పశుగ్రాసం పంట రకాలు 27
    సాగు విధానం, వాటి పోషక విలువలు
11. రబీలో సాగు చేసే పంటల్లో కలుపు నివారణ చర్యలు - జాగ్రత్తలు 31
12. సమస్య - పరిష్కారం 34
13. పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు 37
14. ఉద్యాన పంటల్లో జిగురు అట్టల, బుట్టల ఉపయోగాలు 44
15. పౌల్ట్రీ రంగంలో స్వదేశీ సాధికారతకు మంగళం 45
    ఎన్.జి.ఒల రూపంలో బహుళ జాతి సంస్థల కుట్ర
16. పౌల్ట్రీ రంగ అగ్రగామిగా త్వరలో భారత్ 47
    నోవాటెల్‌లో వెల్లివిరిసిన సాంకేతిక పరిజ్ఞానం
17. ఆతిథ్య రాజధానిలో ఘనంగా మోగిన "కొక్కురోకో" మేలుకొలుపు 48
    పౌల్ట్రీ ఇండియా -2018 ఘన వైభవం
18. ఖండాంతరాల్లో తెలంగాణ విత్తనం 52
    తెలంగాణ విత్తనానికి ఐక్యరాజ్య సమితి ప్రశంసలు
19. హస్తినలో కదం తొక్కిన కర్షక సేన 55
    రైతు ఉద్యమ నామ సంవత్సరానికి ఘనవీడ్కోలు
20. ఉల్లి పంటలో సస్యరక్షణ చర్యలు 60

ప్రస్తుతం కూలీల కొరత ఉండడం, కూలీల రేట్లు పెరగడంతో రైతుకు సాగు ఖర్చు పెరిగి వరి సాగు భారంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో నేరుగా విత్తే వరి సాగు విధానం ఎంతగానో ప్రాచుర్యం పొందింది. ఈ పద్ధతిలో నారుమడి తయారీ, నారుపోయడం, నాట్లు వేయాల్సిన అవసరం ఉండదు.

7 దాళ్వాలో నేరుగా విత్తే వరి సాగుకు అనువైన వరి రకాలు - వాటి లక్షణాలు

మెంతి ఎటువంటి వాతావరణంలోనైనా పెరుగుతుంది. ఈ మొక్క చలి మరియు గడ్డకట్టే వాతారణాన్ని తట్టుకోగలదు. దీన్ని అత్యల్ప మరియు మోస్తరు వర్షపాతం కలిగిన ప్రదేశాల్లో సాగు చేసుకోవచ్చు. అధిక వర్షపాతం గల ప్రదేశాలు మాత్రం ప్రతికూలమైనవి.

13 మెంతుల పంట - సాగు విధానం

రైతులు తాము కొనుగోలు చేసినా లేదా తమ పొలంలో పండించిన విత్తనాలను విత్తడానికి ముందే కొన్ని పరీక్షలను నిర్వహించి విత్తన నాణ్యతను తమ స్థాయిలో తెలుసుకోవచ్చు. విత్తనాల రంగు, పరిమాణం, ఆకారాన్ని బట్టి విత్తన నాణ్యతను అంచనా వేయడం పురాతన కాలం నుండి ఆచరిస్తున్న పద్ధతి.

22 అధిక ఆదాయానికి విత్తన ఎంపిక ప్రాముఖ్యత

నేడు పొగాకు పంటపై రైతులకు ఆశించిన మేర లాభాలు రాకపోవడంతో క్రమ క్రమంగా పొగాకు సాగు తగ్గుతూ వస్తుంది. నేడు వ్యవసాయం లాభదాయకంగా మార్చాలనే తలంపుతో రైతులు పొగాకు బోర్డు సంస్థల సైతం ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు.

37 పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు

ముఖ్యమైన వాణిజ్య పంటల్లో ఉల్లి కూడా ఒకటి. ఉల్లి ఉత్పత్తిలో చైనా తరువాత భారతదేశం రెండో స్థానంలో ఉంది. ఉల్లిగడ్డ శీతాకాలం పంట. అన్ని రకాల భూముల్లో ఉల్లిగడ్డను సాగుచేయవచ్చు. మధ్యస్థ నల్లరేగడి నేలలు అనుకూలం. ఉల్లి పంట పెరుగుదలకు 12.8-210 సెం. ఉష్ణోగ్రత వాతావరణ అనుకూలం.

60 ఉల్లి పంటలో సస్యరక్షణ చర్యలు

రైతు ఉద్యమనామ సంవత్సరానికి ఘనవీడ్కోలు
మరిన్ని అస్త్రాలతో 2019 ఎన్నికల్లో రైతు సాధికారతా శంఖారావం

దశలవారీగా ఈ సంవత్సరకాలంలో అనేకసార్లు ఢిల్లీని తాకిన రైతల అసమ్మతి సెగ ఇటీవల కాలంలో పెను ఉప్పెనగా మారి సంఘటిత ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక, 'అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి' చందంగా రైతుల జీవితాలు కొడిగట్టి కునారిల్లుతున్న సమయంలో సంఘటిత రైతాంగం దేశ అత్యున్నత ప్రజాస్వామ్య పీఠమైన పార్లమెంటును ముట్టడించడానికి తరలి రావడం ఈ సంవత్సరంలో ఇది ఐదవసారి కావడం విశేషం.

55

రబీ శనగ పంటలో ఎరువుల యాజమాన్యం

ఆశించే పురుగులు, తెగుళ్ళు వాటి నివారణ చర్యలు

డా॥ బి. సుధానంద్, ఎ. ప్రేమ్ కుమార్, వ్యవసాయ అభివృద్ధి ప్రయోగశాల, తిరుపతి, ఫోన్: 0877-2244866

శనగను రబీ సీజన్లో పండిస్తారు. వీన్ని అక్టోబరు నుండి నవంబరు మొదటి పక్షం వరకు విత్తుకోవచ్చును. ఖరీఫ్‌లో కొర్ర పంటను సాగు చేసుకొని, రబీలో శనగను సాగు చేసుకోవటం వల్ల రైతులు అధిక ఆదాయం పొందవచ్చు అని పరిశోధనలో తేలింది.

ఎరువుల యాజమాన్యం :

ఎరువులను భూసార పరీక్షలు చేసుకొని, దాని ప్రకారంగా ఎరువులను వాడుకోవాలి. సాధారణంగా శనగలో 8 కిలోలు నత్రజని, 20 కిలోలు భాస్వరాన్నిచ్చే ఎరువులను ఎకరాకు వేసుకోవాలి. అన్ని ఎరువులు దుక్కిలోనే వేసుకోవాలి. ఎకరాకు యూరియా 18 కిలోలు మరియు 125 కిలోలు సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వేసుకోవాలి లేదా డి. ఎ. పి ఎకరానికి 50 కిలోలు వేసుకోవాలి. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వేసినట్లయితే పంటకు కావలసిన గంధకం కూడా లభిస్తుంది. ఎకరానికి జింక్ సల్ఫేటును 20 కిలోలు వేసుకోవాలి.

పురుగులు / తెగుళ్ళు :

1. శనగ పచ్చ పురుగు :

తల్లి పురుగు లేత చిగుళ్ళపై, పూ మొగ్గలపై, లేత పిందెలపై విడివిడిగా లేత పసుపు రంగు గుడ్లని పెడుతుంది. గుడ్ల నుండి వెలువడిన నార పురుగులు మొగ్గల్ని గోకి తింటూ తరువాత దశలో మొగ్గల్ని తొలిచి కాయలోకి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయటుంచి లోపల గింజలను తిని డొల్ల చేస్తాయి. పురుగు తిన్న కాయలకు గుండ్రటి రంధ్రాలు కనిపిస్తాయి.

నివారణ :

పంటను సరైన కాలంలో విత్తుకోవాలి. వేసవిలో లోతుగా దుక్కులు దున్నుకున్నట్లయితే భూమిలో కోశస్థ దశలు బయటపడి పక్షులు

ఏరుకుని తింటాయి. చుట్టు ప్రక్కల 4 వరుసల జొన్న పంటను వేయాలి. శనగలో అంతర పంటలుగా ఆవాలు మరియు ధనియాలను 8:2 సాగు చేసుకోవటం వల్ల పరాన్న భుక్కులు పెరగడానికి అనుకూల వాతావరణం ఏర్పడి పురుగు సహజసిద్ధ నివారణలో తోడ్పడుతుంది. పొలంలో అక్కడక్కడ 50-100 బంతి మొక్కలు నాటుకోవాలి. పైన తెలిపిన విధంగా పురుగును నియంత్రించలేకపోతే క్రిమిసంహార మందులైన ఎసిఫేట్ 1 గ్రా. లేదా రైనాక్సిపైర్ 0.2 మి.లీ. లేదా క్వినాల్ ఫాస్ 2 మి.లీ. లేదా ఇండాక్సాకార్బ్ 1 మి.లీ. లేదా స్పైనోసాడ్ 0.35 మి.లీ. చొప్పున లీటరు నీటికి కలిపి పూత, పిందె దశల్లో మందులను మార్చి మార్చి పిచికారీ చేయవలెను.

2. పచ్చ రబ్బరు పురుగు :

ఈ పురుగు పైరు తొలి దశలో ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. ఇది మొగ్గ దగ్గర పత్రహరితాన్ని గోకి తిని నష్టం చేకూరుస్తుంది. దీని ఉధృతి ఎక్కువైనప్పుడు ఆకులు పాలిపోయి రాలిపోతాయి.

నివారణ :

దీని ఉధృతి ఎక్కువైనప్పుడు ఎసిఫేట్ 1 గ్రా. లేదా థయోడికార్బ్ 1.5గ్రా. లేదా ఇండాక్సాకార్బ్ 1మి.లీ. లేదా రైనాక్సిపైర్ 0.2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

3. ఎండుతెగులు :

ఈ తెగులు సోకిన మొక్కలు కాడలతోపాటు ముడుచుకుపోయి అక్కడక్కడ గుంపులు, గుంపులుగా చనిపోతాయి. వేరు మరియు కాండాన్ని చీల్చి చూసినప్పుడు గోధుమ లేదా నలుపు రంగులో చార

కనిపిస్తుంది. ఈ తెగులు కలుగచేసే శిలీంధ్రం విత్తనం ద్వారా మరియు మట్టి ద్వారా వ్యాపిస్తుంది.

నివారణ :

ఈ తెగులను తట్టుకునే రకాలైన ఐసిసివి-2, ఐసిసివి-10, జె.బి-11 మరియు ఐసిసివి-37ను విత్తుకోవాలి. మొక్కల మొదళ్ళు తడిచే విధంగా కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3గ్రా./లీ. నీటికి కలిపి పోయాలి.

4. మొదలు కుళ్ళు తెగులు :

ఈ తెగులు సోకిన తొలి దశలో కాండల పై తెల్లటి శిలీంధ్ర బీజాలు ఆవగింజల మాదిరిగా కనిపిస్తాయి. మొక్క యొక్క కాండం మొదలుపై నొక్కు ఏర్పడి మొక్క చనిపోతుంది. దీని ఉధృతి ఎక్కువ ఉష్ణోగ్రతలు ఉన్నప్పుడు, అంతగా కుళ్ళని సేంద్రియ పదార్థం నేలలో ఉన్నప్పుడు, నేలపై ఎక్కువ తేమ శాతం ఉన్నప్పుడు ఎక్కువ అవుతుంది.

నివారణ :

కుళ్ళని చెత్తని విత్తటానికి ముందు పొలంలో తీసివేసి, పొలాన్ని శుభ్రంగా ఉంచుకోవాలి. విత్తన శుద్ధి చేసుకోవాలి. జొన్న మరియు ఇతర దీర్ఘకాలిక పంటలతో పంట మార్పిడి చేసుకోవాలి.

5. వేరు కుళ్ళు తెగులు :

ఈ తెగులు పూత మరియు కాయ దశల్లో ఎక్కువగా కనిపిస్తుంది. వేర్లు నల్లగా మారి పూర్తిగా కుళ్ళిపోతాయి. బెట్ట పరిస్థితులు మరియు ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటుంది.

నివారణ :

శిలీంధ్ర నాశినితో విత్తన శుద్ధి చేసుకోవాలి. సకాలంలో విత్తనాన్ని విత్తుకోవడం వల్ల పంట చివరి దశలో బెట్టకు మరియు అధిక ఉష్ణోగ్రతలకు గురికాకుండా తెగులు తీవ్రతను తగ్గించుకోవచ్చు.

దాళ్వాలో నేరుగా విత్తే వరి సాగుకు అనువైన రకాలు వాటి లక్షణాలు

డా॥ చాముండేశ్వరి, శాస్త్రవేత్త (జన్యు మరియు ప్రజనన విభాగం),
డా॥ పి.వి. సత్యనారాయణ, ప్రధాన శాస్త్రవేత్త (వరి),
డా॥ బి.వి .యన్.యస్.ఆర్. రవి కుమార్, డా॥ యం. గిరిజారాణి,
డా॥ పి.వి. రమణారావు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, మారుటేరు, ప.గో.జిల్లా.

మారుతున్న వాతావరణ మరియు సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నాట్ల విధానంలో వరి సాగుకు ప్రత్యామ్నాయ విధానాలకు ఆచరించవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది. నాట్ల విధానంలో నారుమడి తయారీ, నారుపోయడం, నారు తీయడం, నారు మోయడం, నాట్లు వేయడం వంటి పనులకు కూలీల అవసరం ఎంతగానో ఉంది. ప్రస్తుతం కూలీల కొరత ఉండడం, కూలీల రేట్లు పెరగడంతో రైతుకు సాగు ఖర్చు పెరిగి వరి సాగు భారంగా మారింది. ఇటువంటి పరిస్థితుల్లో నేరుగా విత్తే వరి సాగు విధానం ఎంతగానో ప్రాచుర్యం పొందింది. ఈ పద్ధతిలో నారుమడి తయారీ, నారుపోయడం, నాట్లు వేయాల్సిన అవసరం ఉండదు. కాబట్టి శ్రమ మరియు కూలీల ఖర్చు తగ్గుతుంది. కాలపరిమితి నాట్ల విధానంలో కన్నా 7-10 రోజులు తక్కువగా వస్తుంది.

దిగుబడులు నాట్ల విధానంలో కన్నా అధికంగా రావడంతో మన రైతాంగం నేరుగా విత్తే పద్ధతిపై మక్కువ చూపుతున్నారు. అయితే దాళ్వా పంటను ఎక్కువగా గోదావరి జిల్లాల్లోనూ, గుంటూరు, కృష్ణా, ఉత్తర కోస్తా జిల్లాల్లో నీటి వసతి ఉన్న ప్రాంతాల్లో వేస్తారు. గోదావరి జిల్లాల్లో దమ్ము చేసిన మాగాణుల్లో నేరుగా విత్తే విధానం ఎక్కువగా ఆచరణలో ఉంది. గుంటూరు, కృష్ణా మరియు ఉత్తర కోస్తా జిల్లాల్లో దుక్కి చేసిన పొలాల్లో పొడి విత్తనాన్ని విత్తే విధానం ప్రాచుర్యం పొందింది. ఇప్పటి వరకు లభ్యమవుతున్న రకాలన్నీ నాట్లవిధానం కోసం రూపొందించబడినవి. అయితే అన్ని రకాలు నేరుగా విత్తే వరి సాగుకు అనుకూలం కాదు. ఎందుకంటే నేరుగా విత్తినప్పుడు చ.మీ. మొక్కల సాంద్రత ఎక్కువగా ఉంటుంది. కాబట్టి మధ్యస్థంగా పిలకలు పెట్టి, పొడుగాటి వెన్నలు గల రకాలను ఎంచుకోవాలి. బలమైన వేరు వ్యవస్థ దృఢమైన కాండం కలిగి ఉండాలి. అందుచే పంట చేనుపై పడిపోకుండా ఉంటుంది.

దాళ్వాలో 120-125 రోజుల్లోపే పంట చేతికి వచ్చే రకాలను సాగు చేయాలి. ముఖ్యంగా శాఖీయ దశలో త్వరగా పెరిగి కలుపును అణగదొక్కగల శక్తిని కలిగి ఉండాలి. అంతేకాకుండా గింజరాలిక తక్కువగా ఉండి 2-3 వారాల నిద్రావస్థ కలిగినదై ఉండాలి. అందువల్ల కోత దశలో పంట అకాల వర్షాలకు గురైన చేనుపై గింజ మొలకెత్తకుండా, రాలకుండా ఉంటుంది. దాళ్వాలో సాధారణంగా వచ్చే అగ్గితెగులును మరియు దోమపోటుని ఖచ్చితంగా తట్టుకునేదై ఉండాలి. కాబట్టి నేరుగా విత్తే విధానంలో సాగుచేసేటప్పుడు ఈ పైన చెప్పిన లక్షణాలున్న రకాలను వేసినట్లయితే రైతుకు పంట ఖర్చు తగ్గి అధిక దిగుబడులతోపాటు అధిక నికరాదాయం వస్తుంది. దాళ్వాలో నేరుగా విత్తే వరి సాగుకు అనువైన వరి రకాలు వాటి లక్షణాలను కింద వివరించడమైనది.

యంటీయు – 3626 (ప్రభాత్) :

ఈ రకం కాలపరిమితి 125 రోజులు. అగ్గి తెగులును తట్టుకొంటుంది. ధాన్యం లావుగా ఉండడం వల్ల బొండాలు అనే పేరుతో పిలవబడుతుంది. గోదావరి జిల్లాలో ఎక్కువగా సాగులో ఉంది. ధాన్యం కేరళ, కర్ణాటక రాష్ట్రాలకు ఎగుమతి అవుతుంది. మన రాష్ట్రంలో ఎక్కువగా ఉప్పుడు రవ్వకు వినియోగిస్తారు. పంట చేను పడిపోదు. గింజ లావుగా, బరువుగా ఉండడం వల్ల దిగుబడి సామర్థ్యం ఎక్కువగా ఉంటుంది. ఎకరానికి 35 నుండి 40 క్వింటాళ్ళ ధాన్యం దిగుబడిని ఇస్తుంది.

యంటీయు–1121 (శ్రీపద్ధతి) :



ఈ రకం 125 రోజుల్లో కోతకి వస్తుంది. దోమపోటుని మరియు అగ్గితెగులును సమర్థవంతంగా తట్టుకుంటుంది. కాండం దృఢంగా ఉండి చేనుపై పడిపోదు. పంటకాలం పూర్తయిన తరువాత దృఢంగా ఉన్న కారణంగా కోత ఆలస్యమయినప్పుడు కూడా పడిపోదు. 2 వారాల నిద్రావస్థను కలిగి ఉంటుంది. గింజ రాలిక బాగా తక్కువగా ఉంటుంది. మొక్కలు ముదురు ఆకుపచ్చ రంగులో ఉంటాయి. కంకిలో చివరి వరకు గింజలు తోడుకుంటాయి. గింజలు మధ్యంలో సన్నగా ఉంటాయి. బియ్యం పారదర్శకంగా పొట్ట తెలుపు లేకుండా ఉండును. దిగుబడి ఎకరానికి 35–40 క్వింటాళ్ళు వస్తుంది.

యంటీయు – 1156 (తరంగిణి) :

ఈ రకం యొక్క కాలపరిమితి 115–120 రోజులు. దోమపోటును, అగ్గితెగులును బాగా తట్టుకోవడంచే రసాయనిక మందులకై ఖర్చు పెట్టనక్కర్లేదు. కాండం దృఢంగా ఉండి చేనుపై పడిపోదు. యంటీయు 1010లో ఉన్న లోప లక్షణాలైన గింజ రాలిక మరియు చేనుపై పడిపోయే వంగడాలను సరిచేస్తూ అదే గింజనాణ్యతతో ఈ రకం రూపొందించబడింది. 2 వారాల నిద్రావస్థ కలిగి ఉన్నది. కంకులు పొడవుగా ఉండి పోటాకు నుండి పూర్తిగా బయటకు వచ్చి కంకిలో చివరి గింజ వరకూ తోడుకుంటాయి. ధాన్యం పొడవుగా, సన్నగా, తెలుపుగా ఉంటుంది. పొట్ట తెలుపు లేదు. ఎగుమతులకు అనుకూలముగా ఉంటుంది. అతి స్వల్పకాలంలోనే అత్యంత ప్రాచుర్యం పొందిన రకం. ఎకరానికి 35–40 క్వింటాళ్ల దిగుబడి వస్తుంది.

యంటీయు – 1153 (పంద్ర) :



ఈ రకం 115– 120 రోజుల్లో కోతకి వస్తుంది. దోమపోటును, అగ్గి తెగులును తట్టుకుంటుంది. చేనుపై పడిపోదు. 2 వారాల నిద్రావస్థను కలిగి ఉంటుంది. గింజ రాలిక బాగా తక్కువగా ఉంటుంది. ఈ రకం దేశంలోని వివిధ రాష్ట్రాల్లో (ఒరిస్సా, ఛత్తీస్‌ఘడ్, మధ్యప్రదేశ్, పంజాబ్, బీహార్, కర్ణాటక, తమిళనాడు, కేరళ) జాతీయ వంగడాల విభాగం ద్వారా 2015లో విడుదల చేయబడింది. ధాన్యం లావుగా, పొడవుగా తెలుపు రంగులో ఉంటుంది. బియ్యం పారదర్శరంగా, పొట్ట తెలుపు లేకుండా ఉండి అధిక నిండుగింజల దిగుబడినిస్తుంది. ధాన్యం దిగుబడి ఎకరాకు 35–40 క్వింటాళ్ళనిస్తుంది.

యన్.యల్.ఆర్ – 34449 :

ఈ రకం పంట కాలం 120–125 రోజులు. అగ్గి తెగులును అత్యంత సమర్థవంతంగా తట్టుకుంటుంది. పొట్టిరకం. చేనుపై పడిపోదు. గింజరాలిక తక్కువ. ధాన్యం మధ్య సన్నగా తెలుపు రంగులో ఉండును. 2 వారాల నిద్రావస్థ ఉన్నది. దాళ్వాకు అనుకూలమైన రకాల్లో సన్నగింజ రకం. దిగుబడి ఎకరాకు 35 క్వింటాళ్ళు.

పైన వివరించిన రకాలే కాకుండా దమ్ము చేసిన మాగాణుల్లో విత్తుకోవడానికి ప్రత్యేకంగా వంగడాలను మార్కెట్‌లోని ప్రాంతీయ

వ్యవసాయ పరిశోధనా స్థానంలో రూపొందించబడినాయి. ఈ రకాలు చిరు సంచుల ప్రదర్శనలో ఉన్నాయి. రకాల లక్షణాలను కూడా పొందుపరచబడ్డాయి.

చిరు సంచుల పరీక్షల్లో ఉన్న రకాలు :

యంటీయు – 1210 :

ఈ రకం యొక్క పంట కాలం 120–125 రోజులు, దిగుబడి 35–40 క్వింటాళ్ళు. దోమ పోటును, అగ్గి తెగులును తట్టుకుంటుంది. కాండం దృఢంగా ఉండి చేనుపై పడిపోదు. గింజ మధ్యస్థ సన్నగా తెలుపు రంగులో ఉంటుంది. బియ్యం పొట్ట తెలుపు లేకుండా పారదర్శకంగా ఉంటుంది. గింజ రాలిక తక్కువ. 2 వారాల నిద్రావస్థ కలదు. 3వ స।। చారు సంచుల ప్రదర్శనలో ఉన్న రకం.

యంటీయు – 1224 :

ఈ రకం యొక్క పంట కాలం 125 రోజులు, దిగుబడి 35 క్వింటాళ్ళు. దోమ పోటును మరియు అగ్గితెగులును కొంత వరకు తట్టుకొనును. మొక్క పొట్టిగా మధ్యస్థ పొడవుగా ఉండి చేనుపై పడిపోదు. గింజలు మధ్యస్థ సన్నంగా తెలుపు రంగులో ఉండును. బియ్యం బిపిటి 5204ను పోలి ఉండును. 3వ సం।। చిరు సంచుల ప్రదర్శనలో ఉంది.

యంటీయు – 1211

ఈ రకం యొక్క పంట కాలం 120–125 రోజులు, దిగుబడి 35–40 క్వింటాళ్ళు. దోమ పోటును మరియు అగ్గితెగులును తట్టుకొనును. పంట చేనుపై పడిపోదు. పోటాకు పొడవుగా ఉంటుంది. గింజలు లావుగా ఉంటాయి. పొట్ట తెలుపు తక్కువ. గింజ రాలిక తక్కువ. 2 వారాల నిద్రావస్థ కలిగి ఉంది. 2వ సం।। చిరు సంచుల పరీక్షల్లో ఉన్న రకం.

యంటీయు – 1217

ఈ రకం యొక్క పంట కాలం 120–125 రోజులు, దిగుబడి 35–40 క్వింటాళ్ళు. దోమ పోటును మరియు అగ్గితెగులును ఎండాకు తెగులును తట్టుకుంటుంది. కాండం దృఢంగా ఉండి పంట చేనుపై పడిపోదు. గింజ రాలిక తక్కువ. వెన్నులు మొక్క యొక్క ఎత్తుకు మధ్యలో ఉండును. పోటాకులు పొడవుగా ఉండి వెన్నులకు కప్పి ఉంచును. ధాన్యం లావుగా, పొట్టిగా ఉండి తెలుపు రంగులో ఉండును. బియ్యం పొట్టతెలుపు లేకుండా ఉండును.

పైన వివరించిన రకాల్లో ఏదో ఒక రకాన్ని విత్తన లభ్యతను బట్టి ఎంచుకోవాలి. రకంతో పాటు సాగులో కొన్ని మెళకువలను పాటించినట్లయితే ఆ రకం యొక్క పూర్తిస్థాయి దిగుబడులను పొందవచ్చును.

1. పొలమంతా సమానంగా ఎత్తు పల్లాలు లేకుండా చదును చేసుకోవాలి. దీంతో పొలమంతా నీరు సమానంగా పారి కలుపు మందులు మరియు ఎరువుల వినియోగ సామర్థ్యం బాగుంటుంది.
2. ఎకరానికి సిఫార్సు చేసిన మోతాదు (12–15 కి/ఎ) ప్రకారమే విత్తనాలు వాడుకోవాలి. ఎక్కువ విత్తనం వాడితే మొక్కలు ఒత్తుగా ఉండి పోషకాల కోసం పోటీ ఏర్పడి బలహీనంగా ఉంటాయి. తక్కువ విత్తనం వాడితే పలుచగా సాంద్రత తక్కువగా ఉండి తక్కువ దిగుబడులు వస్తాయి.
3. సిఫార్సు చేసిన కలుపు మందులను సరైన మోతాదులో, సరైన సమయంలో వాడుకోవాలి.
4. నీరు పెట్టడానికి తీయడానికి కాలువలను ఏర్పాటు చేసుకోవాలి
5. విత్తిన 10 రోజుల వరకు ఆరు తడులనివ్వాలి.
6. పొలాన్ని మడులుగా విభజించుకొని విత్తనాలను అన్ని మడులకు సమానంగా వాడినట్లయితే మొక్కల సాంద్రత పొలమంతా సమానంగా ఉంటుంది.
7. నానబెట్టి మండెకట్టిన విత్తనాల మొలకను ఎక్కువగా పెరగనివ్వకూడదు. మొలక ఎక్కువగా పెరిగితే డ్రమ్‌సీడరు నుండి విత్తేటప్పుడు, చల్లేటప్పుడు మొలక విరిగిపోయే అవకాశం ఉంది.
8. ఈ విధంగా సరైన రకాన్ని ఎంపిక చేసుకొని సాగులో మెళకువలను పాటించినట్లయితే ఎకరానికి రూ. 3000–4000 (నాట్ల పద్ధతికన్నా) ఆదా అవడంతోపాటు 5–10 శాతం అధిక దిగుబడులు వస్తాయి.

❇

మొక్కజొన్నలో నీటి యాజమాన్య పద్ధతులు

నాగుబడి రమ్య, M.Sc., (Agri) (నీటి యాజమాన్యం)

సాధారణంగా మొక్కజొన్నను ఖరీఫ్‌లో వర్షాధార పంటగా సాగుచేయబడుతుంది. ఖరీఫ్‌లో సాగు చేసిన మొక్కజొన్న పంటకు చీడపీడల బెడద కూడా ఎక్కువగా ఉంటుంది. అందుచేత ఎక్కువ లాభాల కోసం మొక్కజొన్నను రబీలో సాగుచేయడం మంచిది. పైగా రబీ మొక్కజొన్నకే దిగుబడులు ఎక్కువగా ఉంటాయి. పంటకు అందించిన నీటిని సమర్థవంతంగా ఉపయోగించుకొని దిగుబడులను పెంచుకునే పంటల్లో మొక్కజొన్న ఒకటి. ప్రస్తుతం ఉన్న తక్కువ వర్షపాతం, నీటి కొరత, వాతావరణ మార్పులు వంటి కారణాల వల్ల నీటిని జాగ్రత్తగా వాడుకోవాలి.

మొక్కజొన్న పంట సాగుకు మొత్తం 450-600 మి.మీ. నీరు అవసరమవుతుంది. తక్కువగా నీరు ఉన్నప్పుడు మొక్క అవసరమైన దశల్లో ఇవ్వడం వల్ల దిగుబడులు పెంచుకోవచ్చు. మొక్కకు తొలిదశలో అనగా 30 రోజుల్లోపు తక్కువ నీరు ఉంటే సరిపోతుంది. మొక్క పెరిగే కొద్దీ దాని నీటి అవసరం పెరుగుతుంది. అంటే పూతకు ముందు, పూత దశలో మరియు గింజ పాలు పోసుకునే దశలో నీరు బాగా అవసరమవుతుంది. పంట తొలిదశలో తేమ ఒత్తిడికి గురైతే పంట పూతకు వచ్చే కాలం పెరుగుతుంది. అదే పూత దశలో మొక్క తేమ ఒత్తిడికి గురైనట్లయితే దిగుబడులపై అధిక ప్రభావం చూపిస్తుంది. గింజ పాలుపోసుకునే దశలో తేమ ఒత్తిడికి గురైతే 20-30 శాతం దిగుబడులు తగ్గుతాయి. 30-40 రోజుల్లోపు ఉన్న లేత పంటకు అధిక నీరు హానికరం. ఇది కూడా ఖరీఫ్‌లో తక్కువ దిగుబడులకు ఒక కారణం.

సాధారణంగా పంట కాలంలో 4-6 నీటి తడులు అవసరమవుతాయి. నీరు ఎక్కువగా ఉన్నప్పుడు ఆరు తడులు ఇవ్వవచ్చు. అంటే విత్తిన వెంటనే ఒకటి, మొక్క మోకాలి ఎత్తు పెరిగన తరువాత ఒకటి (విత్తిన 30 రోజుల తరువాత) పూత దశలో ఒకటి (50 రోజులకు) 60 రోజులకు ఒకటి, గింజ పాలుపోసుకునే దశలో, గింజ గట్టిపడే దశల్లో నీటిని అందించాలి. తక్కువ నీరు ఉన్నప్పుడు తగిన నీటి యాజమాన్య పద్ధతులు పాటించడం మంచిది.

ప్రత్యామ్నాయ సాళ్ళల్లో నీటిని ఇవ్వడం :



సాధారణంగా మొక్కజొన్నలో నీటిని సాళ్ళ పద్ధతిలో ఇస్తారు. దీనివల్ల చాలా నీరు వృధా అవుతుంది. దీన్ని అధిగమించడానికి నీటిని ప్రత్యామ్నాయ సాళ్ళ పద్ధతిలో ఇవ్వడం మంచిది. ఈ పద్ధతి వల్ల 50 శాతం నీటిని ఆదా చేసుకోవచ్చు. నీటిని ప్రత్యామ్నాయ సాళ్ళలో ఇవ్వడం వల్ల అంతరప్రవణం, ప్రవాహవేగం వంటి నీటి నష్టాలు తగ్గుతాయి. ఈ పద్ధతిలో నీటిని ఇవ్వడం వల్ల సాళ్ళలో సగభాగం నీటితో తడుస్తుంది. మిగిలిన సగ భాగం పొడిగా

ఉంటుంది. పొడిభాగంలో ఉన్న వేరు వ్యవస్థ తేమ ఒత్తిడికి గురై "ఎబిసిసిక్ ఆమ్లం" అనే హార్మోనును విడుదల చేయడం వల్ల పత్రాల పైన ఉన్న స్టోమాటా మూసుకొని బాష్పోత్సేకము ద్వారా జరిగే నీటి నష్టాన్ని తగ్గిస్తుంది.

బిందు సేద్యం :

బిందు సేద్య పద్ధతిలో తక్కువ నీటిని ఉపయోగించుకొని ఎక్కువ దిగుబడులు వస్తాయన్నది మనకు తెలిసిన విషయమే. ఇందులో నీటి ఆవిరి, అంతర శ్రవణం వంటి నీటి నష్టాన్ని తగ్గించుకొని నీటిని సమర్థవంతంగా వినియోగించుకోవచ్చు. బిందు సేద్య పద్ధతిలో ఎలాంటి ఆకారంలో ఉన్న పొలానికైనా సులభంగా నీటిని అందించవచ్చు. దీని వల్ల పొలం ఏకరూపంగా తడిచి మొక్కలు నీటి ఒత్తిడికి గురికాకుండా ఉంటాయి. దీనికి సబ్సిడీ ఉన్నందువల్ల పెట్టుబడి తగ్గి ఎకరాకు రూ. 10 వేలు ఖర్చు చేస్తే సరిపోతుంది. అలాగే ఎరువులను నీటితో కలిపి ఇవ్వడానికి కూడా సులభంగా ఉంటుంది.

బిందు సేద్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలు :

★ నీటిలో కరిగే ఎరువులను మాత్రమే వాడాలి.

★ ఎలుకలు, ఉడతల బెడద తట్టుకోవడానికి అక్కడక్కడా లేటరల్స్ దగ్గర ఎలుక మందులను పెట్టాలి.

★ నీటిని విడుదల చేయలేని డ్రిప్పర్లను గుండు సూదులు లేదా మేకులతో పొడవకూడదు.

★ డ్రిప్పర్లను తరచుగా ఏసిడ్ లేదా క్లోరిన్‌తో శుభ్రం చేసుకోవాలి.

★ ఏసిడ్‌తో శుభ్రం చేసేటప్పుడు కళ్ళ అద్దాలు, చేతులకు రబ్బరు గ్లౌజులు ధరించాలి.

★ ఫిల్టర్ డిస్క్‌లపై పేరుకుపోయిన మాంగనీస్, ఐరన్ మరియు కార్బోనేట్ అవశేషాలను ఆమ్ల చికిత్స ద్వారా శుభ్రం చేసుకుని తర్వాత మంచి నీటితో బాగా కడగాలి.

★ ఎప్పుడూ కూడా నీటికి ఆమ్ల ద్రావణం కలపాలి. ఆమ్ల ద్రావణంలో నీరు కలపరాదు. ❑

రబీలో వరి నారు పెంచడంలో మెళకువలు

ఎన్. నవత, సేద్య విభాగ శాస్త్రవేత్త, బి. మాధవి, సేద్య విజ్ఞాన విభాగ శాస్త్రవేత్త, పి. మధుకర్ రావు, సేద్య విభాగశాస్త్రవేత్త,
ఆర్. ఉమారెడ్డి, సహపరిశోధనా సంచాలకులు, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల, పాలాస

రాబోయే రబీ కాలంలో కూడా సాగునీటి ఎద్దడి దృష్ట్యా వరి సాగు విస్తీర్ణం తగ్గే అవకాశం కలదు. ఉత్తర తెలంగాణ ప్రాంతంలో నీటి పారుదల సౌకర్యాలు కలిగి ఉన్న ప్రాంతాల్లో రైతులు వరి సాగు చేస్తున్నారు. అధిక దిగుబడులు పొందడానికి ముఖ్యమైనది నారుమడి యాజమాన్యం. కావున రైతులు నారుమడి యాజమాన్యంలో మంచి మెళకువలు పాటించి, అధిక ఉత్పత్తిని సాధించాలి.

నారుమడి తయారీకి 2-3 వారాల ముందు బాగా చివికిన 500 కిలోల పశువుల ఎరువును వేసి బాగా కలియదున్నాలి. తరువాత నారుమడిలో నీరుపెట్టి 3-4 సార్లు 10-12 రోజుల కాల వ్యవధిలో దమ్ము చేసి చదును చేయాలి. నారుమడికి నీరు పెట్టడానికి మరియు తీయడానికి వీలుగా కాలువలు ఏర్పాటు చేసుకోవాలి. యాసంగిలో వరి రకాలైన తెలంగాణ సోనా, బతుకమ్మ, కూనారం సన్నాలు, జగిత్యాల సాంబ వంటి రకాలను ఎంపిక చేసుకొని అధిక దిగుబడులను సాధించవచ్చు.

ఒక ఎకరానికి సరిపడే నారు వేయడానికి 5 సెంట్ల (200 చ.సెం.మీ) నారుమడి అవసరమవుతుంది. విత్తనం ద్వారా సంక్రమించే వ్యాధుల నుండి పంటను కాపాడుకోవడానికి విత్తన శుద్ధి తప్పనిసరిగా చేయాలి. పొడి మందు పద్ధతిలో కిలో విత్తనానికి 3 గ్రా. ల కార్బండిజమ్‌ను కలిపి 24 గంటల తరువాత నారుమడిలో చల్లుకోవాలి. లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజమ్ కలిపిన ద్రావణంలో కిలో విత్తనాలను 24 గంటలు నానబెట్టి 48 గంటలు మండెగట్టాలి. నిద్రావస్థను తొలగించడానికి లీటరు నీటికి 7 మి.లీ. గాఢ నత్రికామ్లం కలిపిన ద్రావణంలో కిలో విత్తనాన్ని 24 గంటలు నానబెట్టి 48 గంటలు మండెకట్టాలి. మొలకెత్తిన విత్తనాలను 25 కిలోల చొప్పున చ.మీ. నారుమడిలో పలుచగా చల్లుకోవాలి.

నారుమడిలో 2 కిలోల నత్రజని, కిలో భాస్వరం మరియు ఒక కిలో పొటాష్‌లను దుక్కిలో వేయాలి. చలి ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో భాస్వరాన్ని రెండు రెట్లు పెంచి వేసుకోవాలి. విత్తనం చల్లే ముందు 2 కిలోల యూరియా, విత్తిన 12-14 రోజుల లోపు మరో 2 కిలోల యూరియాను పైపాటుగా వేయాలి.

యాసంగిలో ముఖ్యంగా రాత్రి వేళల్లో ఉష్ణోగ్రతలు తగ్గించడం వల్ల వరి నారు సరిగా ఎదగక ఎర్రబడి చనిపోతుంది. దీన్ని అధిగమించేందుకు వీలుగా వరి మళ్ళపై పలుచని పాలిథీన్ షీట్లని

సాయంత్రం వేళలో కప్పి ఉంచి ఉదయాన్నే తీసివేయాలి. దీనివల్ల నారు ఆరోగ్యంగా పెరిగి 25-30 రోజులకు నాటు వేయుటకు వీలవుతుంది.

యాసంగిలో చలి ప్రభావం వల్ల నారుమడిలో జింక్ లోప లక్షణాలు ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. జింక్ లోప సవరణకు లీటరు నీటికి 2 గ్రా. జింక్ సల్ఫేట్ ద్రావణాన్ని పిచికారి చేయాలి.

నారుమడిలో విత్తనం చల్లిన 10 రోజులకు కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు 200 చ.మీ. నారుమడిలో 800 గ్రా. చొప్పున వేయాలి. లేదా విత్తిన 10 రోజులకు లీటరు నీటికి 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్లోరిపైరిఫాస్ పిచికారి చేసి మళ్ళీ 17 రోజుల తరువాత ఒకసారి వీటినే పిచికారి చేయాలి. నారు తీయడానికి వారం రోజుల ముందు 200 చ.మీ నారుమడిలో 800 గ్రా. కార్బోఫ్యూరాన్ 3జి గుళికలు వేయాలి. పై విధమైన మెళకువలు రైతులు పాటించి రాబోయే రబీకాలంలో వరి పంటలో అధిక దిగుబడులను పొందవచ్చు.

మెంతుల పంట సాగు విధానం

దీన్ని సాధారణంగా "మేతీ" అని కూడా పిలుస్తారు. ఈ పంట దక్షిణ తూర్పు ఐరోపా మరియు పశ్చిమ ఆసియా దేశానికి సంబంధించినది. దీన్ని ఆకు కూరగాను (మెంతి కూర), సుగంధ ద్రవ్యంగాను మరియు ఔషధ మొక్కగానూ ఉపయోగిస్తారు. ఈ మొక్క యొక్క లేత ఆకులు మరియు కాండాన్ని ఆకు కూరగా మరియు విత్తనాలను సుగంధ ద్రవ్యంగా ఉపయోగిస్తారు. దీని ఆకుల్లో ప్రోటీన్ మరియు విటమిన్-సి లు అధికంగా ఉంటాయి.

పి. రవి యుగంధర్, బి. ఉషా కిరణ్, శాస్త్రవేత్త,
భారతీయ నూనె గింజల పరిశోధనా సంస్థ, హైదరాబాద్, ఫోన్ : 9502471491

ఈ మొక్కల్లో అధిక ఔషద గుణాలు ఉండటం వల్ల దీన్ని మలబద్ధకం నివారణకు, అజీర్ణం సంబంధ వ్యాధుల నివారణకు, కాలేయ మరియు ప్లీహంలను ఉత్తేజ పరచటానికి, ఆకలి పుట్టించటానికి మూత్ర సంబంధ వ్యాధుల నివారణకు, కొలస్ట్రాల్ తగ్గించటానికి, మధుమేహ నివారణకు, క్యాన్సర్ రాకుండా ఉంచటానికి, టెస్టోస్టీరాన్ హార్మోన్ సమతుల్యతకు మరియు బరువు తగ్గటానికి మందుగా ఉపయోగిస్తారు.

ఈ పంటను ముఖ్యంగా మన దేశం నుండి సౌదీ అరేబియా, జపాన్, శ్రీలంక, కొరియా మరియు ఇంగ్లాండ్ దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. రాజస్థాన్, మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్ మరియు తమిళనాడు రాష్ట్రాలు మన దేశంలో ఈ పంటను పండించే ముఖ్యమైన రాష్ట్రాలు. ఇది ఒక ఏక వార్షిక మొక్క సుమారుగా ఒక మీటరు ఎత్తు పెరుగుతుంది.

పంట కాల వ్యవధి :

పంట ఆకుకూరగా సాగు చేసుకున్నట్లయితే 20-25 రోజులు లేదా గింజల కోసమైతే 90-100 రోజులు.

నేలలు, వాతావరణ స్వభావం :

ఇది ఎటువంటి వాతావరణంలోనైనా పెరుగుతుంది. ఈ మొక్క చలి మరియు గడ్డకట్టే వాతారణాన్ని తట్టుకోగలదు. దీన్ని అత్యల్ప మరియు మోస్తరు వర్షపాతం కలిగిన ప్రదేశాల్లో సాగు చేసుకోవచ్చు. అధిక వర్షపాతం గల ప్రదేశాలు మాత్రం ప్రతికూలమైనవి. దీనికి అన్ని రకాల నేలలు అనుకూలమైనవి కానీ బంకమట్టి మరియు కొంచం క్షార గుణం కలిగిన నేలలు చాలా అనుకూలం.

రకాలు :

కో-1, రాజేంద్ర కాంతి, ఆర్ ఎం టి-1, లాం సెలెక్షన్-1,

కసూరి, ఆర్ ఎం టి-143, మేథి నెం-47, మేథి నెం-14, ఇ సి-4911, హెచ్-103 మరియు హిస్సార్ సొనాలి మొదలైనవి ముఖ్యమైన రకాలు. వీటిలో మేథి నెం-47 మరియు మేథి నెం-14 రకాలు అధిక దిగుబడినిచ్చే రకాలు.

భూ యాజమాన్యం, విత్తుకోవటం :

భూమిని కనీసం మూడు సార్లు బాగా దుక్కి దున్ని, ఏకరీతిగా మడులను తయారు చేసుకొని, వాటిపై విత్తనాన్ని వెదచల్లుకోవచ్చు. వరుసల మధ్య 20-25 సెం.మీ. దూరం ఉండేటట్లు నాటుకుంటే అంతరకృషి సులభంగా చేసుకునే వీలుకలుగుతుంది. సాధారణంగా మైదానాల్లో సెప్టెంబర్ నుండి నవంబర్ నెలల్లో విత్తుతారు. అదే పర్వత ప్రాంతాల్లో అయితే మార్చి నెలలో విత్తుకుంటారు. దక్షిణ భారత దేశంలో, ఈ పంటను ఖరీఫ్ మరియు రబీ రెండు కాలాల్లోనూ సాగు చేసుకోవచ్చు కానీ, ఖరీఫ్‌తో పోలిస్తే రబీ పంట అధిక దిగుబడినిస్తుంది. సాధారణంగా హెక్టారుకు 20-25 కిలోల విత్తనం అవసరమౌతుంది. విత్తిన 6-8 రోజుల్లో విత్తనం మొలకెత్తటం జరుగుతుంది.

విత్తన శుద్ధి :

విత్తనాన్ని నాటుకునే ముందు రైజోబియం కల్చర్‌తో శుద్ధి చేసుకోవటం వల్ల అధిక దిగుబడిని పొందవచ్చు.

ఎరువుల యాజమాన్యం :

హెక్టరుకు సుమారు 15 టన్నుల సేంద్రీయ ఎరువుతో పాటు, 25 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం మరియు 50 కిలోల పొటాష్ ఎరువులు అవసరం. సగం నత్రజని ఎరువు మరియు మొత్తం భాస్వరం, పొటాష్ ఎరువులను విత్తుకునే సమయంలోనే వేసుకోవాలి. మిగిలిన సగం నత్రజని ఎరువును, పంట 30 రోజుల వయసు ఉన్నప్పుడు వేసుకోవాలి. నత్రజని ఎరువును ఆకులు కత్తిరించిన ప్రతిసారి వేసుకున్నట్లయితే ఆకుల దిగుబడి బాగా రావటానికి ఉపయోగపడుతుంది.

నీటి యాజమాన్యం :

మొదటిసారి విత్తిన వెంటనే నీటిని అందించాలి. తరువాత నుండి, ప్రతి 7-10 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. ముఖ్యంగా పూత మరియు కాయ సమయాల్లో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి.

కలుపు యాజమాన్యం :

పంట నాటిన మూడు నుండి నాలుగు వారాలకు మొదటిసారి గొప్ప తవ్వి కలుపు మొక్కలను తీసివేయాలి. తరువాత 40-60 రోజులకు మరొకసారి కలుపు నివారణ చేపట్టాలి. దీనితోపాటుగా ఫ్లూక్లోరాలిన్ అనే కలుపు మందును హెక్టారుకు 0.75 కిలోలను ఉపయోగించి కలుపు మొక్కలను నివారించవచ్చు.

సస్యరక్షణ :

సాధారణంగా ఈ పంటకు వేరుకుళ్ళు తెగులు వ్యాపిస్తుంది. దీని నివారణకు 0.5 గ్రా. లీటరు నీటిలో కలిపి లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 2 గ్రా. లీటరు నీటికి కలిపి తెగులు కనిపించిన వెంటనే పిచికారీ చేసుకొని తరువాత పదిహేను రోజులకు మరొకసారి పిచికారీ చేసుకోవాలి.

పంట కోయుట :

నాటిన మొదటి 25-30 రోజులకు లేత కొమ్మలను నేల నుండి 4-5 సెంటీమీటర్ల ఎత్తులో కత్తిరించుకోవాలి. తరువాత నుండి ప్రతీ 15 రొజులకు ఒకసారి కత్తిరించుకోవచ్చు. విత్తనాల కోసం సాగు చేసేదైతే పంట పూతదశకు రాక మునుపు 1-2 సార్లు కత్తిరించుకుంటే మంచిది.

గింజల కోసం సాగుచేసే పంటకైతే, మొక్క దిగువ భాగాన గల ఆకులు ఎండి రాలుతూ, కాయలు లేత గోధుమ రంగులోకి మారే సమయం కోతకు అనుకూలమైనది. కాయలు ఎండిన తరువాత మొక్కలను పూర్తిగా భూమిలోనుండి పీకివేసి, ఎండలో బాగా ఎండబెట్టుకొని, కర్రలతో కొట్టి లేదా చేతులతో నలుపుకొని కానీ గింజలను వేరుచేసుకోవాలి. అలా వేరుచేసుకోగా వచ్చిన గింజలను బాగా శుభ్ర పరచుకొని, ఎండలో బాగా ఆరబెట్టుకొవాలి. తరువాత వాటిని గోనెసంచుల్లో నిల్వ వుంచుకోవచ్చు.

దిగుబడి :

పంటను ఆకులు మరియు విత్తనం రెండింటి కోసం సాగుచేసుకున్నట్లైతే, హెక్టారుకు సుమారు 1200 నుండి 1500 కిలోల గింజలు మరియు సుమారు 800 నుండి 900 కిలోల ఆకుల దిగుబడిని పొందవచ్చు. *

జామ తోటల సాగులో నులిపురుగుల బెడద సమగ్ర యాజమాన్య పద్ధతులు

డా॥ బి. వి. కె. భగవాన్, ప్రధాన శాస్త్రవేత్త, యం. లక్ష్మీ నాగ నందిని, సహపరిశోధకులు (సస్యరక్షణ),
ఉద్యాన పరిశోధనా స్థానం, కొవ్వూరు, పశ్చిమ గోదావరి, ఫోన్ : 8247416087

తెలుగు రాష్ట్రాలైన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో మామిడి మరియు అరటి తరువాత అధిక విస్తీర్ణంలో సాగుబడి చేయబడే పండ్లతోట జామ పంట. చౌకగా దొరికే జామ పండ్లలో నారింజ పండు కంటే 2-5 రెట్లు ఎక్కువగా 'సి' విటమిన్ వుంటుంది మరియు 'ఎ' విటమిన్, పాంటోథీనిక్ ఆమ్లం, రైబోఫ్లేవిన్, నియాసిన్, భాస్వరం మరియు అధిక పోషక విలువలు కలిగి ఉండడం వల్ల దీన్ని "ఉష్ణమండల ఆపిల్" మరియు "పేదవాడి యాపిల్ పండు" అని అంటారు. తెలుగు రాష్ట్రాల్లో రైతులు దాదాపు 12,000 హెక్టార్లలో జామ పంటను సాగు చేస్తూ హెక్టారుకి సుమారు 15 మెట్రిక్ టన్నుల వరకు దిగుబడిని సాధిస్తున్నారు. దేశ ఉత్పత్తిలో దాదాపు 28 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే వస్తోంది అనే విషయం ఈ రాష్ట్రాల్లో ఈ పంట యొక్క ప్రాధాన్యతను తెలియజేస్తుంది.

జామ తోటల సాగులో అధిక దిగుబడి సాధించడానికి సకాలంలో సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం ఎంతో ముఖ్యం. జామ సాగులో సాధారణంగా కనిపించే పండు ఈగ, పిండి నల్లి, పొలుసు పురుగు మరియు ఎండుతెగులు లాంటి చీడపీడలకు సంబంధించిన సస్యరక్షణ చర్యల గురించి మన రైతులకు చాలా వరకు అవగాహన ఉంది. అయితే గత 2 – 3 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలలో రైతులు జామ తోటల్లో మరియు నర్సరీలలో హఠాత్తుగా ఆకులు పచ్చబారి, మొక్కలు వాడిపోయి, చెట్టు ఎండిపోవడం లాంటి లక్షణాలున్న వింత తెగులును గమనించి ఆందోళన చెందుతున్నారు. ఈ తెగులు పంట దిగుబడిని చాలా వరకు తగ్గిస్తుంది. ఈ తెగులు దేని వలన వస్తోంది? పోషకాల లోపం వలనా? లేదా నీటి ఎద్దడి వలనా? అని రైతులు తర్జన భర్జన పడుతున్నారు. ఈ విషయం పై జాతీయ వృక్షారోగ్య యాజమాన్య సంస్థ శాస్త్రవేత్తలు చేసిన విస్తృతమైన పరిశోధనల వల్ల ఈ వ్యాధికి కారణం మొక్క వేర్లను ఆశించే నులి పురుగులని తెలిసింది. ప్రత్యేకంగా మెలాయిడోగైన్ ఎంటిరోలోబి అనే కొత్త తెగకు చెందిన వేరు ముడి నులి పురుగు వల్ల వ్యాపిస్తుందని నిర్ధారించబడింది.

రైతుల నుంచి మరియు నర్సరీ పెంపక దారుల నుంచి సేకరించిన సమాచారాన్ని బట్టి ఈ నులి పురుగులు తెగులు సోకిన జామ అంట్ల ద్వారా విదేశాల నుంచి దిగుమతి అయి, ఇతర రాష్ట్రాల నుంచి మన రాష్ట్రంలోకి తీసుకురాబడి జామ అంట్ల ద్వారా వచ్చి స్థిరపడి పంట నష్టం కలిగిస్తున్నట్లుగా తెలుస్తోంది. ఈ తెగులు ఇంతకు ముందు

మన దేశంలో కనిపించని మలాడోగైన్ ఎంటరోలోబి అనే కొత్త తెగకు చెందిన నులి పురుగు ద్వారా సంక్రమించడం మరియు విదేశీ జామ రకమైన "తైవాన్ రకం"లో ఈ నులి పురుగు ఉధృతి ఎక్కువగా ఉండటం మరియు దేశీయ రకాల్లో ఈ వ్యాధి ఉధృతి తక్కువగా ఉండటం కూడా గమనించడమైనది.

జామ తోటల్లో ఈ మధ్య కాలంలో అధికంగా కనిపిస్తూ పంట దిగుబడిని తగ్గిస్తూ రైతుల సమస్యగా మారిన ఈ నులిపురుగుల తెగులు మరియు దాని యాజమాన్యం గురించి రైతులకి అవగాహన కలిగించడమే ఈ ప్రచురణ యొక్క ముఖ్య ఉద్దేశం. కింద సూచించిన విధంగా సకాలంలో సరైన ముందు జాగ్రత్తలు మరియు యాజమాన్య

పద్ధతులు చేపట్టి జామసాగులో నులి పురుగుల సమస్యను సమర్థవంతంగా అరికట్టవచ్చు.

నులి పురుగులు ఆశించిన జామ పంట లక్షణాలు :

- ఆకులు పసుపురంగులోకి మారడం
- కొమ్మలు, లేత చిగుర్లు వడలి పోవడం, నులిపురుగులు ఆశించిన తొలిదశలో భూమిలో తగినంత తేమ ఉన్నా మొక్కలు వాడిపోయినట్లు కనిపిస్తాయి.
- కొమ్మలు ఎండిపోవడం
- చెట్టు ఎదుగుదల లోపించడం, చెట్టు మోడుబారడం
- పూత, పిందె రాలడం లేదా ఆలస్యం అవడం, వచ్చినా త్వరగా రాలిపోవడం.
- ఈ లక్షణాలు కనిపించిన మూడు మాసాల్లో చెట్లు చనిపోవడం.
- నీరు, ఎరువులు అందించినా మొక్క కోలుకోకపోవడం.
- ఈ లక్షణాలు, పోషకలోపాల లక్షణాలు మరియు ఎండుతెగులు లక్షణాలు పోలివుండటం.
- వేర్లు ముడులు ముడులుగా మారి, బుడిపెలని కలిగి వుండటం, వేరు వ్యవస్థ క్షీణించి ఉండటం.
- నులిపురుగులు ఆశించిన వేరు భాగాల్లో ఎండు తెగులు శిలీంద్రం ఆశించి వేర్లు కుళ్ళిపోవడం.

ఈ విధమైన లక్షణాలు మొక్కల్లో కనిపించినట్లయితే నులిపురుగులు ఆశించివట్లుగా నిర్ధారించవచ్చు.

పంట నష్టం :

ఈ నులి పురుగుల వలన ఒక సంవత్సరం నుండి నాలుగు సంవత్సరాల వరకు జామతోటల్లో 60-100 శాతం మరియు నర్సరీలలోనైతే 90-100 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది.

సమగ్ర యాజమాన్య పద్ధతులు :

- నులిపురుగుల వ్యాప్తిని నిరోధించుటకు గాను, దిగుమతి సంస్థలైన విమానాశ్రయాలు, పోర్టులు మరియు రోడ్డు రవాణా కేంద్రాలలో నులిపురుగులపై శాస్త్రీయమైన నిఘాను విధిగా నిర్వర్తించాలి.
- నులిపురుగులు లేనివిగా నిర్ధారిందబడిన నర్సరీల నుంచి మాత్రమే ఆరోగ్యవంతమైన జామ అంట్లను కొనుగోలు చేయాలి.
- జామ అంట్లు కట్టడానికి మరియు నర్సరీల్లో అంటు మొక్కలను పెంచడానికి నులిపురుగులులేని స్వచ్ఛమైన మట్టిని వాడుకోవాలి.
- ఆకులు పచ్చబారి, వాడిపోయి, వేరుపై బొడిపెలు లాంటివి కలిగి ఉన్న మొక్కలను తోటల్లో నాటరాదు.

నర్సరీలలో నులిపురుగుల యాజమాన్యం :

- ఒక టన్ను మట్టిలో 50-100 కిలోల వేప చెక్క పిండి లేదా గానుగ పిండి మరియు జీవ నియంత్రణ కారకాలైన పరూరేసిల్లమ్ లిలాసినస్, సూడోమోనాస్ ఫోరిసిన్స్ మరియు ట్రైకోడెర్మా హార్జియానమ్ ఒక్కో కిలో చొప్పున కలిపిన మట్టిని అంట్లు కట్టే ముందు సంచుల్లో నింపాలి.
- కార్బోఫ్యూరాన్ 3జి లేదా ఫోరేట్ 10జి 5 కిలోలను ఒక టన్ను మట్టితో కలపాలి.
- నారు మడులను, నారు మొక్కలను పెంచడానికి వాడే మట్టిని వేసవి కాలంలో తెల్ల పాలిథీన్ (25 శాతం) షీటుతో (45-60 రోజులు) కప్పి ఉంచి సోలరైజేషన్ ప్రక్రియ ద్వారా నులి పురుగులను నివారించవచ్చు.

- డయాజోమెట్ గుళికలు ఎకరాకు 60 కిలోల చొప్పున వేసి, కలియబెట్టి పాలిథీన్ షీటుతో కప్పి, ఒక వారం ఉంచి తరువాత షీటుని తీసి, మట్టిని తిరిగి కలియబెట్టి 2-3 రోజుల తరువాత మొక్కలు నాటుకోవాలి. ఈ పద్ధతి ద్వారా నులిపురుగులను త్వరితగతిలో నివారించవచ్చు.
- వీలైనంత వరకు ఎయిర్ లేయరింగ్ పద్ధతిలో నులిపురుగులు లేని మట్టి లేదా కొబ్బరిపీచు లేదా వర్మిక్యులేట్‌ని వాడి జామఅంట్లను తయారు చేసుకోవాలి.

జామతోటల్లో నులిపురుగుల యాజమాన్యం :

- వేసవిలో లోతుగా దుక్కులు దున్ని మట్టిని కలియబెట్టాలి.
- కొత్తగా జామ తోటలు వేసే ముందు మట్టిని నులి పురుగులకై పరీక్ష చేయించుకోవాలి.
- నులి పురుగులు ఉన్న భూమిలో మొక్కలు నాటే ముందు జీవనియంత్రణ కారకాలతో సమృద్ధి చేయబడిన వానపాముల ఎరువు/వేపపిండి గుంటకి 5 కిలోల చొప్పున వేసుకొని అంట్లని నాటాలి.
- ఒక టన్ను వానపాముల ఎరువు / పశువుల ఎరువు / వేప పిండిలో 5 కిలోల చొప్పున పర్పూరియోసిల్లమ్ బిలాసిపమ్, సూడోమోనాస్ ఫ్లోరోసెన్స్ మరియు ట్రైకోడెర్మా హార్జినియమ్‌ను కలిపి 30 రోజులు ఉంచి సమృద్ధి చేసిన మిశ్రమాన్ని 3-4కిలోలు ఒక చెట్టుకు 6 నెలల వ్యవధిలో వేయాలి.
- పైన సూచించిన జీవనియంత్రణ కారకాలతో ఉన్న వేపపిండి లేదా పశువుల ఎరువును 20 కిలోలను 200 లీటర్ల నీటిలో 2 రోజుల పాటు నానబెట్టి, 2-3 లీటర్లతో ఒక్కో చెట్టు మొదళ్ళు తడిపి నులి పురుగులను నివారించవచ్చు.
- ఈ ద్రావణాన్ని వడకట్టి 15-20 రోజుల వ్యవధిలో డ్రిప్ పద్ధతిలో చెట్లకు పంపించడం ద్వారా నులిపురుగులను నియంత్రించవచ్చు.
- జామ మొక్క మొదళ్ళల్లో బంతి నారు మొక్కలు నాటడం ద్వారా నులి పురుగులను నివారించవచ్చు.
- కార్బోఫ్యూరాన్ లేదా ఫోరేట్ ఒక్కో చెట్టుకు 100 గ్రా. చొప్పున ఇసుకలో కలిపి సంవత్సరానికి రెండుసార్లు వేసుకోవాలి.

పాల దిగుబడి పెరగాలంటే
ఎంపిక చేయవలసిన పశువులు - జాగ్రత్తలు

డాక్టర్.జి.రాంబాబు, పశువైద్యాధికారి, కడప, ఫోన్ : 9618499184

పాల ఉత్పత్తిలో భారతదేశం ప్రపంచంలోనే ప్రథమస్థానంలో ఉంది. దేశ జనాభా సుమారు 125 కోట్లు ఉంటే ప్రస్తుత పాల సగటు తలసరి వినియోగం 235 గ్రాములు మాత్రమే కావడం గమనార్హం. న్యూట్రిషనిస్టుల సూచనల ప్రకారం సగటు తలసరి వినియోగం రోజుకు 250 గ్రాముల పైనే ఉండాలి. ప్రస్తుతం దేశంలో పాల దిగుబడి 110 మిలియన్ టన్నులు. ఐదు శాతం వృద్ధి రేటుతో 2020వ సంవత్సరానికి మిలియన్ టన్నుల పాల ఉత్పత్తి పెరగాల్సిన అవసరం ఉంది.

కాబట్టి అధిక పాల దిగుబడికి ఎక్కువ పాలసార కలిగిన శ్రేష్టమైన జాతి పశువులు అవసరం. మనకున్న పశువుల్లో ఎక్కువ శాతం తక్కువ పాలసార ఉన్న నాటి జాతి పశువులు. కాబట్టి వీటిలో అధిక దిగుబడి ఆశించడం అసాధ్యం. దేశవాళి పశువుల స్థానంలో శ్రేష్టమైన జాతుల్ని పెంపొందించుకుని పోషించాల్సిన అవసరం ఉంది. రైతులు సంకర జాతి ఆవులను మరియు ముర్రాజాతి గేదెలను పెంచుకుంటే అధిక పాల దిగుబడితోపాటు ఆర్థికాభివృద్ధి సాధించవచ్చు.

అధిక పాల ఉత్పత్తి చేసే ఆవు, గేదె జాతులు :

- హోల్‌స్టీన్‌ఫ్రీజియన్ జాతి ఆవు విదేశీ రకాలన్నిటిలో ఎక్కువ పాలు ఇస్తోంది. ఇది రోజుకూ 25 లీటర్ల పాలు ఇస్తాయి.
- సంకర జాతి హెచ్‌ఎఫ్ ఆవులు రోజుకూ 10-15 లీటర్ల వరకు పాల దిగుబడినిస్తాయి.
- జెర్సీ ఆవులు రోజుకూ 20 లీటర్ల వరకు పాలు ఇస్తాయి.

- సంకర జాతి జెర్సీ ఆవుల్లో 8 నుంచి 10 లీటర్ల పాల దిగుబడి ఉంటుంది.
- ముర్రాజాతి గేదెల సరాసరి పాల దిగుబడి రోజుకూ 8-10 లీటర్లు ఉంటుంది.
- సంకర జాతి ముర్రా గేదెలు సగటున రోజుకూ 6-8 లీటర్ల పాలు ఉత్పత్తి చేస్తుంది.

సంకరజాతి పాడితో అధిక పాల లాభాలు :

ప్రజల తలసరి వినియోగానికి కావలసిన పాలు లభించాలంటే సంకర జాతి ఆవుల పెంపకాన్ని చేపట్టాల్సి ఉంటుంది. పాల లభ్యత పెంచడం సంకర జాతి ఆవుల వల్ల మాత్రమే సాధ్యమవుతుంది. వీటితో తక్కువ సమయంలో ఎక్కువ పాల దిగుబడి సాధించవచ్చు. పోషణలో కొద్దిపాటి మొలకువలు పాటిస్తే పాల ఉత్పత్తి సామర్థ్యాన్ని గణనీయంగా పెంచుకోవచ్చు.

సంకర జాతి ఆవులు రెండున్నర ఏళ్లలోనే మొదటిసారి ఈనుతాయి. 250 రోజుల నుంచి 300 రోజుల వరకు పాలిస్తాయి. 50 నుంచి 100 రోజులు వట్టిపోతాయి. ఈ ఆవులు ఏడాది పొడవునా ఎదుకు వచ్చి తొందరగా చూడి కట్టి ఈనుతాయి. వేసవిలో కూడా పాలు అందుబాటులో ఉంటాయి. సంకరజాతి ఆవులకు తిన్నంత పచ్చిగడ్డి మేపడం అవసరం. ఒక ఎకరంలో పండించిన పచ్చిగడ్డి దాదాపు 12 ఆవులకు వేయవచ్చు.

సంకర జాతి ఆవులు పాడి పోషణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు :

సంకర జాతి ఆవులు అధిక వేడిని, గాలిలో అధిక తేమను తట్టుకోలేవు. పాకలోకి గాలి విస్తారంగా వీచేందుకు అనుకూలంగా పై కప్పును ఎక్కువ పైకి ఉండేలా చూసుకోవాలి. పాక ఇరుకుగా కాకుండా విశాలంగా ఉండేలా చూసుకోవాలి. పశు శాలల చుట్టూ పచ్చని చెట్లు ఉంటే మంచిది.

పాడి పశువుల పోషణ లాభసాటిగా ఉండాలంటే వాటిని సకాలంలో చూడి కట్టించాలి. ఈనిన తరువాత ఆరోగ్యంగా ఉన్న ఆవు 45-60 రోజుల లోపు ఎదకు వస్తుంది. అలా రాకపోతే పశుసంవర్ధక శాఖ డాక్టర్‌తో వైద్యం చేయించాలి.

పాల దిగుబడిని బట్టి రోజుకు 10 నుంచి 15 కిలోల దాణా ఆహారంగా అందించాలి. సంకర జాతి ఆవులు రోజుకు 20 నుంచి 30 లీటర్ల పాలు ఇస్తాయి. 20 లీటర్లు ఇచ్చే ఆవుకు 30 లీటర్లు ఇచ్చే ఆవుకు ఒకే పరిమాణంలో దాణా ఇవ్వకూడదు. ఆవు శరీర బరువును బట్టి రోజుకు 30 నుంచి 50 గ్రాముల ఖనిజ లవణ మిశ్రమం తప్పని సరిగా దాణాలో కలిపి ఇవ్వాలి.

మొక్కజొన్నను చొప్పను కత్తిరించి పశువులకు మేపవచ్చు. ఎండిన మొక్కజొన్న చొప్పను ముక్కలుగా కత్తిరించి బెల్లం, నీళ్లు కలిపి పిచికారీ చేసి మేతగా ఉపయోగించవచ్చు. పచ్చిగడ్డి అధికంగా లభించే కాలం మొక్కజొన్న, జొన్న చొప్పను మాగుడు గడ్డిగా తయారు చేసి నిల్వ చేసుకొని పచ్చిగడ్డి దొరకని కాలంలో వాడుకోవచ్చు. దూడ పుట్టగానే ఆర గంటలోపు జున్ను పాలు పట్టాలి. తరువాత మూడు మాసాల వరకు రోజుకు 3 నుంచి 4 లీటర్ల పాలు తాగించడం అవసరం. రెండో మాసం నుంచి పచ్చిగడ్డి, దాణా, తవుడుని అలవాటు చేయాలి.

సంకర జాతి ఆవులు ఐదేళ్ల వయసు వచ్చేటప్పటికీ మూడుసార్లు ఈనాలి. సంకరజాతి ఆవుల్లో విదేశీ రక్తం 60 శాతం కంటే మించి ఉండటం మంచిది కాదు. హెచ్చుపాలు గల వీర్యాన్ని వాడి మంచి దూడలను ఉత్పత్తి చేసుకుంటూ వాటిలో కనీసం సగం దూడలను పాడి పశువులుగా తయారు చేసుకుంటే పాడి పరిశ్రమ వృద్ధి చెంది లాభసాటిగా ఉంటుంది.

ముర్రాజాతి గేదెలతో అధిక పాల సార..

- ముర్రాజాతి గేదెలను గ్రామీణ ప్రాంతాల్లో గొడిగేదెలు అని కూడా పిలుస్తారు.
- కృత్రిమ గర్భోత్పత్తి విధానం ద్వారా మన దేశవాళి గేదెల నుంచి గ్రేడీ ముర్రా జాతి దూడలను పొందవచ్చు.
- పిండమార్పిడి ప్రక్రియ ద్వారా కూడా పొందవచ్చు.
- పూర్తి ముర్రా లక్షణాలు కలిగిన మేలైన గేదెలకు హర్యానా, పంజాబ్ రాష్ట్రాల నుంచి తెచ్చుకోవచ్చు.
- గేదెల పెంపకంలో కనీసం పూటకు 6-8 లీటర్ల పై బడి పాలు ఇచ్చేవి ఎంపిక చేసుకుంటే లాభాధాయకం.

- ముర్రా జాతి గేదెలతో పాటు జాఫ్రాబాది, నీలి, రావి, సూర్తి, నాగపురి మొదలగు గేదెల పోషణ కూడా చేపట్టి అధిక పాల ఉత్పత్తి చేస్తున్నారు.
- గేదె పాలలో వెన్న శాతం(7-10 శాతం)తో పోలిస్తే ఆవు పాలలో (4.45 శాతం)అధికం.

లాభాలు :

ముర్రా అంటే మెలివేయబడిన అని అర్థం. వీటి కొమ్ములు మెలి వేయబడి పొట్టిగా ఉండి గట్టిగా లోపలి వైపునకు స్పైరల్ ఆకారంలో తిరిగి ఉంటాయి. అందుకే వీటిని ముర్రా అని పిలుస్తారు. దేశంలోని జీవ జాతుల్లో అత్యంత శ్రేష్టమైనది. పాడికి, వెన్న శాతానికి పేరెన్నిక కలిగినది. దీని పుట్టినిల్లు హర్యానా రాష్ట్రం. దేశవాళి గేదె జాతుల నుంచి అధిక పాల దిగుబడిని పొందడానికి వాటిని అప్‌గ్రేడ్ చేయడానికి ముర్రా జాతి వీర్యాన్ని దేశమంతటా విరివిగా వినియోగిస్తారు.

దేశవాళి గేదెల కంటే ఎక్కువ పాలు ఇస్తాయి. రోజుకు సుమారు 10 నుంచి 12 లీటర్ల వరకు పాలు ఇస్తాయి. పాల ఉత్పత్తి ఖర్చు తక్కువ, లాభాలు ఎక్కువ (వెన్న శాతం అధికంగా ఉండడం వల్ల, ఎక్కువ కాలం పాడి ఉండడం వల్ల). వీటికి రుతుక్రమం సరిగా ఉంటూ జీవిత కాలంలో ఎక్కువ ఈతలు ఈనడంతోపాటు దృఢమైన దూడలనిస్తాయి. దూడ బరువు రోజువారీగా 400-500 గ్రా. పెరుగుతూ త్వరగా ఎదకు వస్తాయి.

గమనించాల్సిన విషయాలు..

ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చిన ముర్రా గేదెలు మన రాష్ట్రంలో బతకలేవనే అపోహ ఉంది. ఇది వాస్తవం కాదు. ఈ విషయాన్ని ఇప్పటికే అనేక మంది రైతులు తెలుసుకున్నారు. ముర్రా గేదెల జన్మ స్థలం ఇతర రాష్ట్రాల్లో అయినా అవి మన దేశానికి చెందినవేనన్న విషయాన్ని గుర్తుంచుకోవాలి. మన రాష్ట్రంలోని అన్ని రకాల వాతావరణ పరిస్థితుల్లో పెరుగుతాయని గమనించాలి. ముర్రా గేదెలు అధిక పాల సారతో ఉండి ఎక్కువ ఖరీదు చేసేవి. వాటి పోషణ, ఆరోగ్యం, యాజమాన్య పద్ధతులపై ప్రత్యేక శ్రద్ధ చూపించాల్సి ఉంది.

పాల దిగుబడికి తీసుకోవలిసిన జాగ్రత్తలు..

పశు పోషణ విషయంలో చాలా మంది రైతులు నేటికీ సాంప్రదాయ పద్ధతులనే పాటిస్తున్నారు. పాడి పశువులకు పోషక విలువలతో కూడిన దాణాను అందించ లేకపోతున్నారు. ఫలితంగా దేశవాళీ గేదెలు గరిష్ట స్థాయిలో పాల ఉత్పాదక సామర్థ్యాన్ని ప్రదర్శించ లేకపోతున్నాయి. పాడి పశువుల నుంచి అధిక పాల దిగుబడిని పొందాలంటే పుష్టికరమైన మేపును అందించాల్సిందే. అంటే వరి గడ్డితో పాటు సమీకృత దాణాను ఇవ్వాలి. అప్పుడే దేశవాళీ గేదెల్లో ఉత్పాదక సామర్థ్యం పెరుగుతుందని, తద్వారా అధిక పాల దిగుబడిని పొందవచ్చునని చెబుతున్నారు

దాణా ఎలా ఉండాలి?

పాల ఉత్పత్తి సమయంలో, చూడి దశలో, పెరుగుదల దశలో పశువులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందించాలి. అంటే పశువు రోజువారీ ఆహార అవసరాలకు అనుగుణంగా ఎక్కువ మాంసకృత్తులను, అధిక శక్తిని అందించే ఆహారాన్ని ఇవ్వాలి. ఇందుకోసం అధిక పోషక విలువలు కలిగిన దినుసులను తగు పాళ్లలో కలిపి మర పట్టించాలి. ఆ మిశ్రమాన్నే దాణా అంటారు. ఇందులో జీర్ణమయ్యే మాంసకృత్తులు, పూర్తిగా జీర్ణమయ్యే పోషక పదార్థాలు ఉండేలా చూసుకోవాలి. దాణాలో మాంసకృత్తులు 16 శాతం, జీర్ణమయ్యే పోషక పదార్థాలు 70 శాతం ఉండేలా వివిధ దినుసులు, పదార్థాలను కలుపుకోవాలి.

ఎంత ఇవ్వాలి?

సాధారణంగా చాలా మంది రైతులు పశువులకు దాణాగా తౌడును వేస్తుంటారు. సమీకృత దాణా తయారీకి ఖర్చు కొంచెం ఎక్కువ కావడమే దీనికి కారణం. అయితే మాంసకృత్తులు, పోషకాలు, ఖనిజ లవణాలు తగు పాళ్లలో ఉండే సమీకృత దాణాను అందిస్తే పశువుల్లో పాల దిగుబడి సామర్థ్యం పెరుగుతుంది. రెండు లీటర్లకు పైబడి పాలిచ్చే పశువులకు తప్పనిసరిగా సమీకృత దాణాను ఇవ్వాలి. పాలిచ్చే గేదెలైతే ప్రతి రెండు లీటర్లకు కిలో చొప్పున రోజుకు ఏడు కిలోలకు మించకుండా దాణాను అందించాలి. పాలిచ్చే ఆవులకు ప్రతి 2.5 లీటర్లకు ఒక కిలో చొప్పున దాణా ఇవ్వాలి.

తాజాగా ఉండాలి..

పశువులకు అందించే దాణా తాజాగా ఉండాలి. అంటే దానిని ఎప్పటికప్పుడు అవసరాన్ని బట్టి కలుపుకోవాలి. గాలి చొరబడని డబ్బాలు లేదా సంచులలో దాణాను నిల్వ చేసుకోవాలి. దాణా తయారీలో వినియోగించే గింజలను చెక్క ముక్కగా ఆడించాలి. వాటిని ముందుగానే ఆడించి నిల్వ చేసుకోవడం మంచిది కాదు. ఎందుకంటే గింజలపై ఉన్న పొరలు ఊడిపోయి చీడపీడలు సులభంగా ఆశిస్తాయి.

ఏమిజాగ్రత్తలు తీసుకోవాలి?

దాణాను తయారు చేసేటప్పుడు పదార్థాలన్నీ బాగా కలిసిపోయేలా చూసుకోవాలి. ముఖ్యంగా తక్కువ పరిమాణంలో వాడే ఖనిజ లవణ మిశ్రమాన్ని దాణాలో కలిపేటప్పుడు తగిన శ్రద్ధ తీసుకోవాలి. ఒకవేళ కుదరకపోతే దాన్ని దాణాలో కలపకుండా పశువుకు అందించే ఆహారాన్ని బట్టి రోజువారీగా విడిగా ఇవ్వడం మంచిది. దాణా తయారీకి ఉపయోగించే పదార్థాలు బాగా ఎండి, పెళుసుగా ఉండాలి. వాటిలో తేమ 5 శాతం కంటే ఎక్కువ ఉండకూడదు. తేమ ఎక్కువైతే మొక్కజొన్న, వేరు శనగ, సోయా బూజు పడతాయి. అప్పుడు దాణాలో అఫ్లోటాక్సిన్ అనే విష పదార్థం చేరుతుంది. బూజు పట్టిన మొక్కజొన్న గింజలు నల్లగా మారతాయి. అలాంటి వాటిని దాణా తయారీకి ఉపయోగించకూడదు. నాణ్యమైన గింజలనే వాడాలి. వేరుశనగ, సోయా గింజలపై శిలీంద్రాలు (ఫంగస్) ఉన్నాయేమో చూసుకోవాలి. ఆ గింజలను చిన్న చిన్న ముక్కలుగా విరిచి, అంచులను పరిశీలిస్తే నాణ్యంగా ఉన్నాయా లేదా అన్న విషయం అర్థమవుతుంది.

పత్తి పిండిని మరీ ఎక్కువగా అంటే 10 శాతానికి మించి వాడకూడదు. ఎందుకంటే దానిలో గోస్సిపోల్ అనే విష లక్షణం ఉంటుంది. ఉప్పు కలపని ఖనిజ లవణ మిశ్రమాన్ని కొనడం మంచిది. ఆ తరువాత దానికి సరిపడా ఉప్పు కలుపుకోవాలి. అయొడైజ్డ్ఉప్పును వాడడం వల్ల పశువులకు పునరుత్పత్తికి దోహదపడే అయొడిన్ అందుతుంది.

ఇలా చేయండి...

100 కిలోల సమీకృత దాణాను తయారు చేసుకోవాలంటే 25-30 కిలోల బియ్యం/గోధుమ తౌడు, 30-40 కిలోల మొక్కజొన్న/జొన్న గింజల పిండి, 20-30 కిలోల వేరుశనగ / తెలగ / పత్తి / కొబ్బరి తెలగ పిండి, కిలో ఉప్పు, రెండు కిలోల ఖనిజ లవణ మిశ్రమంతో పాటు 20 కిలోల వరకూ ఉలవలు / శనగపొట్టు / కందిపొట్టు / కర్రపెండలం పిప్పి అవసరమవుతాయి. లభ్యత, ధరను దృష్టిలో ఉంచుకొని అనువైన ఆహార పదార్థాలను ఎంపిక చేసుకోవాలి. ధాన్యపు గింజలు పశువుకు శక్తినిస్తాయి. ఎందుకంటే వీటిలో పోషకాలు, మాంసకృత్తులు ఉంటాయి. తౌడు ద్వారా పశువులకు జీర్ణమయ్యే పోషకాలు, మాంసకృత్తులతో పాటు విటమిన్లు, భాస్వరం, పీచు పదార్థాలు కూడా లభిస్తాయి. పిండి ద్వారా మాంసకృత్తులు, అదనపు శక్తి చేకూరుతాయి. దాణాలో తగినంత మొలాసిస్ కలిపితే మంచి రుచి వస్తుంది. పశువులకు శక్తి కూడా లభిస్తుంది. ఖనిజ లవణాలు పశువుల్లో రోగ నిరోధక శక్తిని పెంచుతాయి. వంద కిలోల దాణా కోసం 30 కిలోల తౌడు (నూనె తీసిన), 37 కిలోల గింజలు, 22 కిలోల తెలగ పిండి, 8 కిలోల పత్తి పిండి, 2 కిలోల ఖనిజ లవణాలు, కిలో ఉప్పు కలుపుకున్నా సరిపోతుంది.

పశువు కొట్టం.. పరిశుభ్రత

పాడి పశువుల పాలనలో షెడ్డును నిర్మలంగా ఉంచుకోవడం అతి ముఖ్యమైంది. పశువుకు ఎంత మేత వేసి ఎన్ని ఖనిజ లవణాలిచ్చినా ఆశించిన పాల దిగుబడి రాదు. దీనికి ప్రధాన కారణం పశువులను పీడించే పరాన్నజీవులు. పశువులను గోమార్లు, పిడుదులు పీడించి రక్తం పీల్చడంతో పాటు పాకను ఆశ్రయించి ఉండే దోమలు కుట్టి బాధిస్తుంటాయి.

దొడ్డిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా ఈ పరాన్న జీవుల బెడదను అరికట్టవచ్చు. కొట్టాలను శుభ్రంగా ఉంచడానికి లాక్టోబ్యాక్టీరియా అద్భుతంగా ఉపయోగపడుతుంది. లాక్టోబ్యాక్టీరియా లీటరు నీటికి ఒక మిల్లీ లీటరు చొప్పున కలిపి షెడ్డులోపల, బయట కనీసం వారానికి ఒకసారి స్ప్రే చేసుకోవాలి. దీని వల్ల పశువుల పాకలో దుర్వాసన పోవడమే కాకుండా వ్యాధులకు కారణమయ్యే బ్యాక్టీరియా కూడా అంతరిస్తుంది. కొన్ని మూలికలతోనూ, గోమార్లు, పిడుదుల బాధను వదిలించుకోవచ్చు.

వనమూలికల పొడి: ముడి పసుపు, వేప నూనె, వస ఆంగ్లంలో దీన్ని స్వీట్‌ఫ్లాగ్ అంటారు. వీటికి కొబ్బరి చిప్పల బొగ్గును చేర్చి ముద్ద నూరుకోవాలి. ఈ ముద్దను తెల్లటి గుడ్డ లేదా తాటాకు, కొబ్బరాకులో చుట్టి పశువు మెడలో కట్టాలి. దీంతో పశువును గోమార్లు, పిడుదులు బాధించవు. జోరీగలు వంటివి దూరంగా పోతాయి. ప్రధానంగా వర్షాకాలంలో దోమలు, ఈగలు, జోరీగల బారి నుంచి కాపాడడమే కాకుండా ఇతర పరాన్నజీవులు, బ్యాక్టీరియా సోకకుండా నిరోధిస్తుంది.

షెడ్డు చుట్టూ పరిసరాలు చిత్తడిగా మారి వర్షాకాలం, శీతాకాలంలో దోమలు, ఈగలు పశువులను ఎక్కువగా బాధిస్తాయి. ఈ కాలంలో కొట్టం ముందు పిడకలతో పొగవేస్తే దోమలు ఈగలు పారిపోతాయి. ఒక ఇనుప తట్టలో పిడకలు వేసి అగ్గి ముట్టిస్తే నిలకడగా కాలి పొగ వస్తుంది. దీనితో ఈగలు దోమలు కూడా కొట్టం పరిసరాల్లో నిలవకుండా పారిపోతాయి. పిడకలు త్వరగా కాలకుండా ఉండడానికి దాని మీద కొంత పచ్చిపేడ వేసుకోవాలి. అందుబాటులో ఉంటే పిడకల మీద వరిపొట్టు పరిచి.. దాని మీద పచ్చి పేడ పలచగా వేస్తే కుంపటి రాజుకున్నట్లుగా పొగ వెలువడుతూ పిడకలు మరింత నిలకడగా కాలుతాయి. పిడకల పొగ వలన శ్వాసకు ఎలాంటి ఇబ్బంది రాదు.

పశువుల కొట్టం పరిసరాల్లో నిమ్మగడ్డి, తులసి, పుదీనా వంటి ఔషధ మొక్కలు పెంచినా దోమలు, ఇతర కీటకాల నిరోధానికి ఉపయోగపడుతాయి.

❇

నానో-యఫ్

అగస్త్య ఆగ్రోలిమిటెడ్ వారి అద్భుత ఉత్పాదన

నానో - యఫ్ విస్తృత చర్య కలిగిన సిల్వర్ నానో పార్టికల్స్ ఆధారిత బ్యాక్టీరియా మరియు శిలింధ్రనాశిని



మిరపలో వచ్చు తల మాడు మరియు కాయ కుళ్ళు



వరిలో వచ్చు పాము పాడ తెగులు

వేరుశనగలో వచ్చు ఆకుమచ్చ తెగులు

దానిమ్మలో బ్యాక్టీరియా మచ్చ తెగులు

పసుపు మరియు అల్లంలో వచ్చు దుంప కుళ్ళు

ప్రత్తిలో వచ్చు బ్యాక్టీరియా మచ్చ తెగులు

SUNITHA GRAPHICS Cell: 98480 28858

AGASTYA AGRO LIMITED
An ISO Certified Company

Survey No. 47,
Muraharipally - 500 014, R.R. Dist.
CUSTOMER CARE NUMBER : 9666985554
E-Mail : agastyaagro@yahoo.com

అధిక ఆదాయానికి విత్తన ఎంపిక ప్రాముఖ్యత

రైతు స్థాయిలో విత్తన నాణ్యత పరీక్షలు

వి. మణి చందన, వ్యవసాయ పాలిటెక్నిక్ కళాశాల అధ్యాపకురాలు

పంట ఉత్పాదకతను పెంచడానికి విత్తన నాణ్యత ఎంతో కీలకమైనది. నాణ్యమైన విత్తనాన్ని వాడడం ద్వారా 15-20 శాతం అధిక దిగుబడులను సాధించవచ్చు. నాణ్యమైన విత్తనం అనేది ప్రణాళికాబద్ధంగా శాస్త్రీయ సాంకేతిక పరిజ్ఞానంతో ఉత్పత్తులు నిర్దేశించిన నాణ్యతాప్రమాణాలు కలిగి ఉంటుంది. నాణ్యమైన విత్తనం అంటే జన్యు స్వచ్ఛత, మంచి మొలక శాతంతో పాటు మంచి భౌతిక స్వచ్ఛత, వివిధ రకాల తెగుళ్ళు, పురుగులు ఆశించకుండా ఉండాలి. రైతులు సాధారణంగా తమకు తాముగా ఉత్పత్తి చేసుకున్న విత్తనాలను ఇతర రైతుల నుండి లేదా వివిధ ప్రభుత్వ / ప్రభుత్వేతర సంస్థల నుండి కొనుగోలు చేసిన విత్తనాలను వినియోగిస్తుంటారు. సుమారు 25 శాతం విత్తనాలను రైతులు సొంతగా తయారు చేసుకొని వాడతారు. మిగిలిన 75 శాతం విత్తనాన్ని వివిధ ప్రభుత్వ, ప్రైవేటు సంస్థల నుండి కొని వినియోగిస్తారు. ప్రభుత్వ, ప్రైవేటు విత్తనోత్పత్తి సంస్థలు నాణ్యమైన విత్తనాన్ని ఉత్పత్తి చేసినప్పటికీ అది రైతులకి చేరే సమయానికి ఏదో ఒక దశలో కల్తీ బారిన పడుతుంది.

రైతులు తాము కొనుగోలు చేసినా లేదా తమ పొలంలో పండించిన విత్తనాలను విత్తడానికి ముందే కొన్ని పరీక్షలను నిర్వహించి విత్తన నాణ్యతను తమ స్థాయిలో తెలుసుకోవచ్చు.

వాటిలో ముఖ్యమైన పరీక్షలు :

లక్షణాలు గమనించడం :

విత్తనాల రంగు, పరిమాణం, ఆకారాన్ని బట్టి విత్తన నాణ్యతను అంచనా వేయడం పురాతన కాలం నుండి ఆచరిస్తున్న పద్ధతి. నాణ్యమైన విత్తనంలో అన్ని గింజలూ ఒకే రకంగా ఉంటాయి.

భౌతిక స్వచ్ఛత నిర్ధారణ :

విత్తనంలో ఇతర పంటల విత్తనాలు, కలుపు విత్తనాలు, పగిలిన/గట్టి పడిన విత్తనాలు, తాలు గింజలు, మట్టి పెడలు, ఎండిన ఆకులు, రెమ్మలు మొదలైనవి ఉండకూడదు. నాణ్యమైన విత్తన శాతం ఎంత ఎక్కువగా ఉంటే అంత ఎక్కువగా దాని భౌతిక స్వచ్ఛత ఉంటుంది. విత్తన భౌతిక శుద్ధత, మొలకశాతం కలసి మొలక సాంద్రతను ప్రభావితం చేస్తాయి. విత్తనాలను బాగా శుభ్రపరచడం ద్వారా వాటి భౌతిక నాణ్యతను పెంచవచ్చు.

విత్తనంలో తేమ శాతాన్ని తెలుసుకునేందుకు...



రైతులు వారి అనుభవంతో వివిధ రకాలుగా విత్తన తేమ శాతాన్ని అంచనా వేస్తారు. వాటిలో గింజను పంటితో కొరికినప్పుడు వచ్చే ధ్వనిని గమనించడం, అరచేతితో విత్తనాలను నలిపి చూడడం, పిడికిలిలో విత్తనాలను కదలించినప్పుడు వచ్చే శబ్దం వినడం వంటివి సాధారణంగా ఉపయోగిస్తుంటారు.

మొలక శాతం పరీక్ష :

ఇది క్షేత్ర స్థాయిలో అవసరమైన విత్తన మోతాదును తద్వారా మొక్కల సాంద్రతను నిర్ణయిస్తుంది. అందువల్ల నిర్దేశించిన మోతాదు కన్నా ఎక్కువ మొలక శాతం కలిగిన విత్తనాలను విత్తితేనే సరైన మొక్కల సాంద్రత ఉంటుంది. తద్వారా విత్తన మోతాదు తగ్గి వాటి కొనుగోలుకయ్యే ఖర్చు తగ్గుతుంది. విత్తన మొలక శాతాన్ని వివిధ పద్ధతుల ద్వారా రైతులు పరీక్షించుకోవచ్చు.

పేపరు పద్ధతి :

ఒక మందపాటి పేపరు లేదా ఏదైనా బట్టను తడిపి 100 విత్తనాల చొప్పున సమాన దూరంలో పరచాలి. పేపరును/బట్టను మడత పెట్టి తేమ కోల్పోకుండా పాలిథీన్ కవరును చుట్టాలి. ఇలా 400 విత్తనాలను 4 భాగాలుగా పరీక్షించాలి. విత్తనాలు మొలకెత్తే వేగాన్ని బట్టి 7-14 రోజుల్లోపు మొలకెత్తిన విత్తనాలను లెక్కించాలి. కాండం, వేరు ఆరోగ్యంగా ఉన్న వాటిని మాత్రమే మొలకెత్తిన విత్తనాలుగా పరిగణించాలి. మొలకెత్తని, కుళ్ళిపోయిన లేదా బూజుపట్టిన విత్తనాలను లెక్కించరాదు. పంటలను బట్టి కనిష్ట మొలకశాతం మారుతుంది.

మొక్కజొన్నలో 90 శాతం గోధుమ, శనగ, చెరకులో 35 శాతం, వరి, కుసుమ, నువ్వులు, బాసిర్న్, బర్సీవ్, ఉలవ, జనుములో 80 శాతం చిరుధాన్యాలు, పప్పుధాన్యాలు, హైబ్రీడ్ పత్తిలో 75 శాతం పొద్దుతిరుగుడు, పొగాకు, వేరుశనగ, ఆముదం, సోయా, ఉల్లి, వంగ, టమాటా, క్యాబేజి, తోటకూర, మెంతి పంటల్లో 70 శాతం పత్తి, బెండ, కాలిఫ్లవర్‌లో 65 శాతం తీగజాతి కూరగాయలు (దోస, గుమ్మడి, కాకర, సొర, పొట్ల, బీర) మిరప పంటల్లో 60 శాతం కనిష్ట మొలక శాతం ఉండాలని నిర్దేశించారు.

మట్టి లేదా ఇసుక పద్ధతి :

ఒక ట్రేలో మెత్తటి మట్టి లేదా ఇసుక తీసుకొని తడిపి అందులో విత్తనాలను నాటాలి. పేపరు పద్ధతిలో వలే 400 విత్తనాలను పరీక్షించి అదే విధంగా లెక్కించాలి.

విత్తన సామర్థ్యం తెలుసుకునే పరీక్షలు :

బాహ్య వాతావరణం నుండి ఒత్తిడిని తట్టుకొని విత్తనం మొలకెత్తడాన్ని దాని మొలకసామర్థ్యం నిర్ణయిస్తుంది. ఎక్కువ సామర్థ్యం కలిగిన విత్తనాలు నీటి ఎద్దడి పరిస్థితుల్లో చీడపీడల ప్రభావం కలిగిన క్షేత్రాల్లోనూ మొలకెత్తి దిగుబడులను పెంచుతాయి.

విత్తన పరిమాణం :

పెద్ద పరిమాణంలో ఉన్న విత్తనాలు తక్కువ పరిమాణం గల విత్తనాల కన్నా సమర్థవంతమైనవిగా గుర్తిస్తారు. విత్తనంలో ఎక్కువ భాగం సాధారణ పరిమాణంగల విత్తనాలు ఉన్నప్పుడు వాటిలో జీవశక్తి కూడా ఎక్కువ ఉంటుంది. అందువల్ల జల్లెడ సాయంతో కావలసిన పరిమాణం గల విత్తనాలను ఎంపిక చేసి ఉపయోగించుకోవచ్చు.

ఇటుక కంకర పరీక్ష :



ఈ పరీక్షలో మొదట ఒక ట్రేలో ఇసుకను తీసుకొని దానిపై విత్తనాలను పెట్టి విత్తనాలపై 2-3 మి.మీ. పరిమాణం గల ఇటుక

ముక్కలను 3 సెం.మీ. మందంతో పోసి నీరు చల్లాలి. ఎక్కువ సామర్థ్యం గల విత్తనాలు త్వరగా మొలకెత్తుతాయి. 7-10 రోజుల వ్యవధిలో మొలక శాతాన్ని లెక్కించాలి. మొక్కలు ఎక్కువగా బయటకు రాగలిగితే ఆ రాశి నాణ్యమైనదిగా గుర్తించవచ్చు. ఈ పద్ధతిని చిన్న సైజు విత్తనాలు గల పంటల్లో అవలంభిస్తారు.

కోల్డ్ టెస్ట్ :

మొక్కజొన్న, జొన్న, సోయా చిక్కుడు వంటి పంటల్లో విత్తన సామర్థ్యాన్ని తెలుసుకునేందుకు ఈ పద్ధతిని ఉపయోగించవచ్చు. మొలకశాతం పరిక్షల్లో లాగా పేపరు లేదా బట్టలు లేదా మట్టి / ఇసుక పోసిన ట్రేలో పెట్టిన విత్తనాలను ఫ్రిజ్‌లో పెట్టడం ద్వారా $5-10^{0}$ సెం. ఉష్ణోగ్రతకు గురిచేసి, వారం రోజుల తరువాత మామూలు ఉష్ణోగ్రతలో ఉంచి 5 రోజుల తరువాత మొలకశాతం లెక్కించాలి.

విత్తన ఆరోగ్య పరీక్షలు :

శిలీంద్రాలు ఆశించిన విత్తనాలు రంగు మారిపోయి, బూజు పట్టి నాణ్యత లేకుండా ఉంటాయి. విత్తనంలో చీడల కారకాలు కనిపిస్తాయి. మొలకశాతం పరిక్షల్లో బూజు పెరుగుదలను గమనించవచ్చు. కొన్ని శిలీంద్రాలను విత్తనశుద్ధి ద్వారా నియంత్రించవచ్చు. చీడపీడల కారకాలు ఎక్కువగా ఉన్నప్పుడు ఈ విత్తనాన్ని వాడకపోవడం మంచిది.

తెగులు సోకిన విత్తనాలు వేరు చేసేందుకు :

1. గోధుమలో నులి పురుగులు ఆశించిన విత్తనాలు, సజ్జలో తేనె బంక తెగులు సోకిన విత్తనాలను చెరగడం ద్వారా వేరుచేయవచ్చు.
2. విత్తనాలను 12-20 శాతం ఉప్పునీటిలో ముంచినప్పుడు తెగులు సోకిన విత్తనాలు తేలికగా ఉండి పైకి తేలుతాయి. వీటిని మంచి విత్తనాల నుండి వేరు చేయవచ్చు.

3. విత్తనంలోని పిండానికి హాని కలగకుండా, మొలకశాతం తగ్గకుండా నిర్ధిష్ట ఉష్ణోగ్రత గల వేడి నీటిలో నిర్ధిష్ట సమయం ముంచడం ద్వారా విత్తనాల లోపం, బయట ఉన్న రోగకారకాలను నియంత్రించవచ్చు.

క్షేత్ర స్థాయిలో పరీక్ష :

విత్తన మొలకశాతం పరీక్ష పరిస్థితులు క్షేత్ర పరిస్థితులకు భిన్నంగా ఉంటాయి. కాబట్టి క్షేత్రస్థాయిలో విత్తన మొలక సామర్థ్యం తెలుసుకునేందుకు ఈ పరీక్షలు చేయాలి. ఇందులో 400 విత్తనాలను తీసుకొని 100 విత్తనాల చొప్పున నాలుగు భాగాలుగా చేసి భూమిలో నాటాలి. 7-10 రోజుల తరువాత మొలకలను లెక్కించాలి. నాణ్యమైన విత్తనంలో మొలకశాతం ఎక్కువగా ఉంటుంది.

రైతులు విత్తన నాణ్యతను పరిక్షించుకోవడం వల్ల సరైన విత్తన మోతాదును ఉపయోగించి నిర్మిత మొక్కల సాంద్రతతో పాటు అధిక దిగుబడులను పొందే అవకాశం ఉంటుంది.

❊

NIDHI SEEDS

Kranthi - 999
Kiran - 900

Nidhi - 99 | Nidhi - 88
Nidhi - 77
Nidhi Rani | Nidhi Sona
Nidhi Dawn | Nidhi CDS

Sri Nidhi - 866
Nidhi - 877

Nidhi - 555
Nidhi - 566
Nidhi - 577
Nidhi - 599

Nidhi - 9988
Nidhi - 9966
Nidhi - 9990

A company Managed by Agri Professionals.

Our production and quality teams are well experienced in seed processes.

Our supply chain is known for quality.

We believe in quality and serving farming community is devine.

RAMBO BG II

JAAN PLUS BG II

GARUDA BG II

KILLER-2 BG II

PHAGO-3 BG II

Quality is our motto...

NIDHI SEEDS PVT. LTD.

Regd. Office: Plot No.186, Splendid Aparna Palm Meadows, Near Railway overbridge, Kompally, Hyderabad - 500 100, T.S., India.
Phone : 040-24100186, 9440894744 e-mail : nidhiseeds@yahoo.com

Agrisis®

empowering research

A Wide Range of Field Crops & Hybrid Vegetables.

Producers & Marketers of World Class Quality Seeds.

OUR FEATURED PRODUCTS

JAYAHO Hybrid Cotton	**JAGAN** Hybrid Maize
SOWMYA Hybrid Cotton	**SHIVANI** Hybrid Maize
AMOGH Research Paddy	**KSSH 184** Hybrid Jowar
SRI HARSHA Hybrid Paddy	**KSSH 186** Hybrid Jowar

Better Seeds. Better Yields.. Better Future...

Kurnool Seeds (P) Limited

3, 4, MS9, Sai Balaji Residency, Gurubrahma Nagar, Bellary Road, Kurnool - 518003. A.P.

పత్తి తరువాత శనగసాగు లాభాలు బాగు

డా॥ వై. ప్రవీణ్ కుమార్, సీనియర్ సైంటిస్టు, ప్రోగ్రాం కో-ఆర్డినేటర్, డా॥ జి. శివచరణ్, విషయ నిపుణులు, విస్తరణ విద్య, డా॥ యం. రఘువీర్, విషయ నిపుణులు, సస్య విభాగం,
డా॥ ఎ. రమాదేవి, విషయ నిపుణులు, కీటక శాస్త్రం, కృషీ విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్, ఫోన్ : 9989623829, 8688181618

మన రాష్ట్రంలో సాగు చేయబడుతున్న వాణిజ్య పంటల్లో పత్తి పంట ముఖ్యమైనది. ఆదిలాబాద్ జిల్లాలో పత్తి పంటను వర్షాధార మరియు నీటి వసతి కలిగిన భూముల్లో దాదాపుగా 1.5 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. పత్తి పంటకు నల్లరేగడి నేలలు అనుకూలమైనవి. రాష్ట్ర వ్యాప్తంగా రైతుల బి.టి పత్తిని సాగుచేయడం జరుగుతుంది. గత కొద్ది సంవత్సరాలుగా రాష్ట్రంలో పత్తి సాగు చేస్తున్న రైతులు యాజమాన్య పద్ధతులు గమనించినట్లయితే ...

1. చాలా ప్రాంతాల్లో పంట మార్పిడి చేయకుండా పత్తిని సాగుచేస్తున్నారు.
2. బి.టి పత్తి సంకరాలను నిరంతరంగా సాగుచేయడం వల్ల నేలలో పోషకాల లభ్యత, నేల సారవంతత తగ్గిపోతుంది.
3. సేంద్రియ ఎరువుల వాడకం తగ్గిపోతుంది.
4. బి.టి పత్తి నీటిపారుదల కింద సాగుచేస్తూ పంట కాలం పొడగించడం, తద్వారా గులాబి రంగు పురుగు తరువాత పంట తొలిదశలో ఆశిస్తుంది.
5. నవంబరు నెల మొదలు గులాబి రంగు పురుగు ఉధృతమై పురుగు మందుల వాడకం పెరుగుతుంది.

పై అంశాల వల్ల రైతుకు పంటకు అయ్యే ఖర్చు పెరుగుతుండడం మరొక వైపు దిగుబడి తగ్గడం జరుగుతుంది. దీనికి ప్రత్యామ్నాయంగా నీటి పారుదల కింద మరియు నల్లరేగడి నేలల్లో సాగు చేసే బి.టి పత్తి పంటను నవంబరు తరువాత పొడిగించకుండా పత్తి పంటను తీసివేసి నల్లరేగడి నేలలకు అనుకూలమైన మరియు చలికాలంలో అధిక దిగుబడులను ఇచ్చే శనగ పంటను సాగు చేయడం.

ఈ విధంగా చేయడం వల్ల గులాబి రంగు పురుగు యొక్క ఉధృతి తగ్గడంతో పాటు పురుగు యొక్క జీవితచక్రం ఆగిపోవడం జరుగుతుంది. అధిక దిగుబడినిచ్చే మరియు తక్కువ పంటకాలం కలిగిన శనగ పంట సాగుచేయడం వల్ల పంట మార్పిడి అవడంతో పాటు నేల సారవంతం అవుతుంది.

ఆదిలాబాద్ జిల్లాలోని బెల్లాం గ్రామానికి చెందిన గడ్డం హరీష్ అనే రైతు గత సంవత్సరం జూన్ నుండి నవంబరు వరకు పండించిన పత్తి పంటలో రూ. 21,530/- పంట ఖర్చుతో 8 క్వింటాళ్ళ దిగుబడిని సాధించారు. అప్పటి మార్కెట్ ధరల (రూ. 4500/-) ప్రకారం రూ. 36 వేల స్థూల ఆదాయం మరియు రూ. 14,470/- నికర ఆదాయం సాధించాడు.

పత్తి పంట తీసివేసిన తరువాత నవంబరులో శనగ పంటను వేయడం జరిగింది. ఈ పంటకు అయిన ఖర్చు రూ. 23,460/- కాగా దిగుబడి 8 క్వింటాళ్ళు సాధించాడు. అప్పటి మార్కెట్ ధరల ప్రకారం (రూ. 4, 400/- క్విం) రూ. 35,200/- స్థూల ఆదాయం. మరియు రూ. 21,740/- నికర ఆదాయం సాధించాడు.

అదే గ్రామానికి చెందిన మరొక రైతు పత్తి పంటను జూన్ నుండి ఏప్రిల్ వరకు పొడిగించి 11 క్వింటాళ్ళ దిగుబడి సాధించాడు. అంటే నవంబరు నెల తరువాత పత్తి పంట పొడిగించి 3 క్వింటాళ్ళ దిగుబడి సాధించాడు. అప్పటి మార్కెట్ ధరల ప్రకారం రూ. 46,500/- స్థూల ఆదాయం, రూ. 19,670/- నికర ఆదాయాన్ని రూ. 26,830/- పంట ఖర్చు సాధించాడు.

అంటే నవంబరు తరువాత పత్తి పంటను పొడిగించడం వల్ల రైతుకు రూ. 5,200/- నికర ఆదాయం రాగా అదే నవంబరులో శనగ పంట వేయడం ద్వారా రూ. 21,740/- నికర ఆదాయం పొందవచ్చు.

పత్తి పంటను పొడిగించకుండా నవంబరులో తీసివేసి శనగ పంట వేయడం వల్ల రూ. 16, 540/- అదనపు ఆదాయం పొందవచ్చు.

ధాన్యపు జాతి, పప్పుజాతి పశుగ్రాసం పంట రకాలు

సాగు విధానం, వాటి పోషక విలువలు

డా॥ పి.మంజరి, శాస్త్రవేత్త, పశువైద్య విభాగం - కె.వి.కె., పెరియవరం, డా॥ ఎల్. రంజిత్ కుమార్, శాస్త్రవేత్త, కీటకశాస్త్ర విభాగం - కె.వి.కె., పెరియవరం,
ఎన్. శ్రీ విద్యా రాణి, శాస్త్రవేత్త, విస్తరణ విభాగం - కె.వి.కె., పందిరిమామిడి, చె. సింధు, రీసెర్చ్ అసోసియేట్, గృహ విజ్ఞాన విభాగం - కె.వి.కె., పెరియవరం,
డి. వినోద్ నాయక్, రీసెర్చ్ అసోసియేట్, విస్తరణ విభాగం - కె.వి.కె., పెరియవరం

పశుగ్రాసాలు, పాడి పరిశ్రమాభివృద్ధికి పునాది. పాడిపరిశ్రమపై ఆధారపడే ప్రతి పాడి రైతు పచ్చిమేత తప్పని సరిగా సాగుచేసుకోవాలి. తమకున్న భూమిలో కనీసం 10వ వంతు భూమిని పశుగ్రాసాల సాగుకు ప్రత్యేకంగా కేటాయించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పశు గ్రాసాల రకాలను 4 రకాలుగా వర్గీకరించవచ్చు- ధాన్యపు జాతి, పప్పుజాతి, గడ్డి జాతి, చెట్టు జాతి

ఈ పశుగ్రాసాల్లో పంటకాలాన్ని బట్టి రెండు రకాలుగా ఉంటాయి. ఏకవార్షిక మరియు బహువార్షిక. ఏకవార్షిక పశుగ్రాసం ఒక సంవత్సర కాలంలో పంట పూర్తయి పశుగ్రాస దిగుబడి 3-4 కోతలు వస్తుంది. దీనికి వ్యతిరేకంగా బహువార్షిక పశుగ్రాసాలు ఒకసారి నాటితే 5-6 సంవత్సరాల పాటు పలుకోతల్లో పశుగ్రాస దిగుబడి వస్తుంది. నీటిపారుదల సౌకర్యం ఉన్న సందర్భాల్లో బహువార్షిక పశుగ్రాసం సాగు చేసుకోవచ్చు.

ధాన్యపు జాతి పశుగ్రాసాలు :

జొన్న :

జొన్నని ముఖ్యంగా ధాన్యం కోసం మరియు పశుగ్రాసం కోసం సాగు చేస్తారు. ఇది కరువు తట్టుకునే రకం.

రకాలు :

ఏకవార్షిక (ఖరీఫ్) : పూసాచరిహైబ్రీడ్-106, హర్యానాజోవార్-513, పంత్చరి-4

బహువార్షిక : పూసాచరి-615, పంత్చరి-6, కో.ఎఫ్.ఎస్. 29, కో.ఎఫ్.ఎస్. 31

అనువైన భూములు : మెట్ట ప్రాంతాలు మరియు నీరు నిల్వ చేసే పల్లపు భూములు తప్ప అన్నిరకాల నేలలో సాగు చేయవచ్చు.

హెక్టారుకు విత్తనం మోతాదు : ఏకవార్షిక రకాలుకి 10 కిలోలు మరియు బహువార్షిక రకాలకి 25 కిలోల విత్తనాలు అవసరం అవుతాయి.

సాగు పద్ధతి : ఏకవార్షిక రకాలు సాగు చేయటానికి మొక్కల మధ్య ఒక అడుగు దూరం ఉండాలి మరియు బహువార్షిక రకాలు మొక్కల మధ్య 1.5 అడుగు దూరం ఉండాలి.

ఎరువులు :

ఒక హెక్టరకు 100 కిలోల నత్రజని, 60 కిలోల భాస్వరం మరియు ప్రతి కోత తరువాత 50 కిలోల నత్రజని అవసరం అవుతుంది.

నీటి తడి :

వేసవిలో వారంలో 1-2 సార్లు తడిపెట్టాలి

మొదటి కోత సమయం :

ఏకవార్షిక రకాల్ని నాటిన 60-65 రోజుల తరవాత (50% పూత దశలో) కోయవచ్చు. బహువార్షిక రకాల్ని నాటిన 60 రోజుల తర్వాత కోయాలి. తదుపరి కోతలు ప్రతి 45 రోజుల తర్వాత తీసుకోవాలి.

సంవత్సరంలో కోతల సంఖ్య :

6-7 కోతలు

మేత దిగుబడి :

ఒక ఎకరానికి 70-80 టన్నులు దిగుబడి పొందవచ్చు.

సూచనలు :

అలసంద మరియు పిల్లి పెసరలను మిశ్రమ పంటగా సాగు చేయడం మంచిది. జొన్నని ఎండు చొప్ప మరియు పాతరగడ్డి (సైలేజి) తయారీలో కూడా వాడతారు.

పోషక విలువలు :

జొన్నలో 8.5-10 శాతం మాంసకృత్తులు మరియు 19.8-25.6 శాతం పీచు పదార్థాలు కలిగి ఉంటాయి.

మొక్కజొన్న :

మొక్కజొన్న ఏకవార్షిక పంట. ఇది కరువు తట్టుకునే రకం. నీటిపారుదల సౌకర్యం ఉంటే సంవత్సరం పొడువునా పెరుగుతుంది.

రకాలు : ఆఫ్రికన్ టాల్, విజయ్, మౌతి, గంగ-5, జవహర్, ఏ.పి.ఎఫ్.ఎమ్.-8

అనువైన భూములు : ఒండ్రు నేలలు అనుకూలంగా ఉంటాయి. ఇసుక నేలలు, చౌడు నేలలు, నీరు నిలిచే నేలలు పనికి రావు.

హెక్టారుకు విత్తనం మోతాదు : 8 కిలోలు అవసరం.

సాగు పద్ధతి :

విత్తనాన్ని 5 సెం.మీ. దూరంలో విత్తాలి. మొక్కల మధ్య 75 18 సెం.మీ. దూరం లేదా 60-22 సెం.మీ ఉండాలి.

ఎరువులు :

ఒక హెక్టారకు 60-120 కిలోల నత్రజని, 40-60 కిలోల భాస్వరం, 40-60 కిలోల పోటాష్, 20 కిలోల జింక్ అవసరం.

నీటి తడి :

నాటిన వెంటనే నీరు పెట్టాలి. వారంలో 3-4 సార్లు తడి పెట్టాలి.

కోత సమయం :

విత్తిన 60-70 రోజులు తరవాత కోత తీసుకోవచ్చు.

మేత దిగుబడి :

ఆఫ్రికన్ టాల్ ఒక ఎకరానికి 24-28 టన్నులు దిగుబడిని ఇస్తుంది.

సూచనలు :

అలసంద మరియు పిల్లి పెసరలను మిశ్రమ పంటగా సాగు చేయడం మంచిది. మొక్కజొన్నని ఎండు చొప్ప, పాతరగడ్డి (సైలేజి) తయారీలో కూడా వాడతారు.

పోషక విలువలు :

మొక్కజొన్నలో 50 శాతం పిండి పదార్థాలు, 8-10 శాతం మాంసకృత్తులు మరియు 38 శాతం పీచు పదార్థాలు కలిగి ఉంటాయి.

సజ్జ :

సజ్జ కరువు మరియు అధిక ఉష్ణోగ్రతని తట్టుకుని తక్కువ సారవంతమైన నేలలో కూడా సహజంగా పెరుగుతుంది.

రకాలు : ప్రోఅగ్రో, ఏ.పి.ఎఫ్.బి.-2, కో-8, అవికా బజారాచారి, ఎఫ్.బి.సి-16

అనువైన భూములు : అన్ని రకాల నేలలు సాగు చేసుకోవచ్చు ముఖ్యంగా ఇసుక మరియు చవుడు నేలలు అనువైనవి.

హెక్టారుకు విత్తనం మోతాదు : 5 కిలోల విత్తనాలు అవసరమైతాయి.

సాగు పద్ధతి :

సజ్జ పశుగ్రాసం సాగు చేసినప్పుడు సాళ్ల మధ్య 1.5 అడుగులు దూరం ఉండాలి మరియు రెండు మొక్కలు మధ్య 0.5 అడుగు దూరం ఉండాలి.

ఎరువులు :

ఒక హెక్టరకు 8-10 టన్నుల పశువుల ఎరువు, 60-80 కిలోల నత్రజని, 20 కిలోల జింక్ సల్ఫేట్ అవసరం.

నీటి తడి : వారంలో ఒక సారి తడి పెట్టాలి.

కోత సమయం :

విత్తిన 50-55 రోజుల్లో కోతకి అనువుగా ఉంటుంది.

మేత దిగుబడి :

ప్రోఅగ్రో (మల్టీకెట్) రకం ఎకరానికి 30 టన్నుల దిగుబడి ఇస్తుంది.

సూచనలు :

అలసంద మరియు పిల్లి పెసరలను మిశ్రమ పంటగా సాగు చేయడం మంచిది.

పోషక విలువలు :

సజ్జలో 2.5-5 శాతం మాంసకృత్తులు మరియు 36 శాతం పీచు పదార్థాలు కలిగి ఉంటాయి.

పప్పుజాతి పశుగ్రాసాలు

అలసంద :

అలసంద ఏకవార్షిక పంట. ఇది ఏడాది పొడవునా సాగు చేయడానికి అనుకూలంగా ఉంటుంది.

రకాలు : యూ.పి.సి.-625, కో (ఎఫ్.సి) 8, రష్యన్టెంట్, ఈ.సి.4216

అనువైన భూములు : అన్ని రకాల నీరు నిలవని భూముల్లో సాగు చేయవచ్చు.

హెక్టారుకు విత్తనం మోతాదు : 20-25 కిలోల విత్తనాలు అవసరం.

సాగు పద్ధతి : అలసంద సాగు చేయటానికి సాళ్ల మధ్య 1-1.5 అడుగుల దూరం ఉండాలి.

ఎరువులు :

ఒక హెక్టారకు 120 కిలోల నత్రజని, 80 కిలోల భాస్వరం కావాలి.

నీటి తడి :

15 రోజుల్లో ఒక సారి తడి పెట్టాలి.

కోత సమయం :

విత్తిన 80-85 రోజుల్లో కోతకి వస్తుంది.

మేత దిగుబడి :

యూ.పి.సి.625 రకం ఒక హెక్టారుకి 35-40 టన్నుల దిగుబడి ఇస్తుంది.

సూచనలు :

చలికాలంలో దిగుబడి ఎక్కువగా ఉంటుంది. పంట 50 శాతం పూత దశలో ఉన్నప్పుడు కోయాలి.

పోషక విలువలు :

అలసంద పశుగ్రాసంలో 15-17 శాతం మాంసకృత్తులు మరియు 36 శాతం పీచు పదార్థాలు ఉంటాయి.

పిల్లి పెసర :

పిల్లి పెసర అలసంద ఏకవార్షిక పంట.

అనువైన భూములు :

అన్నిరకాల తేమగల భూమిలో సాగు చేయవచ్చు.

హెక్టారుకు విత్తనం మోతాదు :

30-40 కిలోల విత్తనాలు అవసరం అవుతాయి.

సాగు పద్ధతి :

నాటేటప్పుడు రెండు సాళ్ల మధ్య 0.5 అడుగుల దూరం ఉండాలి.

ఎరువులు :

ఒక హెక్టారకు 50 కిలోల సూపర్ ఫాస్ఫేట్ 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ మరియు 20 కిలోల యూరియ అవసరం అవుతాయి.

నీటి తడి :

15 రోజుల్లో ఒకసారి తడిపెట్టాలి.

కోత సమయం :

విత్తిన 50-60 రోజుల్లో కోత తీసుకోవాలి.

మేత దిగుబడి :

ఒక హెక్టారకు 10-15 టన్నుల దిగుబడి పొందవచ్చు.

సూచనలు :

పంట 50 శాతం పూతదశలో ఉన్నప్పుడు కోయాలి.

పోషక విలువలు :

పిల్లి పెసరలో 15-17 శాతం మాంసకృత్తులు మరియు 60 శాతం పిండి పదార్థాలు ఉంటాయి.

బర్సీం :

బర్సీం చలికాలంలో సాగు చేసే పప్పు జాతి పశుగ్రాసం.

రకాలు : బి.ఎల్.-180 హెచ్.ఎఫ్.బి.-600, జె.బి.-5

అనువైన భూములు : ఇసుక నేలలో తప్ప అన్ని రకాల నేలలో సాగు చేయవచ్చు. నీటి పారుదల ఉన్న, కాల్షియం మరియు భాస్వరం అధికంగా లభ్యమయ్యే రేగడి నేలలు సాగుకి అనుకూలమైనవి.

హెక్టారుకు విత్తనం మోతాదు : 25 కిలోలు విత్తనాల్ని వెదజల్లి సాగు చేసుకోవాలి.

ఎరువులు :

ఒక హెక్టారకు 20 టన్నుల పచ్చి రొట్ట లేదా పశువుల ఎరువు, 20 కిలోల నత్రజని మరియు 80 కిలోల భాస్వరం అవసరం అవుతాయి.

నీటి తడి :

15 రోజుల్లో ఒక సారి తడి పెట్టాలి.

కోత సమయం :

విత్తనం నాటిన 50 రోజుల్లో మొదటి కోత తీసుకోవచ్చు. తదుపరి

పెరుగుదలను బట్టి 5-6 సార్లు కోత తీసుకోవచ్చు.

మేత దిగుబడి :

ఒక హెక్టారకు 80 టన్నుల దిగుబడి పొందవచ్చు.

సూచనలు :

నాటే ముందు విత్తనశుద్ధి చేసుకుంటే తెగుళ్ళు నివారణ చేయవచ్చు మరియు ఎక్కువ దిగుబడి పొందవచ్చు.

పోషక విలువలు :

బర్సీం పశుగ్రాసంలో 20 శాతం మాంసకృత్తులు మరియు 62 శాతం పిండి పదార్థాలు ఉంటాయి.

స్టైలో :

ఇది వేసవి కాలంలో సాగు చేసే బహువార్షిక పప్పు జాతి పశు గ్రాసం. ఇది కరువు తట్టుకునే రకం.

రకాలు : స్టైలోసన్తేసూక్రాంతి, స్టైలోసన్తేస్స్కబరా

అనువైన భూములు : అన్ని రకాల నేలలో సాగు చేయవచ్చు.

హెక్టారుకు విత్తనం మోతాదు : 5-6 కిలోల విత్తనాల్ని వెదజల్లాలి.

ఎరువులు :

మొదటి సంవత్సరంలో ఒక హెక్టారకు 120 కిలోల పోటాష్ మరియు 40 కిలోల నత్రజని ప్రతి సంవత్సరం అవసరం.

నీటి తడి :

15 రోజుల్లో ఒక సారి తడి పెట్టాలి.

కోత సమయం :

విత్తిన 65-70 రోజుల్లో కోత తీసుకోవచ్చు.

మేత దిగుబడి :

ఒక హెక్టారుకి 25-30 టన్నుల దిగుబడి పొందవచ్చు. మొదటి సంవత్సరంలో పెరుగుదల తక్కువగా ఉండటం వల్ల దిగుబడి తక్కువగా ఉంటుంది.

సూచనలు :

పంట పూతదశలో ఉన్నప్పుడుకోయాలి. ఒకసారిసాగు చేస్తే 4-5 సంవత్సరాల వరకు పశుగ్రాసం లభిస్తుంది.

పోషక విలువలు :

స్టైలో పశుగ్రాసంలో 15-18 శాతం మాంసకృత్తులు మరియు 60 శాతం పిండి పదార్థాలు ఉంటాయి.

లుసర్న్ :

లుసర్న్ వేరులు లోతుగా ఉంటాయి. ఇది బహువార్షిక పశుగ్రాసం. ఇది అన్ని రకాల వాతావరణాలను తట్టుకునే రకం.

రకాలు : ఆనందు లుసర్న్-3, ఆర్.ఎల్.-88, కో-1, ఎల్.ఎల్. కంపోసిట్-3

అనువైన భూములు : సారవంతమైన మరియు నీరు నిలువని భూములు లుసర్న్ సాగుకి అనువైనవి.

హెక్టారుకు విత్తనం మోతాదు : వెదజల్లే విధానంలో 20-25 కిలోల విత్తనాలు అవసరం అవుతాయి.

ఎరువులు :

మొదటి సంవత్సరంలో ఒక హెక్టారకు పచ్చి రొట్ట ఎరువు 20-25 టన్నులు, 120 కిలోల భాస్వరం మరియు 20 కిలోల నత్రజని అవసరం. తదుపరి ప్రతి సంవత్సరం 40 కిలోల పొటాష్ మరియు 80 కిలోల భాస్వరం అవసరం అవుతాయి.

నీటి తడి :

నాటిన కొత్తలో వారానికి ఒక సారి తడి పెట్టాలి. తదుపరి 15 రోజుల్లో ఒక సారి తడి పెట్టాలి.

కోత సమయం :

విత్తిన 55-60 రోజుల్లో కోత తీసుకోవచ్చు.

మేత దిగుబడి :

ఒక హెక్టారకు 70-90 టన్నుల దిగుబడి పొందవచ్చు. మొదటి సంవత్సరంలో పెరుగుదల తక్కువగా ఉండటంవల్ల దిగుబడి తక్కువ ఉంటుంది.

సూచనలు :

ఒక సారి సాగుచేస్తే 3-4 సంవత్సరాల వరకు పశుగ్రాసం లభిస్తుంది.

పోషక విలువలు :

లుసర్న్‌లో 16-25 శాతం మాంసకృత్తులు, 20-30 శాతం పీచు పదార్థాలు మరియు విటమిన్-ఎ ఎక్కువగా ఉంటుంది.

❋

రబీలో సాగు చేసే పంటల్లో కలుపు నివారణ చర్యలు - జాగ్రత్తలు

బి. మాధవి, సేద్య విభాగ శాస్త్రవేత్త, ఎన్. నవత, సేద్య విభాగ శాస్త్రవేత్త, బి. రాజు, మృత్తిక శాస్త్రవేత్త,
పి. మధుకర్ రావు, సేద్య విభాగ శాస్త్రవేత్త, ఆర్. ఉమారెడ్డి, సహపరిశోధనా సంచాలకులు,
పి. రవి, మృత్తిక, శాస్త్రవేత్త, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల, పాలాస

ఈ సంవత్సరం పంటల మలిదశలో విస్తారంగా కురిసిన వర్షాలు ఖరీఫ్ పంటలను బలోపేతం చేసి రైతుల్లో ఉత్సాహాన్ని నింపినప్పటికీ క్షేత్ర స్థాయిలో కలుపు నివారణ సమస్యగా మారింది. వివిధ పంటల్లో కలుపు మొక్కలను సమూలంగా నివారించనందువల్ల ఈ కలుపు మొక్కల విత్తనాలు భూమిలో రాశి, రబీ పంటల్లో ప్రధాన సమస్యగా మారడానికి అవకాశం ఉంది. సుస్థిరమైన దిగుబడులు సాధించడానికి సమగ్రపోషక యాజమాన్యంతో పాటు సమగ్ర కలుపు నివారణ కూడా ప్రధానమైనది.

పంట దిగుబడులను తగ్గించే కారకాలను చూసినట్లయితే కేవలం కలుపు మొక్కల ద్వారా 30-50 శాతం వరకు నష్టం జరుగుతుంది. ఒక్కోసారి కలుపు మొక్కల వల్ల 100 శాతం నష్టం రావడానికి కూడా అవకాశం ఉంది.

తెలంగాణలో రబీలో ప్రధానంగా వరి, వేరుశనగ, పప్పుశనగ, మొక్కజొన్న, మినుము, పెసర పంటలను సాగు చేస్తున్నారు. ఈ పంటల్లో దుక్కి తయారీ నుండి సమగ్ర కలుపు యాజమాన్యం పాటించడం ద్వారా పంట సున్నిత దశల్లో కలుపు వల్ల పోటీ లేకుండా చేసి అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంది.

ఈ పంటను రబీలో కూడా 1.75 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. పంటను విత్తిన 45 రోజుల వరకు కలుపు నివారణకు కీలక దశగా పరిగణిస్తాం.

విత్తిన వెంటనే అట్రాజిన్ ఎకరానికి 800 గ్రా. (తేలిక నేలలు) నుండి 1000 గ్రా. (బరువు నేలలో)లేదా పెండిమిథాలిన్ ఎకరానికి

1 లీ. నుండి 1.25 లీ. లేదా ఆక్సీఫ్లోర్‌ఫెన్ ఎకరానికి 250 మి.లీ. తేమగల నేలలో 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. 25-30 రోజులప్పుడు అంతరకృషి చేసినట్లయితే కలుపును సమూలంగా నివారించుకోవచ్చు.

పైరు మరియు కలుపు మొలకెత్తిన తరువాత 15-20 రోజుల సమయంలో ఎకరానికి టెంబోట్రియోన్ (లాడిస్) 115 మి.లీ + 400 గ్రా. అట్రాజిన్ మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసినట్లయితే అన్ని రకాల కలుపు మొక్కలను నివారించవచ్చు.

ఒకవేళ పొలంలో వెడల్పాకు కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నట్లయితే 2, 4-డి సోడియం సాల్ట్ ఎకరానికి 400 గ్రా. చొప్పున కలిపి పిచికారి చేయాలి.

రబీలో పప్పుశనగ 1.2 లక్షల హెక్టార్లలో పెసర, మినుము పంటలను 2000 హెక్టార్లలో సాగు చేస్తున్నారు. విత్తిన తరువాత 25-30 రోజుల వరకు కలుపు సున్నిత దశ

విత్తిన వెంటనే ఎకరానికి ఒక లీటరు పెండిమిథాలిన్ లేదా అలాక్లోర్ 1.5 లీటర్లు, 200 లీటర్లు నీటిలో కలిపి తేమగల నేలపై పిచికారి చేసుకోవాలి. విత్తిన 20-25 రోజులప్పుడు గడ్డిజాతి మొక్కలు ఎక్కువగా ఉంటే ఎకరానికి ఫినాక్సాప్రాప్ ఇథైల్ 250 మి.లీ. లేదా క్విజలాఫాప్‌ఇథైల్ 400 మి.లీ. లేదా ప్రొపాక్విజాఫాప్ 250 మి.లీ. ఏదో ఒక దానికి 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

గడ్డిజాతి మరియు వెడల్పాకు కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నప్పుడు ఎకరానికి 250 మి.లీ. ఇమాజితాపిర్‌ను పంట మొలకెత్తిన

15-20 రోజుల మధ్యన పిచికారి చేయాలి. ఈ మందు పిచికారి చేసినప్పుడు మినుము, పెసర పైరు పెరుగుదల తాత్కాలికంగా ఒక వారం ఆగిపోతుంది. పప్పుశనగలో ఇమాజితాపిర్ మందును వాడరాదు. కలుపు మొక్కలు 2-3 ఆకుల దశలో ఉన్నట్లయితే నివారణ సమర్థవంతంగా ఉంటుంది.

బంగారు తీగ సమస్యగా ఉన్న ప్రాంతాల్లో నాణ్యమైన విత్తనాన్ని కొనుగోలు చేయాలి. ఎందుకంటే బంగారు తీగ విత్తనాల్లో (కల్తీ విత్తనం) వస్తుంది. విత్తిన వెంటనే పెండిమిథాలిన్ ఎకరాకు 1.0-1.25 లీటర్ల మందును పిచికారి చేసుకొని మళ్ళీ 15-20 రోజుల తరువాత ఇమాజితాపిర్ 250 మి.లీ. మందును పిచికారి చేసుకోవాలి.

రబీలో వేరుశనగ 1.5 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగు చేయబడుతుంది. విత్తిన తరువాత 45 రోజుల వరకు కలుపుకు సున్నిత దశ, కలుపును సకాలంలో నివారించనట్లయితే పొలం గట్టిపడి ఊడలు దిగడానికి అడ్డంకిగా మారి తద్వారా దిగుబడి గణనీయంగా తగ్గిపోతుంది.

విత్తిన వెంటనే ఎకరానికి 1.0-1.25 లీటర్ల పెండిమిథాలిన్ లేదా 1.5 లీటర్ల అలాక్లోర్ లేదా 200 మి.లీ. ఆక్సిఫ్లోర్ పెన్‌లలో ఏదో ఒక మందును తేమగల నేల మీద పిచికారి చేసుకోవాలి.

విత్తిన 15-20 రోజులకు పొలంలో అన్ని రకాల కలుపు ఉన్నట్లయితే ఎకరానికి 300-400 మి.లీ. ఇమాజితాపైర్ లేదా 40 గ్రా. ఇమాజితాపైర్ + ఇమాజామాక్స్ మందు మిశ్రమాన్ని 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

గడ్డిజాతి మొక్కలు ఎక్కువగా ఉంటే ఎకరానికి క్విజాలాఫాప్ ఇథైల్ 400 మి.లీ. లేదా ప్రొపాక్విజాఫాప్ 250 మి.లీ. లేదా ఫెనాక్సాప్రాప్ ఇథైల్ 250 మి.లీ. ఏదో ఒక మందును 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి. విత్తిన 45 రోజుల తరువాత ఎలాంటి అంతర సేద్యం చేయకూడదు. అలాచేయనిచో ఊడలు దెబ్బతిని దిగుబడులు తగ్గుతాయి.

మన రాష్ట్రంలో రబీలో వరి పంటను అత్యధికంగా 5.4 లక్షల హెక్టార్ల విస్తీర్ణంలో సాగుచేస్తున్నారు. ఈ మధ్య విస్తారంగా కురిసిన వర్షాల వల్ల కూడా రబీ విస్తీర్ణం పెరగడానికి అవకాశం ఉంది. సాధారణంగా నవంబరులో రైతాంగం రబీ పంటకు నారు పోసుకుంటారు. ప్రధాన పంటతో పాటు నారుమడిలో కూడా కలుపు నివారణ చాలా ముఖ్యం.

నారుమడిలో బ్యూటాక్లోర్ 50 మి.లీ. లేదా ప్రెటిలాక్లోర్+సేఫనర్ 25 మి.లీ. ఏదైనా ఒక దాన్ని ఎకరాకు సరిపడా నారుమడికి 5 లీటర్ల నీటిలో కలిపి విత్తిన 8-10 రోజులకు పిచికారి చేసుకోవాలి. లేదా బిస్‌పైరిబాక్ సోడియం అనే కలుపు మందును 0.5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి విత్తిన 8-10 రోజులకు పిచికారి చేసుకోవాలి.

నారుమడిలో ఊద, ఒడిపి వంటి గడ్డిజాతి కలుపు ఉన్నట్లయితే విత్తిన 15-20 రోజులకు సైహలోపాప్-పి బ్యూటైల్ అనే కలుపు మందును 1.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

- కలుపు మందులను వేరుగా నిల్వ చేసుకోవాలి. లేదా రైతు పొరపాటున పురుగు మందుకు బదులు కలుపు మందు పిచికారి చేయడం జరిగి పంట నష్టపోయే అవకాశం ఉంటుంది.
- విత్తిన వెంటనే వాడే కలుపు మందులను వెనుకకు నడుస్తూ పిచికారి చేయాలి.
- విత్తిన వెంటనే వాడే కలుపు మందులను ఫ్లాట్‌ఫాన్ లేదా ఫ్లడ్‌జడ్ నాజిల్‌ను ఉపయోగించి పిచికారి చేయాలి.
- ఏ పంటకు సిఫార్సు చేసిన కలుపు మందులను ఆ పంటలోనే నిర్ధారించిన మోతాదులో మాత్రమే వాడాలి.
- కలుపు మందులు పిచికారి చేసేటప్పుడు చుట్ట కాల్చడం, నీరు తాగడం, తినడం వంటి పనులు చేయకూడదు.
- ఒక ఎకరాకు 200 లీటర్ల మందు నీరు వాడాలి.

పై మెళకువలు పాటించడం ద్వారా రబీ పంటలో పైరు సున్నిత దశల్లో కలుపును నివారించి అధిక దిగుబడులు సాధించడానికి అవకాశం ఉంది. ❑

నియోజిన్ వారి అద్భుత ఉత్పాదనలు

www.saiprintspackss.com | 9246362450

Neogene Agri Inputs Pvt. Ltd.

Plot No.: 96, 97 4th Floor, Lavanya Arcade, Quthbullapur Road, Suchitra Circle,
Secunderabad-500067, E-mail: neogeneagriinputspltd@gmail.com
Customer Care No.: 040-65262551, 40030127

వివరాలకు సంప్రదించండి

రిషి ట్రాక్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్

మార్కాపురం, ప్రకాశం జిల్లా. 08596-226899 సెల్: 9000551367

www.saiprintspackss.com | 9246362450

మిరపలో వైరస్ తెగుళ్ళ నివారణ తెల్పండి?

కె. వీరబాబు, జీల్ల చెరువు (గ్రామం)
కుసుమంచి (మం), ఖమ్మం (జిల్లా)
ఫోన్ : 9110513712

మిరపలో వైరస్ తెగుళ్ళు చాలా సాధారణం. ఈ వైరస్ తెగుళ్ళ వల్ల అపారమైన నష్టం వాటిల్లుతుంది. ఒకసారి వైరస్ సోకిన మొక్క తిరిగి కోలుకోవడం కష్టం. వైరస్ తెగుళ్ళకు మందులు లేవు. నివారించడమో లేక వ్యాప్తిని అరికట్టడమో చేయడానికి ప్రయత్నించాలి. మిరప పంటలో వైరస్ తెగుళ్ళు, రసంపీల్చు పురుగులైన తెల్ల దోమ, తామర పురుగులు, ఎర్రనల్లి వల్ల వ్యాప్తిచెందుతాయి. వాటిని అరికట్టి మొక్కలకు కావలసిన పోషక పదార్థాలు అందించడం ద్వారా ఈ వ్యాధిని నివారించడం లేదా వ్యాప్తిని అరికట్టడం చేయవచ్చు. దీని వ్యాప్తి నివారణకు **నోవా వారి పార్కర్** 1 గ్రా.+1 గ్రా.+ 2.5 మి.లీ. లీటరు నీటికి మరియు **నోవా న్యూట్రిబూస్ట్** 2.5 మి.లీ. / లీటరు నీటికి లేదా **వి-స్టాప్** 4 గ్రా. / లీటరు నీటికి దీనితోపాటు **నోవా బోరాన్** 2.5 గ్రా. / లీటరు నీటికి కలిపి పిచికారి చేసినట్లయితే ఈ తెగులు వ్యాప్తి చెందకుండా నివారించవచ్చు.

వరిలో సుడిదోమ నివారణ తెల్పండి?

ఏడుకొండలు, ఐ.టి వరం (గ్రామం)
పుల్లల చెరువు (మం), ప్రకాశం (జిల్లా)
ఫోన్ : 9705809133

సుడిదోమ పైరు చిరుపొట్ట దశలో ఉన్నప్పుడు ఎక్కువగా ఆశిస్తుంది. సెప్టెంబరు-నవంబరు వరకు ఉధృతి ఎక్కువగా ఉంటుంది. సుడిదోమ దుబ్బుల అడుగు భాగాన చేరి రసంపీల్చడం వల్ల మొదట ఆకుల కొనలు ఎర్రబడి తరువాత పసుపు వర్ణానికి మారతాయి. సుడిదోమ ఉధృతి ఎక్కువైన కొద్దీ పైరు నుడులు నుడులుగా వలయాకారంలో ఎండిపోతుంది. దీనివల్ల పంట దిగుబడి బాగా తగ్గుతుంది. కాబట్టి సుడిదోమ నివారణకు **నోవా అగ్రిటెక్ వారి నోవో పవర్** 250 మి.లీ. / ఎకరానికి కలిపి పిచికారి చేసినట్లయితే సుడిదోమను నివారించవచ్చు.

ఉల్లిగడ్డ పంట వేసి 30 రోజులవుతుంది. పెరుగుదల సరిగా లేదు ఏం వేసుకోవాలి ?

సుధాకర్, కొత్తపల్లి (గ్రామం)
గంగవరం (మం), చిత్తూరు (జిల్లా),
ఫోన్ : 9703075078

పంట వేసిన 30 రోజుల్లోపు పెరుగుదల అనేది చాలా ముఖ్యం. పంట బాగా ఎదగాలంటే మొక్కకు కావలసిన పోషకాలన్నీ సరైన సమయంలో అందేలా చేయాలి. అందువల్ల **నోవా అగ్రిటెక్ వారి ఓం-కె** అనే సేంద్రియ ఎరువు ఎకరానికి 25 కిలోలు లేదా **మైక్రో పవర్** 5-10 కిలోలు కాంప్లెక్సు ఎరువులతో కలిపి వేసుకున్నట్లయితే మొక్కకు కావలసిన పోషకాలు సకాలంలో అందేలా చేసి ఆరోగ్యకరమైన మొక్క పెరుగుదలకు మరియు గడ్డ ఊరడానికి తోడ్పడి దిగుబడిని పెంచుతుంది.

మొక్కజొన్నలో కాండం తొలుచు పురుగు నివారణ తెల్పండి?

కె. వెంకటరావు, అశ్వరావు పేట (గ్రామం) & (మం),
కొత్తగూడెం (జిల్లా)
ఫోన్ : 9490631004

ఇవి రెండు రకాలు. మచ్చలు లేక చారల కాండం తొలిచే పురుగు ఎక్కువ ఖరీఫ్ పైరును ఆశిస్తుంది. గులాబి రంగు కాండం తొలుచు పురుగు ఎక్కువగా రబీ మొక్కజొన్నను ఆశిస్తుంది. ఇది పైరు మొలకెత్తిన 10-20 రోజులకు ఆశిస్తాయి. పిల్ల పురుగులు మొదట ఆకులపైన పత్ర హరితాన్ని గోకి తింటాయి. తరువాత ముడుచుకొని ఉన్న ఆకు ద్వారా కాండంలోపలికి చేరతాయి. ఈ ఆకులు విచ్చుకున్న తరువాత గుండుసూది మాదిరి రంధ్రాలు లేదా పొడవాటి చిల్లులు ఆకులపై వరుస క్రమంలో కనిపిస్తాయి. లార్వాలు ఎదిగే అంకురాన్ని తినడం వల్ల మొవ్వు చనిపోయి, ఎండిపోతుంది. దీన్నే "డెడ్ హార్ట్" అంటారు. కాండం లోపల గుండ్రని లేదా S ఆకారంలో సొరంగాలను ఏర్పరుస్తుంది. ఇవి పూతను మరియు కంకిని ఆశించడం వల్ల దిగుబడి తగ్గిపోతుంది. కాండం తొలుచు పురుగు నివారణకు **నోవా వారి టెర్మినేటర్** ఎకరానికి 250 మి.లీ. లేదా **కాన్ఫిడ్లస్** ఎకరానికి 100 మి.లీ. పిచికారి చేసుకోవాలి.

టమాటాలో ఆకుమచ్చ తెగులు నివారణ తెల్పండి?

ఆంజనేయ రెడ్డి, రోనూర్ (గ్రామం)
శ్రీనివాసపురా (మం), కర్నాటక (జిల్లా)
ఫోన్ : 9844332970

ఈ తెగులు ఎక్కువగా ఈదురు గాలులతో కూడిన వర్షాలు, గాలిలో ఎక్కువ తేమ ఉష్ణోగ్రత తక్కువగా ఉండడం వల్ల వ్యాపిస్తుంది. సెప్టెంబరు నుండి ఈ వ్యాధి కనబడుతుంది. అండాకారపు పెద్ద పెద్ద మచ్చలు ఆకులపై అక్కడక్కడా కనబడతాయి. మచ్చలు గోధుమ రంగులో / ముదురు గోధుమ రంగులో ఉండి మచ్చ చుట్టూ వలయం ఉంటుంది. దీని నివారణకు **నోవా అగ్రిటెక్ వారి కాండ్రియా** 250 మి.లీ. ఎకరానికి దీనితోపాటు **నోవా న్యూట్రి బూస్ట్** 2.50 మి.లీ. / ఎకరానికి కలిపి పిచికారి చేసినట్లయితే ఈ తెగులును నివారించవచ్చు.

బత్తాయి తోటలో మంగు నివారణ తెల్పండి?

ఉపేందర్ , వల్లలా (గ్రామం)
శాలిగౌరారం (మం), నల్గొండ (జిల్లా)
ఫోన్ : 8897219945

బత్తాయి, నిమ్మలను రెండు రకాల నల్లులు ఆశించి నష్టాన్ని కలిగిస్తాయి. ఇవి ఆకుపచ్చ నల్లి, మంగునల్లి యొక్క ఆకుల నుండి కాయల ఉండి రసాన్ని పీల్చడం వల్ల తెల్లని చిన్న, చిన్న మచ్చలు ఏర్పడి కాయ పరిమాణం తగ్గిపోతుంది. మంగునల్లి కాయలను ఆశించి రసంపీల్చడం వల్ల ముదురు గోధుమ రంగు మచ్చలు ఏర్పడి మంగు కాయలు తయారవుతాయి. దీని నివారణకు **నోవా వారి ఎన్-జీటా** 250 మి.లీ. లేదా **స్నైపర్** 2.5 మి.లీ. లీటరు నీటికి కాయ బఠాణి గింజ పరిమాణంలో ఒకసారి గోళీకాయ దశలో ఉన్నప్పుడు రెండవసారి ఆ తరువాత నెలరోజుల వ్యవధిలో మందును మార్చి, మార్చి పిచికారి చేసి సమర్థవంతంగా నివారించవచ్చు.

మిరపలో పండాకు తెగులు సమస్యని ఎలా తగ్గించవచ్చు? పరిష్కారం తెల్పండి?

నాగలక్ష్మణ్, తిమ్మా పురం (గ్రామం)
గుంతకల్ (మం), అనంతపురం (జిల్లా)
ఫోన్ : 8008049781

మిరపలో పండాకు సమస్య బూడిదరోగం వల్ల వస్తుంది. ఈ సమస్య వచ్చినప్పుడు ఆకులపై భాగం ఆకుపచ్చ రంగు కోల్పోతుంది. ఆకు కింది భాగంలో తెల్లటి బూడిద లాంటి మచ్చలు ఏర్పడతాయి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉంటే బూడిద మచ్చలు పూత మరియు కాయలపై కనబడతాయి. దీని నివారణకు **నోవా అగ్రిసైన్సెస్ వారి ఎన్‌సేఫ్** 300 గ్రా. / ఎకరానికి లేదా **నోవా అగ్రిటెక్ వారి కాండ్రియా** 250 మి.లీ. / ఎకరాకు పిచికారి చేసి మిరపలో పండాకు తెగులును సమర్థవంతంగా నివారించవచ్చు.

అగ్రిక్లినిక్ SM
సమగ్ర వ్యవసాయ మాసపత్రిక

చందా వివరములు
విడి ప్రతి రూ. 30/-

సంవత్సర చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 360/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 300/-
3 సంవత్సరముల చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 1,000/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 850/-
జీవిత చందా :	
సంస్థలు, కంపెనీలు	రూ. 5,000/-
రైతులు, శాస్త్రవేత్తలు, విద్యార్థులు	రూ. 3,500/-

చదవండి! చదివించండి!! నేడే చందాదారులు కండి.

డిడి/చెక్‌లు అగ్రిక్లినిక్, హైదరాబాద్ పేరుమీద ఈ క్రింది చిరునామాకు పంపగలరు.

అగ్రిక్లినిక్ సమగ్ర వ్యవసాయ మాసపత్రిక
ప్లాట్ నెం. 5, M.J.R. రెసిడెన్సి, విఠల్‌నగర్, చిన్నతోకట్ట,
న్యూ బోయినపల్లి, సికింద్రాబాద్ - 500 011.
Phone : 040-40206238, Fax : 040-27957081
Email : agriclinic.org@gmail.com

Toll Free No. 1800-102-4707

Supreme®

People who know plastics best

TOTAL PIPING SOLUTION

Download the App
Supreme Pipes

ANDROID APP ON Google play | Available on the App Store

uPVC Pressure Piping System

MCGM APPROVED | IS 15801:2008 | CM/L 7989319

Salient Features

- Odourless & hygienic
- High corrosion & chemical resistance
- Smooth bore
- Self-extinguishing
- Maintenance free
- Designed to last for ages
- Most cost effective

HDPE Pipes

Salient Features

- High impact resistance
- Abrasion resistance
- Excellent flow characteristics & weld ability
- Excellent chemical & UV resistance
- Resistance to low temperature
- Easy & fast installation
- Long service life

Varsha Sprinkler

Salient Features

- Portable, light weight & easy to handle
- High chemical & corrosion & UV resistance
- Suitable for using liquid fertilisers & pesticides (chemically inert)
- Easy & Quick installation
- Tough, flexible & long lasting
- Lesser transport & labour cost
- Cost effective

Pipes For Bore well Application

Salient Features

- Excellent corrosion resistance
- Light weight
- Quick & convenient installation
- Excellent strength & stiffness
- Non toxic
- Non conductive
- Maintenance free
- Designed to last for ages

Casing Pipes, SDR Casing Pipes, Ribbed Screen Casing Pipes For Tube Well, Screen/Slotted Pipes, Column Pipes For Submersible Pumps, PE Column Pipes



Lifeline® C-PVC Hot and Cold Water System | SILTANK® Overhead Water Tanks and Loft Tanks | AQUAKRAFT™ Bath Fittings | Amrutam Underground Water Tanks | Nu-Drain™ Underground Drainage and Sewer System | SAFEGARD® Septic Tanks

91 - 22 - 4043 0000 | pvc-pipes@supreme.co.in | www.supreme.co.in

పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలు

డా॥ జి. రమేష్, శాస్త్రవేత్త, డా॥ సి.హెచ్ వర ప్రసాద్ రావు, సీనియర్ శాస్త్రవేత్త,
డా॥ జి.యమ్.వి ప్రసాద్ రావు, ప్రోగ్రామ్ కో-ఆర్డినేటర్, డాట్ సెంటర్, దర్శి, ఫోన్ : 9440358336

గత మూడు సంవత్సరాల నుండి మార్కెట్‌లో పొగాకు పంటకు మంచి గిట్టుబాటు ధర లేక రైతులు చాలా నష్టపోతున్నారు. దీనివల్ల చాలా మంది రైతులు పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించారు. చాలా మంది రైతులకు పొగాకు పంట మీద వచ్చినంత నికర లాభం మరి ఏ పంటలోనూ రాదని ఆ నాటి రైతులు ఘంటాపథంగా చెప్పేవారు. కానీ నేడు పొగాకు పంటపై రైతులకు ఆశించిన మేర లాభాలు రాకపోవడంతో క్రమ క్రమంగా పొగాకు సాగు తగ్గుతూ వస్తుంది. నేడు వ్యవసాయం లాభదాయకంగా మార్చాలనే తలంపుతో రైతులు పొగాకు బోర్డు సంస్థల సైతం ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలని రైతులకు సూచిస్తున్నారు.

నేడు పొగాకు మార్కెట్‌లో ఆశించిన లాభాలు రాకపోవడంతో రైతులు నష్టపోతున్నారు. ప్రత్యామ్నాయ పంటల ద్వారా రైతులకు ఆదాయం సమకూరుతుందనే తలంపుతో పొగాకు పంటకు బదులుగా అధిక ఆదాయం వచ్చే పంటల సాగు చేయాలని పొగాకు బోర్డు రైతులకు శిక్షణా కార్యక్రమాల సైతం చేపట్టి రైతు పండించిన పంట తక్షణమే మార్కెట్‌లో అమ్ముకునే విధంగా ఉండేటట్లుగా ప్రకాశం జిల్లాలో పొగాకు రైతులు నల్ల నేలలు, వర్షాధార నేలలు మరియు ఎర్రనేలల్లో సాగు చేస్తున్న పొగాకు పంటలను పరిశీలించిన పిదప ప్రత్యామ్నాయ పంటలు అవసరమని గుర్తించి ఈ కింది సిఫార్సులను చేయడమైనది...

వాతావరణ పరిస్థితి	సిఫార్సు చేసిన పంటలు
నల్ల నేలలు వర్షాధారం కింద	శనగ, మినుము, మొక్కజొన్న, కంది, మిరప, పత్తి, ధనియాలు, జొన్న, ఆముదం
ఎర్ర నేలలు వర్షాధారం కింద	మినుము, బొబ్బర్లు, కంది, జొన్న, వేరుశనగ, ఆముదం, పొద్దుతిరుగుడు, తీపి మొక్కజొన్న

మినుము :

మినుము పంటను కూడా పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటగా చెప్పవచ్చు. ఎందుకంటే ఇప్పటి రకాలు ఎకరానికి 8-10 క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది. అంతేకాకుండా మినుములో వచ్చే పల్లాకు తెగులు తట్టుకునే రకాలు ఉన్నాయి. అందువల్ల మినుము కూడా పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటగా చెప్పవచ్చు.

రకాలు :

మినుములో ప్రధాన సమస్య పల్లాకు తెగులు, ఈ తెగులుకు రైతులు భయపడి మినుము పండించకుండా మానుకున్నారు. కానీ ఈ మధ్యకాలంలో మినుము పల్లాకు తెగులు తట్టుకునే రకాలైన జి.బి.జి-1 (80-85 రోజులు), టి.బి.జి-104 (80 రోజులు) ఈ రెండు రకాలు గింజ పాలిష్‌గా ఉంటుంది. నల్లరేగడి నేలలు ఎకరాకు 8-10 క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది.

విత్తన శుద్ధి :

విత్తనం విత్తే ముందు తప్పకుండా విత్తనశుద్ధి చేయాలి. విత్తనశుద్ధి కోసం ఒక కిలో విత్తనానికి 5 మి.లీ. ఇమిడాక్లోప్రిడ్ (లేదా) 5 మి.లీ. థయోమిథాక్సామ్ కలిపి విత్తనశుద్ధి చేసినట్లయితే సుమారు 15-20 రోజుల వరకు రసం పీల్చే పురుగుల బారి నుండి పంటను రక్షించుకోవచ్చు.

నేలలు :

తేమను నిలుపుకోగలిగి మురుగునీరు పోయే వసతి గల భూములు అనువైనవి.

ఎరువులు :

ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 125 కిలోల సింగిల్‌సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను వాడాల్సి ఉంటుంది. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వేయడం వల్ల పంటకు అదనంగా గంధకం కూడా లభ్యమవుతుంది. మంచి నాణ్యమైన దిగుబడి వస్తుంది.

కలుపు యాజమాన్యం :

పెండిమిథాలిన్ 30 శాతం ద్రావకం ఎకరాకు 1-1.5 లీ. 2 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే గాని మరుసటి రోజుగాని పిచికారి చేయాలి. విత్తిన 20-25 రోజులకు గడ్డిజాతి మొక్కల నివారణకు ఫినాక్స్‌ప్రొప్ ఇథైల్ 250 మి.లీ. లేదా క్విజలోపాఫ్ ఇథైల్ 5 శాతం 400 మి.లీ. 200 లీటర్ల నీటిలో ఎకరానికి పిచికారి చేయాలి. గడ్డి మరియు వెడల్పాకు కలుపు ఉన్నప్పుడు 200 మి.లీ. ఇమజితాఫిర్ 5 శాతంను 200 లీటర్ల నీటికి కలిపి 20-25 రోజుల్లోపు పొలంలో తేమ ఉన్నప్పుడు కలుపు 2-4 ఆకుల దశలో పిచికారి చేయాలి.

సస్యరక్షణ :

పురుగులు :



మినుములో రసంపీల్చే పురుగులైన తామర పురుగులు, పచ్చ దోమ, తెల్ల దోమ, పేనుబంక మరియు కాండం ఈగ మొదలగునవి మినుము పంట మొదట 30 రోజుల్లో ఆశించిన పంట దిగుబడి తగ్గుతుంది. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. లేదా ఎసిఫేట్ 300 గ్రా. (లేదా) డైమిథోయేట్ 450 మి.లీ ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు, శనగ పచ్చ పురుగు, మారుకా మచ్చల పురుగు నివారణకు క్లోరిపైరిఫాస్ 500 మి.లీ. లేదా నోవాల్యూరాన్ 200 మి.లీ. లేదా ఇమామెక్టిన్ జెంబోయేట్ 80 గ్రా. లేదా థైయోడికార్బ్ 200 గ్రా. లేదా ఫ్లుబెండిమైడ్ 40 మి.లీ. లేదా రైనాక్సిఫిర్ 60 మి.లీ. ఎకరం పొలంలో పిచాకిర చేయాలి.

తెగుళ్ళు :

కొరినోస్పారా ఆకుమచ్చ తెగులు, తుప్పు తెగులు, బూడిద తెగులు నివారణకు 30-35 రోజుల్లో ఒక లీటరు నీటికి 3.0 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ 40-45 రోజుల దశలో 2.5 గ్రా. మాంకోజెబ్ + 1.0 డైనోకాప్, 60-65 రోజుల దశలో రెండవసారి వాడిన మందులు లేదా 1.0 మి.లీ. కిలిక్సిప్ పిచికారి చేయాలి. తెగులు సోకిన చాలా రోజుల తరువాత మందును పిచికారి చేయడం వల్ల లాభముండదు.

మినుములో పల్లాకు తెగుళ్ళ నివారణ :

ఇది జెమిని వైరస్ వల్ల వచ్చే తెగులు. ఈ తెగులు సోకిన మొక్కల ఆకులు, కాయల మీద పసుపు పచ్చ మచ్చలు ఏర్పడతాయి. తొలిదశలో ఆశించినట్లయితే పైరు గిడసబారిపోయి, పూత పూయక ఎండిపోతుంది. ఈ వైరస్ తెల్లదోమ ద్వారా వ్యాప్తిచెందుతుంది.

- పల్లాకు తెగులు తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి. పి.యు-31, టిబిజి-104, ఎల్.బి.జి-787 మరియు టి-9 రకాలను సాగు చేసుకోవాలి.
- ఇమిడాక్లోప్రిడ్ 5 మి.లీ. లేదా థయోమిథాక్సామ్ 5 మి.లీ. కిలో విత్తనానికి కలిపి విత్తన శుద్ధి చేయాలి.
- పైరు చుట్టూ నాలుగు వరుసల జొన్న పైరు విత్తుకోవాలి.
- పొలం గట్ల మీద మరియు రోడ్డు పక్కన వైరస్ ఆశించిన కలుపు మొక్కలను పీకి నాశనం చేయాలి.

- 5 శాతం వేప గింజల కషాయం లేదా వేప నూనె 5 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.
- తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 2.0 మి.లీ. (లేదా) ఎసిఫేట్ 1.5 గ్రా. (లేదా) ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

శనగ :

శనగ పంటకు కూడా ఈ ఏడాది మార్కెట్ రేటు బాగా ఉంది. అందుకే చాలా మంది రైతులు శనగ పండించడానికి మొగ్గు చూపుతున్నారు. కానీ మన జిల్లాలో శనగ పండించే నల్ల రేగడి భూముల్లో పొలమంతా ఖరీఫ్‌లో ఖాళీ ఉంచి రబీలో మాత్రమే శనగ సాగు చేసే విధానం ఉంది. కానీ ఖరీఫ్‌లో ఏదైనా తక్కువ రోజులకు కోతకు వచ్చే పంట సాగు చేసి మరలా పొలంలో రబీలో శనగ పండించినట్లయితే రైతుకు ఎక్కువ లాభం వచ్చే అవకాశం ఉంది.

రకాలు :

మంచి దిగుబడి వచ్చు మరియు ఎండు తెగులు తట్టుకునే రకాలను ఎంపిక చేసుకోవాలి.

దేశవాళీ రకాలు :

జెజి-11, జెజి-130, నంధ్యాల శనగ-1, యన్.బి.జి-1, యన్.బి.జి-47 (మిషన్ కోతకు అనువైన రకం)

కాబూలీ రకాలు :

కె.ఎ.కె-2, వూలేజి-95311, యమ్.ఎన్.కె-1, యన్.బి.ఇ.జి-119

నేలలు :

సారవంతమైన నల్లరేగడి నేలలు అనువైనవి.

విత్తన మోతాదు :

దేశవాళీ రకాలైతే ఎకరానికి 30-35 కిలోల విత్తనం సరిపోతుంది. కాబూలీ రకాలైతే ఎకరానికి 45-50 కిలోల విత్తనం సరిపోతుంది.

విత్తన శుద్ధి :

విత్తనాన్ని విత్తుకునే ముందు ప్రతి కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ లేదా 2.5 గ్రా. కార్బండిజమ్‌తో విత్తనశుద్ధి చేయడం వల్ల విత్తనం ద్వారా మరియు నేల ద్వారా వ్యాపించే రోగాలను చాలా వరకు అరికట్టవచ్చు. కిలో విత్తనానికి 1.5 గ్రా. టెబ్యుకినజోల్ లేదా 1.5 గ్రా. ఎటావాక్స్ పవర్‌ను కూడా విత్తనశుద్ధికి వాడవచ్చు.

విత్తే సమయం :

శనగ పంటలో మంచి దిగుబడులు పొందాలంటే శనగ పంటను అక్టోబరు 15 నుండి నవంబరు 15 వరకు వెదపెట్టుకోవచ్చు. ఆలస్యంగా విత్తనం వెదపెట్టాల్సి వచ్చినపుడు 10-20 శాతం విత్తనం అధికంగా వాడుకోవాలి.

ఎరువులు :

ఎకరానికి 20 కిలోల యూరియా మరియు 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులను వాడాలి. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వేయడం వల్ల పంటకు అధనంగా గంధకం కూడా లభ్యమవుతుంది. దీనివల్ల మంచి నాణ్యమైన దిగుబడి వస్తుంది.

కలుపు యాజమాన్యం :

పెండిమిథాలిన్ 30% ద్రావణం ఎకరాకు 1-1.5 లీ. / 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే గాని, మరుసటి రోజు కానీ పిచికారి చేయాలి.

ధనియాలు :

ధనియాలు కూడా పొగాకు పంటకు మంచి ప్రత్యామ్నాయ పంటగా చెప్పవచ్చు. ఎందుకంటే మార్కెట్‌లో ధనియాలకు మంచి ధర ఉండడమే కారణం.

రకాలు :

ధనియాల్లో మంచి దిగుబడినిచ్చే రకాలైన స్వాతి, సాధన, సింధు వంటి రకాలను ఎంపిక చేసుకున్నట్లయితే మంచి దిగుబడులు సాధించవచ్చు.

నేలలు :

నల్లరేగడి నేలలు, ఎర్రనేలలు మరియు గరప నేలలు

విత్తన మోతాదు :

ఎకరానికి 6-7 కిలోల విత్తనం సరిపోతుంది.

విత్తే సమయం :

ధనియాలను అక్టోబరు 15 నుండి నవంబరు 15 లోపు నేలలోని తేమను బట్టి వెద పెట్టుకోవాలి.

ఎరువులు :

ఎకరానికి 40 కిలోల యూరియా మరియు 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 20 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేయాలి.

రసం పీల్చే పురుగులు :

రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, నల్లి మరియు తామర పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. (లేదా) ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. (లేదా) డైమిథోయేట్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

తెగుళ్ళు :

బూడిద తెగులు నివారణకు ఒక లీటరు నీటికి 1 గ్రా. కార్బండిజమ్ లేదా ఇన్‌డెక్స్ 1 గ్రా. కలిపి పిచికారి చేయాలి.

దిగుబడి :

ఎకరానికి 5-6 క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది.

జొన్న :

నేలలు :

తక్కువ వర్షపాతం కలిగిన ఎర్రనేలలు మరియు నల్లరేగడి నేలలు అనుకూలం.

రకాలు :

హైబ్రీడ్స్ : సి.ఎస్.హెచ్-15, 16, 14, 18

రకాలు : పిబిఎస్-1, నంధ్యాల, జొన్న-1,2,3 మరియు 4 సిఎస్‌వి-216, ఎస్-13, 14

విత్తన మోతాదు :

ఎకరానికి 3-4 కిలోల విత్తనం సరిపోతుంది.

విత్తన శుద్ధి :

ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థైరామ్ మందును కలిపి విత్తన శుద్ధి చేయాలి. నివారణకు ఒక కిలో విత్తనానికి 3 గ్రా. థయోమిథాక్సామ్ మందును కలిపి విత్తనశుద్ధి చేయాలి.

ఎరువులు :

వర్షాధార పంటకు 24-32 కిలోల నత్రజని, 16 కిలోల భాస్వరం మరియు 12 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వాడాలి. నత్రజని ఎరువులను రెండు సమదఫాలుగా విత్తేటప్పుడు మరియు మోకాలు ఎత్తు పైరు దశలో వేయాలి.

కలుపు నివారణ :

కలుపు నివారించేందుకు అట్రాజిన్ 50 శాతం పొడి మందును ఎకరానికి 800 గ్రా. చొప్పున 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే లేదా 2వ రోజు తడినేలపై పిచికారి చేయాలి.

నీటి యాజమాన్యం :

రబీ జొన్నకు పూత మరియు గింజ పాలుపోసుకునే సమయంలో నీటి అవసరం ఉంటుంది. ఆ సమయంలో నీరు ఉన్న చోట జొన్నకు తడి ఇచ్చినట్లయితే మంచి దిగుబడులు పొందవచ్చు.

సస్యరక్షణ :

మొవ్వు తొలుచు ఈగ :

ఈ ఈగ ఆశించినట్లయితే మొవ్వు సులువుగా వచ్చి కుళ్ళిపోయిన వాసన కలిగి ఉంటుంది. తరువాత మొవ్వు ఎండిపోయి చనిపోతుంది. దీని నివారణకు కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలను 1 మీటరు సాలుకు 2 గ్రా. చొప్పున విత్తేటప్పుడు వేయాలి. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లేదా ల్యాంబ్డా సైహలోత్రిన్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాండం తొలుచు పురుగు :

కార్బోఫ్యూరాన్ గుళికలను ఎకరానికి 4 కిలోలు మొక్క కాండపు సుడుల్లో పంట విత్తిన 30-35 రోజుల్లో వేయాలి.

రాగి :

నేలలు :

రాగి పంటను తేలిక మరియు బరువు నేలల్లో పండించుకోవచ్చు.

రకాలు :

వకుళ, హిమ, శ్రీచైతన్య, భారతి, చంపావతి, మారుతి మొదలగు రకాలు అనువైనవి.

విత్తనం :

రాగి విత్తనం ఎకరానికి 3-4 కిలోలు వెదజల్లే పద్ధతి సరిపోతుంది.

విత్తన శుద్ధి :

ఒక కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండిజమ్ లేదా 3 గ్రా. మాంకోజెబ్‌తో కలిపి విత్తనశుద్ధి చేయాలి.

ఎరువులు :

ఎకరానికి 4 టన్నుల పశువుల ఎరువు వేసి ఆఖరి దుక్కిలో కలియదున్నాలి. ఎకరాకు 12 కిలోల నత్రజని, 12 కిలోల భాస్వరం మరియు 8 కిలోల పొటాష్ ఎరువులను ఆఖరి దుక్కిలో వేయాలి. నాటిన 30 రోజులకు మరో 12 కిలోల నత్రజని పై పాటుగా వేయాలి.

సస్యరక్షణ :

శనగ పచ్చ పురుగు :

ఇది రాగి పంటను కంకి దశలో ఆశించి పూత, గింజలు తిని నష్టపరుస్తుంది. పురుగులను, కంకులను దులిపి లేదా చేతితో ఏరివేయాలి. ఒక లీటరు నీటికి 3 గ్రా. కార్బరిల్ 50 శాతం పొడి మందును కలిపి పిచికారి చేయాలి.

అగ్గి తెగులు :

ఎదిగిన మొక్కల ఆకులు, కణుపులు, వెన్నులపైన దాదాపు కండె ఆకారంలో మచ్చలు ఏర్పడతాయి. ఈ మచ్చల చుట్టూ ఎరుపు, గోధుమ రంగు అంచులు కలిగి ఉంటాయి. దీనివల్ల దిగుబడులు తగ్గిపోతాయి. దీని నివారణకు కార్బండిజమ్ 1 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

దిగుబడి :

ఎకరానికి 10-15 క్వింటాళ్ళ దిగుబడి వస్తుంది.

మొక్కజొన్న :

రకాలు :

సంకర రకాలు :

డి.హెచ్.యమ్-117, డి.హెచ్.యమ్-10, డి.హెచ్.యమ్ -105, డి.హెచ్.యమ్-119 మరియు ప్రైవేటు హైబ్రీడ్స్

తీపి మొక్కజొన్న :

మాధురి, ప్రియ

నేలలు :

సారవంతమైన మరియు నీరు ఇంకే నల్లరేగడి నేలలు మరియు ఎర్రనేలలు మొక్కజొన్నకు అనుకూలమైన నేలలు

విత్తనం :

ఎకరానికి 8 కిలోల విత్తనం అవసరం

విత్తే పద్ధతి :

మొదట బోదె నాగలితో బోదెలు చేసుకోవాలి. తరువాత విత్తనాన్ని బోదెకుపై నుండి 1/3 వంతు ఎత్తులో విత్తినట్లయితే నీటిపారుదల సులభంగా ఉండడమే కాక, వర్షపాతం ఎక్కువైనప్పుడు నీరు బయటకు తీయడానికి కూడా వీలవుతుంది. మొలకెత్తిన 10 రోజుల తరువాత ఒత్తుగా మొలిచిన చోట ఒక్కొక్క మొక్క మాత్రమే ఉంచి అదనంగా ఉన్న మొక్కలు తీసివేయాలి.

విత్తే సమయం :

మొక్కజొన్నను అక్టోబరు 15 నుండి నవంబరు 15 వరకు విత్తుకోవాలి.

ఎరువులు :

ఎకరానికి 96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం మరియు 32 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేయాలి. 1/3వ వంతు నత్రజని విత్తే సమయంలోనూ, 1/3వ వంతు 30-35 రోజుల మధ్య మిగిలిన 1/3వ వంతు 50-55 రోజుల మధ్య వేయాలి. మొత్తం భాస్వరం ఎరువును విత్తే సమయంలో సగం పొటాష్ ఎరువును విత్తే సమయంలో మిగతా పొటాష్ ఎరువును పూత దశలో వేసుకోవాలి.

కలుపు యాజమాన్యం :

పంట విత్తిన తరువాత 2-3 రోజుల్లోపు అట్రజిన్ అనే కలుపు మందును తేలిక నేలలో ఎకరాకు 800 గ్రా., బరువు నేలలో అయితే ఎకరాకు 1200 గ్రా. 200 లీటర్ల నీటిలో కలిపి విత్తిన వెంటనే నేలపై తగినంత తేమ ఉన్నప్పుడు పిచికారి చేయాలి. విత్తిన నెల రోజులకు వెడల్పాటి కలుపు మొక్కలు గమనిస్తే 2, 4-డి సోడియం సాల్ట్ ఎకరాకు 500 గ్రా. 250 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేయాలి.

సస్యరక్షణ :

కాండం తొలుచు పురుగు :

ఈ పురుగు పైరు మొలకెత్తిన 10-20 రోజులకు ఆశిస్తుంది. పిల్ల పురుగులు మొదట ఆకులపైన పత్రహరితాన్ని గోకి తింటాయి. తరువాత ముడుచుకున్న ఆకుల ద్వారా కాండం లోపలికి చేరతాయి.

దీని నివారణకు

- పొలంలో కలుపు మొక్కలు లేకుండా శుభ్రం చేయాలి.
- పురుగు ఆశించిన మొక్కలను పీకి నాశనం చేయాలి.
- పొలం చుట్టూ 3-4 వరుసల్లో జొన్నను ఎరపంటగా వేసి 45 రోజుల తరువాత తీసివేయాలి.
- మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. లేదా క్లోరాంట్రినిలిప్రోల్ 60 మి.లీ. ఒక ఎకరానికి పంట 10-15 రోజుల దశలో పిచికారి చేయాలి.
- ఉధృతి ఎక్కువగా ఉంటే కార్బోఫ్యూరాన్ 3 జి గుళికలు ఎకరాకు 3 కిలోల చొప్పున పైరు మొలకెత్తిన 25-30 రోజులకు ఆకుల సుడుల్లో వేయాలి.

వేరు శనగ :

నేలలు :

వేరుశనగ పంటకు ఇసుకతో కూడిన గరప నేలలు, ఎర్రనేలలు అనుకూలమైనవి.

రకాలు :

వేరుశనగలో మంచి దిగుబడినిచ్చే రకాలైన కె-5, ధరణి, టిఎజి-24, హరితాంధ్ర, కె-9 మొదలైన రకాలను ఎంపిక చేసుకున్నట్లయితే వేరుశనగలో మంచి దిగుబడులు సాధించవచ్చు.

విత్తనం :

ఎకరానికి 70-80 కిలోల విత్తనం ఎంపిక చేసుకొని విత్తే ముందు తప్పకుండా విత్తనశుద్ధి చేయాలి. విత్తనశుద్ధి కోసం రాక్సిల్ ఒక గ్రాము మందు ను ఒక కిలో విత్తనానికి పట్టించి విత్తుకున్నట్లయితే ఎకరానికి సిఫార్సు చేసిన మొక్కల సంఖ్య ఉండి దిగుబడి బాగా పెరుగుతుంది.

ఎరువుల యాజమాన్యం :

ఎకరానికి 30 కిలోల యూరియా, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ మరియు 35 కిలోల పొటాష్ ఎరువులను వేరుశనగ పైరుకు వాడవలసి ఉంటుంది. భాస్వరం ఎరువును సింగిల్ సూపర్‌ఫాస్ఫేట్ పూరంలో వాడినప్పుడు అదనంగా 10 శాతం దిగుబడి పెరిగే అవకాశం ఉంది. వేరుశనగలో కాయ పరిమాణం బాగా పెరగాలంటే వేరుశనగ పైరుపూత దశలో ఎకరానికి 200 కిలోల జిప్సం తప్పని సరిగా వాడుకోవాలి.

కలుపు యాజమాన్యం :

మొక్క మొలకెత్తక ముందే నశింపచేయగల కలుపు మందులైన అలాక్లోర్ ఎకరాకు 1 లీటరు లేదా పెండిమిథాలిన్ ఎకరాకు 1.5 లీటరు చొప్పున విత్తనం విత్తిన వెంటనే లేదా 2-3 రోజుల లోపు నేలపై పిచికారి చేయాలి. విత్తిన 45 రోజుల్లోపు ఎలాంటి కలుపు లేకుండా చూడాలి. 45 రోజుల తరువాత ఏ విధమైన అంతరకృషి చేయరాదు. లేనిచో ఊడల దెబ్బతిని దిగుబడి తగ్గుతుంది. విత్తనం విత్తిన 20-25 రోజుల మధ్య వేరుశనగలో కలుపు సమస్య ఉంటే ఇమాజితాఫిర్ మందును ఎకరానికి 200 మి.లీ. పిచికారి చేయాలి.

సస్యరక్షణ :

రసం పీల్చేపురుగులు :

రసంపీల్చే పురుగులైన తామర పురుగులు, పేనుబంక, పచ్చదోమ మొదలగునవి పంటలపై ఆశించి రసం పీల్చడం ద్వారా మొక్కలు గిడసబారిపోతాయి. దీని నివారణకు మోనోక్రోటోఫాస్ 320 మి.లీ. లేదా ఎసిఫేట్ 300 గ్రా. లేదా ఎసిటాప్రిడ్ 40 గ్రా. ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

ఆకుముడత :

నివారణకు క్లోరిపైరిఫాస్ 400 మి.లీ. లేదా థయోడికార్బ్ 300 గ్రా. ఎకరానికి 200 లీ. ద్రావణం పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు :

5 శాతం వేపగింజల కషాయం పిచికారి చేయాలి. నొవాల్యురాన్ 200 మి.లీ. లేదా రైనాక్సిఫిర్ 20 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

తెగుళ్ళు :

ఆకుమచ్చ తెగులు :

ఆకుమచ్చ తెగులు నివారణకు మాంకోజెబ్ 400 గ్రా. లేదా హెక్సాకొనజోల్ 400 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

కాండం కుళ్లు తెగులు :

కాండం కుళ్లు తెగుళ్ళ నివారణకు హెక్సాకొనజోల్ 400 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

మిరప :

ఎక్కడైతే నీటి తడుల ఇవ్వడానికి అవకాశం ఉందో అక్కడ మిరప పంటను పొగాకు పంటకు మంచి ప్రత్యామ్నాయంగా చెప్పుకోవచ్చు.

రకాలు :

మార్కెట్‌లో మిరపలో చాలా రకాలు హైబ్రీడ్స్ అందుబాటులో ఉన్నాయి. మరి మనం పచ్చిమిరప కోసమా లేదా ఎండు మిరప కోసమా అనేది నిర్ణయం తీసుకొని రకాలను ఎంపిక చేసుకోవాల్సి ఉంటుంది.

నేలలు :

మిరప పండించడానికి నల్లరేగడి నేలలు, ఇసుకతో కూడిన ఒండ్రునేలలు, గరప నేలలు అనుకూలం.

విత్తన మోతాదు :

నారు పెంచుటకు 650 గ్రా. ఒక సెంటుకు, వెద పెట్టు పద్ధతికి 2.5 కిలోలు / ఎకరానికి

విత్తన శుద్ధి :

రసం పీల్చే పురుగులకు ఒక కిలో విత్తనానికి 3 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ మరియు ఎండుతెగుళ్ళకు 3 గ్రా. మాంకోజెబ్‌తో విత్తనశుద్ధి చేయాలి.

విత్తే సమయం :

40 రోజుల వయసు ఉన్న నారును ఎంపిక చేసుకొని ఆగష్టు–సెప్టెంబరులో వర్షాలు కురిసిన వెంటనే నాటుకోవాలి.

విత్తే పద్ధతి :

రకాలైతే – 75 సెం.మీ. × 30 సెం.మీ., సంకర రకాలైతే – 75 సెం.మీ. × 60 సెం.మీ.

ఎరువుల యాజమాన్యం :

ఎకరానికి 120 కిలోల నత్రజని, 48 కిలోల భాస్వరం మరియు 48 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వాడుకోవాలి.

కలుపు యాజమాన్యం :

మిరప మొక్కలు నాటడానికి 2–3 రోజుల ముందే పెండిమిథాలిన్ ఎకరానికి 1.5 లీటరు మందును పిచికారి చేయాలి.

సస్యరక్షణ :

పై ముడత :

స్పైనోసాడ్ 0.25 మి.లీ. / డైఫెంథ్యురాన్ 1.25 గ్రా. / ఫిప్రోనిల్ 2 మి.లీ. / ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

క్రింది ముడత :

డైకోఫాల్ 5 మి.లీ. / క్లోరిఫిన్‌పైర్ 2 మి.లీ. / నీళ్ళ గంధకం 3 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

కాయ తొలుచు పురుగు :

స్పైనెసాడ్ 0.25 మి.లీ. / నొవాల్యురాన్ 1.5 గ్రా. థయోడికార్బ్ 1 గ్రా., ఎసిఫేట్ 1.5 గ్రా. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

పూత పురుగు :

క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / ట్రైజోఫాస్ 2 మి.లీ. ఒక లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి.

వైరస్ తెగులు నివారణ :

- పొలం చుట్టూ జొన్న లేదా సజ్జ పైరులను 2–3 వరుసలు విత్తుకోవాలి.
- తెల్ల దోమ ద్వారా జెమిని వైరస్ వస్తుంది. కాబట్టి పొలంలో పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 10 చొప్పున ఏర్పాటు చేసుకున్నట్లయితే జెమిని వైరస్ తెల్ల దోమ ద్వారా వ్యాప్తి అవుతుంది. కాబట్టి తెల్లదోమను అరికట్టవచ్చు.
- తెల్లదోమ నివారణకు ట్రైజోఫాస్ 400 మి.లీ. లేదా ఒబేరాన్ 200 మి.లీ. ఒక ఎకరానికి పిచికారి చేయాలి.

Max Yield™
Maxyieldseeds

Max Yield Bio Gene (India) Pvt. Ltd.

హాల్‌చల్ బిజి II | సవాల్ బిజి II | ధర్మ-555 బిజి II | ఎం.వై.ఎం.హెచ్. 234 | శ్రీ భవ్య హైబ్రిడ్ మిరప

VEGETABLES	CHILLY	BENDI	WATERMELON	BITTER GUARD	TOMATO	CUCUMBER	DOLICHOS BEANS
	SRIBHAVYA, MAX-9 HARSHA, YOGI VARUN, EVERGREEN	ASHWINI	SOWMYA	SITA	SURABHI SANJANA	YELLOWROUND	VANDANA

Flat No: 410 - Amrutha sai Residency , Above ICICI Bank. Lanco Hills Road,
Manikonda, Hyderabad-500 089, Telangana State., India. Customer care No. 08413 402 412, e-mail : maxyieldseeds@gmail.com

ఉద్యాన పంటల్లో జిగురు అట్టల, బుట్టల ఉపయోగాలు

డా॥ ఎన్. సత్తిబాబు, డా॥ ఇ. చంద్రాయుడు, డా॥ కె. ధనశ్రీ, డా॥ డి. ఉమా మహేశ్వరరావు,
కృషీ విజ్ఞాన కేంద్రం, కొండెంపూడి, విశాఖపట్నం, ఫోన్ : 9010619130

ఉద్యాన పంటల్లో ముఖ్యంగా మిరప, టమాట, వంగ, బెండ మరియు బొప్పాయిలో రసం పీల్చు పురుగులైన తెల్లదోమ, పేనుబంక, దీపపు తామర పురుగులు ఆశించడం వల్ల మిరపలో పైముడత, టమాటా, వంగలో వెర్రి తెగుళ్ళు, బెండలో శంఖు లేదా పల్లాకు తెగులు ముఖ్యంగా బొప్పాయిలో ఆకు ముడత తెగులు ఎక్కువగా వ్యాప్తి చెంది ఈ పంటల సాగులో అధిక నష్టాన్ని కలుగచేస్తాయి. వీటి నివారణకు రైతులు విచక్షణా రహితంగా వివిధ రకాల పురుగు మందులను ఎక్కువ మోతాదులో వాడడం వల్ల పెట్టుబడులు పెరగడమే కాకుండా పర్యావరణ కాలుష్యం పెరగడం కూరగాయలపై పురుగు మందుల యొక్క అవశేషాలు ఎక్కువగా ఉండడం ద్వారా మానవ ఆరోగ్యం చెడిపోతుంది. అంతేకాకుండా పంట ఉత్పత్తిలో రసాయన అవశేషాలు ఉండడం వల్ల ఎగుమతులు నిరాకరించబడుతున్నాయి.

ఈ చీడపీడల నివారణకు మరియు రైతుకు సాగు ఖర్చు తగ్గించే దిశగా సమగ్ర సస్యరక్షణ పద్ధతులతో ఈ జిగురు అట్టలు ఉపయోగించుకోవాలి.

ఆకర్షింపబడే పురుగులు, లాభాలు :

పసుపురంగు అట్టలు	రసం పీల్చే పురుగులైన తెల్లదోమ, పేనుబంక మరియు దీపపు పురుగులు
పంటలు	మిరప, టమాట, వంగ, తీగజాతి కూరగాయలైన బీర, ఆనప, కాకర, దోస, పుచ్చకాయ అలాగే పండ్ల తోటలైన మామిడి, జీడిమామిడి మరియు బొప్పాయి.
నీలి రంగు అట్టలు	తామర పురుగులు
పంటలు	మిరప మరియు ఉల్లి పంటల్లో ఎక్కువగా ఉపయోగించేవి

లాభాలు :

1. ఈ అట్టలు ప్రకాశవంతమైన పసుపు, నీలం రంగులో ఉండి వీటికి రెండు వైపులా పురుగులు ఆకర్షించే జిగురు వ్రాసి ఉండడం వల్ల పురుగులు వీటికి ఆకర్షించబడి వాలినప్పుడు అతుక్కొని తిరిగి ఎగరలేక చనిపోతాయి. తద్వారా వైరస్ తెగుళ్ళు వ్యాప్తి తగ్గించవచ్చు.
2. ఈ జిగురు ఎరల వల్ల ముఖ్యంగా పంటల్లో ఎలాంటి రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువగా ఉందో గమనించి వాటిని అరికట్టడానికి ఎటువంటి చర్యలు చేపట్టాలో తెలుసుకోవచ్చు.
3. ఈ పసుపు మరియు నీలిరంగు అట్టలను నారును పెంచే క్షేత్రంలోను మరియు షేడ్ నెట్‌లో కూడా ఉపయోగించవచ్చు.

4. వీటిని కూరగాయపంటల్లో ఒక అడుగు ఎత్తులో కట్టి వేలాడదీయాలి. మరియు పంట ఎదుగుదలను బట్టి జిగురు ఎరలను మార్చుకోవాలి. అలాగే తోట పంటల్లో కొమ్మలకు లేదా చెట్ల మధ్యన వెలుతురు ఉన్న ప్రదేశంలో కర్రకు కట్టి వేలాడదీయడం ద్వారా వైరస్ తెగుళ్ళు వ్యాప్తికి కారణమైన రసంపీల్చు పురుగుల వ్యాప్తిని తగ్గించవచ్చు.
5. ఈ జిగురు అట్టలు ఎకరానికి 10-12 అట్టలు సరిపోతాయి. వీటి యొక్క ధర ఒక్కొక్కటి రూ. 15/- ఉంటుంది. *

పౌల్ట్రీ రంగంలో స్వదేశీ సాధికారతకు మంగళం

★ ఎన్.జి.ఒల రూపంలో బహుళ జాతి సంస్థల కుట్ర
★ 'కేజ్'ల రద్దు వ్యాజ్యంపై పరిశ్రమ పెద్దల ఆగ్రహం

విదేశీ బహుళ జాతి కంపెనీల నిధులతో నడుస్తున్న కొన్ని స్వచ్ఛంద సంస్థలు, జంతు ప్రేమికుల పేరుతో దేశీయ కోళ్ళ పరిశ్రమ మనుగడను దెబ్బతీస్తున్నాయని అఖిల భారత పౌల్ట్రీ పరిశ్రమ పెద్దలు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. పౌల్ట్రీ ఇండియా-2018 ప్రదర్శన, విజ్ఞాన సదస్సు ప్రారంభానికి ముందు హైదరాబాద్ నగరంలోని ఎన్-కె-ఎమ్ గ్రాండ్ హోటల్‌లో నిర్వహించిన పత్రికా విలేకరుల సమావేశంలో ఇండియన్ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ మాన్యుఫాక్చరర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు హరీష్ గర్వారే తన ప్రారంభ ఉపన్యాసంలో ఈ విషయాన్ని ప్రస్తావించారు. మనదేశంలో అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న కోళ్ళ పరిశ్రమ ఆర్థిక వ్యవస్థ బలోపేతంతో పాటు, పౌష్టికాహార సరఫరా కేంద్రంగా అందిస్తున్న సేవలను ఈ సందర్భంగా పరిశ్రమ పెద్దలు విలేకరులకు వివరించారు.

గణనీయమైన వృద్ధిని సాధించడానికి రైతులతో పాటు, పారిశ్రామిక వేత్తలు పాటుబడుతున్న తీరును వారు వివరించారు. కోళ్ళ ఫారాల ప్రాంగణాలను ఖచ్చితమైన పరిశుభ్రత పద్ధతులతో ఆరోగ్యకరంగా ఉంచుతూ తద్వారా నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించడమే లక్ష్యంగా పరిశ్రమ పురోగమనం సాధ్యపడుతోందని అభిప్రాయం వ్యక్తం చేశారు. కోళ్ళను పెంచే సమయంలో సరైన వెలుతురు, వాటికి పౌష్టికాహారాన్ని అందించడం, ఆటోమేషన్ విధానాల ద్వారా ఫారాల యాజమాన్యాన్ని తామంతట తామే సుశిక్షితులైన రైతులు నిర్వహించి, రోగ నిరోధక యంత్రాంగాన్ని తామే శాస్త్రవేత్తలుగా మారి పరిరక్షించుకోవడం ద్వారా పరిశ్రమ ఇంత బహుళంగా విస్తరిస్తోందని వివరించారు.

ప్రపంచంలో అత్యధికంగా గుడ్లను ఉత్పత్తి చేసే దేశాల్లో మన దేశం తృతీయ స్థానంలో ఉండడం గర్వకారణమని, చైనా, బ్రెజిల్, అమెరికా సంయుక్త రాష్ట్రాల తరువాత 4వ అతిపెద్ద చికిన్ ఉత్పత్తి దేశంగా భారత్ నిలుస్తుందని తెలిపారు. మనదేశంలో ఇప్పుడు ఒక లక్ష కోట్ల రూపాయల మార్కెట్ కలిగిన పరిశ్రమగా నిలబడిందని అంచనా ఉన్నట్లు వెల్లడించారు. దేశపు పౌష్టికాహార భద్రత, ఆహార అవసరాలను తీర్చడంపై దృష్టి కేంద్రీకరించిన అతి ముఖ్యమైన రంగం పౌల్ట్రీ పరిశ్రమేనని అభివర్ణించారు.

భారత్ 2018 సం॥నికి గానూ, బ్రాయిలర్ కోళ్ళ ఉత్పత్తి 7.5 శాతం వృద్ధి శాతాన్ని సాధించి మాంసం ఉత్పత్తి 4.9 మిలియన్ టన్నులకు చేరిందని, యాంత్రీకరణ ద్వారా ప్రాసెస్ చేయబడిన కోడి మాంసం కొరకు 15-20 శాతం డిమాండ్ పెరిగిందని, అదే విధంగా గుడ్ల ఉత్పత్తి 85 బలియన్ టన్నులుగా ఉంటుందని పరిశ్రమ పెద్దలు విడుదల చేసిన సమాచారంలో తెలిపారు. గత సంవత్సరంతో పోలిస్తే వృద్ధి శాతం 5కు పెరిగిందని వెల్లడించారు.

పరిశ్రమ ఎదుర్కొంటున్న పెనుసవాళ్ళు :

ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు గర్వారే పరిశ్రమ ఎదుర్కొంటున్న పెను సవాళ్ళను, ప్రభుత్వ నిర్లిప్తతను ప్రశ్నించారు. కేజ్‌లో కోళ్ళ పెంపకాన్ని నిరసిస్తూ జంతు ప్రేమికులు పేరుతో కోర్టులో వేసిన వ్యాజ్యంపై సుదీర్ఘ వివరణ ఇచ్చారు. విదేశీ బహుళ జాతి సంస్థలకు దారి కల్పించి పటిష్టమైన స్వదేశీ మార్కెట్‌ను, రైతుల ప్రయోజనాలను దెబ్బతీసేందుకు దురుద్దేశంతో వేసిన వ్యాజ్యాన్ని తాము ధైర్యంగా ఎదుర్కొంటున్నామని, స్వచ్ఛంద సంస్థల మాట

విని ప్రభుత్వం దీన్ని నిషేధిస్తే వచ్చే విపరిణామాలు దేశీయ ప్రయోజనాలకు గొడ్డలి పెట్టుగా మారతాయని ఆందోళన వ్యక్తం చేశారు.

2020 నాటికి రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేస్తామని ఒక వైపు ప్రధాన మంత్రి నరేంద్రమోడి ప్రకటన చేసిన సందర్భంలో ఆశయానికి ఈ పరిణామం తూట్లు పొడుస్తుందని తెలిపారు. చిన్న రైతులకు అత్యధికంగా చిక్కులు తెచ్చిపెట్టే ఈ వ్యాజ్యాన్ని ఎదుర్కొనేందుకు పరిశ్రమ అగ్రగణ్యులు కోర్టు వాయిదాల్లో తలమునకలౌతూ, న్యాయం కొరకు ప్రభుత్వ తలుపులు తడుతున్నారని వివరించారు. **కేజస్ పై నిషేధం విధించితే 6.5 మిలియన్ల రైతులు లక్షలాది మంది ఉద్యోగులు ఉపాది కోల్పోయి రోడ్డున పడతారని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా ప్రధాన పౌష్టికాహారంగా దేశ ప్రజల భోజన విస్తరిలో ప్రముఖంగా నిలుస్తున్న కోడి గుడ్లు, మాంసం ధరలు ఆకాశాన్ని అంటి పేదవాడి పౌష్టికాహారంపై పెనుప్రభావం చూపుతుందని గర్వారే వివరించారు.**

కేజస్ నిషేదం వల్ల వంటనూనెల ధరలు పెరిగి, సోయా, పొద్దుతిరుగుడు, ఆముదం, నువ్వులు, పత్తి గింజలు, రైస్ బ్రాన్ సాగు చేసే రైతులకు నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ ఉత్పత్తుల నుండి వంటనూనెలు తయారు చేసిన తరువాత మిగిలిన పిప్పిని డ్రై ఆయిల్ కేక్స్‌గా మార్చడం, వాటిని కోళ్ళ మేతగా వినియోగించడం చేస్తున్నారు. కోళ్ళు వాటిని ఇష్టంగా ఆరగించడం, రుచికరమైన బలవర్థకమైన ఆహారంగా స్వీకరించడం జరుగుతుంది. నూనెల వినియోగం ఖర్చు తగ్గి లాభపడుతున్న రైతులు ఇకపై నష్టపోతారని ప్రభుత్వానికి నివేదించినట్లు గర్వారే వివరించారు.

కోళ్ళ పరిశ్రమను రక్షించేందుకు రోజువారీ భోజనంలో పేదవాడికి గుడ్లు, మాంసం అందుబాటులో ఉంచేందుకు జాతీయ ఆహార భద్రతా పథకంలో, మద్యాహ్న భోజన పథకంలో, అన్ని పౌష్టికాహార పథకాల్లో వీటికి చోటు కలిపించాలని, ఖచ్చితంగా రేషన్‌కార్డుపై ఉచితంగా గుడ్లు , కోడి మాంసం లభించే అంశాన్ని జోడించాలని సమావేశంలో వక్తలు ప్రభుత్వాన్ని కోరారు. కోళ్ళ పరిశ్రమను రక్షించేందుకు తీసుకోవలసిన చర్యల గురించి మాట్లాడుతూ ఈ రంగం ప్రగతికి అవరోధంగా నిలిచిన జిఎస్‌టి ని దానాపై ఉపసంహరించాలని, అనుబంధ పరిశ్రమల ఉత్పత్తుల పైన తొలగించాలని కోరారు. వ్యవసాయ రంగానికి ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఉచిత విద్యుత్ అందిస్తున్నట్లుగానే కోళ్ల రైతులకు కూడా ఈ పథకాన్ని వర్తింప చేయాలని కోరుతూ రైతులకు, పారిశ్రామిక వేత్తలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యధికంగా విద్యుత్ సబ్సిడీలను అందించడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు.

ప్రభుత్వం తమ సమస్యలను సానుకూలంగా పరిశీలించి పరిశ్రమను రక్షించడానికి ముందుకు వస్తుందని, ప్రభుత్వ సహకారంతో నాణ్యమైన కోడిమాంసం, గుడ్లు ఉత్పత్తి చేసి పౌష్టికాహార జాతీయ భద్రతా లక్ష్యాలను నెరవేర్చేందుకు అంకిత భావంతో ముందుకు వెళ్లగలమని అన్నారు. లక్ష్య సాధనలో భారతీయ కోళ్ళ పరిశ్రమ ముందడుగు వేస్తూ తక్కువ ఖర్చుతో ఎక్కువ ఉత్పత్తిని సాధించడానికి కృషి చేస్తూ ఈ రంగంలో పనిచేస్తున్న అందరితో పాటు మహిళలకూ జీవనోపాధితో పాటు, ప్రయోజనాలను కాపాడకలదని చెప్పారు. రైతులు, చిన్న, మధ్య తరహా వ్యాపారవేత్తల మనుగడకు ప్రభుత్వ పరంగా సానుకూలమైన చర్యలు చేపట్టాలని పిలుపునిచ్చారు. విలేకరుల సమావేశంలో పరిశ్రమ పెద్దలు చక్రధర రావు, రామిరెడ్డి, బాలస్వామితో సహా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమ పెద్దలు కూడా పాల్గొన్నారు.

- అగ్రిక్లినిక్ డెస్క్

పౌల్ట్రీ రంగ అగ్రగామిగా త్వరలో భారత్

❖ నోవాటెల్‌లో వెల్లివిరిసిన సాంకేతిక పరిజ్ఞానం ❖ ఆకట్టుకున్న విజ్ఞాన దినోత్సవ వేదిక

వచ్చే దశాబ్ధం లోపల పౌల్ట్రీ రంగంలో భారత్ అగ్రగామిగా నిలుస్తుందని ప్రముఖ శాస్త్రవేత్త డా॥ వెరోనిక్ అక్వేరా తెలిపారు. ప్రస్తుతం గుడ్ల ఉత్పత్తిలో 3వ స్థానంలోనూ, కోడి మాంసం ఉత్పత్తిలో 4వ స్థానంలో ఉన్న భారత్ అతి సమీప కాలంలోనే ఈ రెండు ఉత్పత్తి రంగాల్లో అగ్రస్థానానికి చేరుకొని ప్రపంచంలోనే పౌష్టికాహార రంగానికి నాయకత్వం వహించగలదని ఆమె తెలిపారు. నవంబరు 27న పౌల్ట్రీ ఇండియా-2018 ఉత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన విజ్ఞాన దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ గుడ్లు, మాంసం ఎగుమతులకు సంబంధించి రసాయన అవశేషాల అడ్డంకిని కూడా అధిగమించి భారతదేశం యూరోపియన్ యూనియన్ దేశాలకు పౌల్ట్రీ ఉత్పత్తుల ఎగుమతులను ప్రారంభించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని వెల్లడించారు.

హైదరాబాద్‌లో ప్రతి సంవత్సరం జరిగే అంతర్జాతీయ పౌల్ట్రీ ప్రదర్శన ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుందని, ముఖ్యంగా దక్షిణ ఆసియా దేశాల పౌల్ట్రీ రంగంపై ఇది గొప్ప ప్రభావాన్ని చూపిస్తుందని తన ప్రసంగంలో పేర్కొన్నారు. జీరాఫుడ్ అనే ప్రఖ్యాత సంస్థకు సలహాదారిగా పనిచేస్తున్న వెరోనికా, రష్యా, ఇతర దేశాల్లో పౌల్ట్రీ రంగ అనుభవాలను సోదాహరణంగా వివరించారు.

హైదరాబాద్ నోవాటెల్‌లో రోజంతా జరిగిన మేథోమదన సదస్సులో గోద్రేజ్ టై సన్ ఫుడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగ్ యాదవ్ ఈ సదస్సుకు సంబంధించిన ముఖ్యసందేశాన్నిచ్చారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ వ్యవసాయ వాణిజ్య అభివృద్ధిలో పౌల్ట్రీ రంగ పాత్ర గురించి ప్రస్తుత పరిస్థితిలో ఆ రంగంలో గల విస్తృత అవకాశాల గురించి వివరంగా తెలియచేశారు. పౌల్ట్రీ రంగంలో భారత రైతులు సహజ శాస్త్రవేత్తలుగా ప్రదర్శిస్తున్న విజ్ఞానాన్ని, నైపుణ్యతను కొనియాడారు. ఎవ్వరి సహకారం లేకుండా భారతీయ రైతులు తమ కష్టం, మేధస్సుతో, మెరుగైన పరిజ్ఞానంతో అభివృద్ధి చేసుకున్న స్వయం సమృద్ధి వేదిక పౌల్ట్రీ రంగమని అభివర్ణించారు.

కేజ్‌ల నిషేదం ద్వారా వచ్చే సమస్యలు, రైతుల, సంబంధిత వర్గాల ప్రయోజనాల నష్ట తీవ్రతను మహారాష్ట్రకు చెందిన పశువైద్య విశ్వ విద్యాలయం ప్రధాన శాస్త్రవేత్త డా॥ అజిత్‌రణడే పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ద్వారా ఆహూతులకు తెలియచేశారు. కేజ్‌ల నిషేదం ద్వారా ఏర్పడే పరిణామాల నిజా నిజాలను, నష్టాలను కళ్ళకు కట్టినట్లు ఈ నివేదికలో పేర్కొన్నారు. ఈ సదస్సులో పాల్గొన్న పద్మశ్రీ అవార్డు గ్రహీత డా॥ మందర్‌కరంజికర్ పౌల్ట్రీ వ్యాపార విస్తరణ అవకాశాలను నాయకత్వ ఆవశ్యకతను వివరించారు. బైటక్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు కూడా కరంజీకర్ ఆధునిక వాణిజ్యం, సామర్థ్యాల గురించి సంత్‌కబీర్‌దాస్ ప్రవచనాలను తెలియచెప్పి ఆహూతులను ఉత్తేజపరచారు.

పర్యావరణ హితమైన కోళ్ళ పెంపకాన్ని ప్రోత్సహించడానికి, బహిరంగ ప్రదేశాల్లో కోళ్ళ విసర్జితాలు, మాంస అవశేషాలు చేస్తున్న హానిని తగ్గించడానికి డా॥ రణడే, డా॥ కులకర్ణి అనే శాస్త్రవేత్తలు సంయుక్తంగా నిర్వహించిన పవర్‌పాయింట్ నివేదిక ఆహూతులను అకట్టుకుంది. ఒక కోడి జీవితకాలంలో అత్యున్నతంగా లభింపచేసే విలువకు అదనపు ఆదాయాన్ని రాబట్టి కోళ్ళ రైతులకు ఆదరువుగా ఈ వ్యర్థాలను వినియోగించి విద్యుత్ తయారీ, జీవన ఎరువులు, జీవరసాయనాల తయారీతో, రసాయన అవశేష రహిత పంటలు పండించే విధానాలను నివేదిక రూపంలో సోదాహరణంగా ప్రదర్శించారు. ఈ ప్రదర్శన వచ్చిన సమూహాన్ని బాగా ఆకట్టుకుంది.

సమగ్ర యాజమాన్యం ద్వారా బ్రాయిలర్ కోళ్ళ పెంపకం, మాంస ఉత్పత్తుల ఎగుమతుల గురించి డా॥ జి.వి సుందరం వివరించారు. ఈ సందర్భంగా భారత కోళ్ళ పరిశ్రమను పతనం చేసేందుకు విదేశీ పోటీదారులు చేస్తున్న కుట్రలను విజయ్‌సర్ధానా అనే శాస్త్రవేత్త బహిరంగ లేఖ ద్వారా సదస్సులకు వివరించారు.

దేశ, విదేశాలకు చెందిన 1400 మంది ప్రతినిధులతోనూ, రైతులతోనూ, పారిశ్రామిక వేత్తలతోనూ సభాస్థలి కిక్కిరిసిపోయింది. మొత్తానికి పరిశ్రమకు చెందిన ఉత్పత్తిదారులు సంబంధిత వ్యాపారవేత్తలు, శాస్త్రజ్ఞులు, జాతీయ, అంతర్జాతీయ ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ఒకే వేదికపైకి తరలిరావడంతో సభాస్థలిలో పండుగ వాతావరణం కనిపించింది. ప్రపంచ వ్యాప్తంగా పల్లవిస్తున్న సాంకేతిక పరిజ్ఞానానికి ఈ విజ్ఞాన దినోత్సవం దర్పణంగా మిగిలిపోతుంది.

- వై.వి. నరసింహారావు, అసోసియేట్ ఎడిటర్

ఆతిథ్య రాజధానిలో ఘనంగా మోగిన 'కొక్కురోకో' మేలుకొలుపు

❖ పౌల్ట్రీ ఇండియా -2018 ఘన వైభవం ❖ హైటెక్స్‌లో అంతటా వెల్లివిరిసిన సంబరం

అంతర్జాతీయ వాణిజ్య సంస్థ డబ్ల్యుటిఒ నిబంధనల మధ్య ఎగుమతుల అవరోధాలు, విచ్చల విడిగా ప్రబలే రోగాలు, పీడిస్తున్న మార్కెట్ సమస్యలు, ప్రభుత్వ పరంగా ఎటువంటి తోడ్పాటు లేని పరిస్థితి. దశాబ్దాల స్వయం కృషితో ఎదుగుతున్న భారత కోళ్ల పరిశ్రమకు దిక్సూచిగా గత 12 ఏళ్ళుగా పౌల్ట్రీ ఇండియా-2018ని ఘనంగా నిర్వహిస్తున్నారు. వాస్తవానికి వ్యవసాయ రంగంలో ఇతర రంగాలు, పంటలకు లభిస్తున్న ప్రోత్సాహకాలు, అవకాశాలు లేనప్పటికీ "పెరటితో ప్రారంభమై ప్రపంచ వ్యాప్తమైన కోళ్ళ పరిశ్రమ ప్రభుత్వాల దృష్టిలో ఇంకా పరిశ్రమగా, వృత్తిగా పరిగణించబడలేదు. పరిశ్రమ అభివృద్ధి చెందినంత వేగంగా విజ్ఞాన పంపిణీ వ్యవస్థ మెరుగుపడకపోవడం, రైతులే శాస్త్రవేత్తలుగా రూపుదిద్దుకొని "కొక్కురోకో" కూతను నిత్య ప్రభాత గీతంగా ఘనంగా మోగిస్తున్నారు".

హైదరాబాద్ నగరంలో అంతర్జాతీయంగా పేరొందిన హైటెక్స్ ప్రదర్శన శాలలోని ఒక భాగంలో 12 సం॥ క్రితం చిన్నగా ప్రారంభమైన ప్రదర్శన పెను ఉద్యమంగా మారి నేడు 5 శాలలకు విస్తరించింది. అంతేకాదు పరిశ్రమకు సంబంధించిన సకల ఉత్పాదకాలు ఒకేచోట మోహరించి ఒక వ్యవసాయ విప్లవ వాతావరణాన్ని తలపించే విధంగా యంత్ర భూతాలు ఈ ప్రదర్శనలో మోహరించాయి. కోళ్లను పెంచే సమయంలో విస్తారమైన, ఆరోగ్యకరమైన, ప్రకృతిపరమైన రక్షణతో ప్రపంచానికి కావలసిన పోషకాహారాన్ని నిరంతరం అందచేయడానికి చేసే కృషిలో భాగంగా ఈ ప్రదర్శనా వేదిక దానిలోని సకల వర్గాల కలల పంటగా 5 రోజుల పాటు వేడుకగా జరుపుకోవడం ఆనవాయితి.

2018 నవంబరు 26 నుండి 30 వరకు 5 రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో భారతదేశంతో పాటు అంతర్జాతీయంగా కోళ్ళ పరిశ్రమకు సంబంధించిన బ్రాయిలర్, లేయర్, వ్యాధుల నిర్మూలనకు, పోషకాలు, దాణా ఇతర అనుబంధ రంగాలు, ఉత్పాదకాలు, ఉత్పత్తులకు సంబంధించిన 350 కంపెనీలు పాల్గొన్నాయి. ప్రపంచ స్థాయిలోనే అత్యంత విస్తారమైన 27,500 చ.మీ. వైశాల్యంలో ఈ ప్రదర్శన జరిగింది. 30 వేల మంది సందర్శకులను ఈ ప్రదర్శన ఆకర్షించింది.

2020 వరకు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయాలన్న కేంద్ర ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా, సంక్షోభంలో ఉన్న ప్రధాన వ్యవసాయ రంగం సమస్యల పరిష్కారానికి సరైన రీతిలో జవాబు ఇవ్వడంతో పాటు, ఇతర అనుబంధ రంగాల కంటే మిన్నగా రైతన్న



జీవితంలో కొత్త వెలుగులు నింపేందుకు ఈ ప్రదర్శన ఎంతో తోడ్పడుతుంది. పౌల్ట్రీ ఉత్పాదన, ఫీడ్ తయారీలో నూతన సాంకేతికలు, పశు, పక్షుల ఆరోగ్యం, పౌష్టికాహారం, సంతానోత్పత్తి, నిర్వాహణ వంటి అంశాలపై మెరుగైన పరిజ్ఞానాన్ని అందించడానికే యజ్ఞం లాంటి మహాకర్తవ్యాన్ని పౌల్ట్రీ ఇండియా 2018 పేరుతో నిర్వహించారు.

గత 12 ఏళ్ళుగా ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా నిర్వహిస్తున్న ఈ ప్రదర్శన నుండి పశువైద్య విశ్వ విద్యాలయ విద్యార్థులు కూడా ఎంతో స్ఫూర్తిని పొందుతూ వస్తున్నారు. పరిశ్రమ భావి అవసరాలకు వీరి తోడ్పాటు ఎంతో ఉన్న నేపధ్యంలో భారత ప్రభుత్వం, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వాలు, పశు సంవర్ధక శాఖలు, భారత వ్యవసాయ రంగానికి చుక్కానిలా పనిచేస్తున్న ఐసిఎఆర్, పౌల్ట్రీ పరిశోధనా డైరెక్టరేట్ కార్యాలయాలు నేరుగా ప్రదర్శనలో పాల్గొని నిర్వాహకులకు చేయూతనివ్వడంతో పాటు రైతులకు, ఇతర పరిశ్రమ వర్గాలకు తమ సమ సహకారాన్ని అందచేస్తూ వస్తున్నాయి. హైదరాబాద్ నగరంలోని చెనిగిచర్ల ప్రాంతంలో గల జాతీయ మాంస పరిశోధనా సంస్థ ప్రత్యేకంగా ఒక స్టాల్‌ను నిర్వహిస్తూ, దేశంలోని మాంస అవసరాలను, గుడ్లు , కోడి మాంసాలకు పౌష్టికరంగంలో ఉన్న ప్రాధాన్యతను వివరిస్తూ, మెరుగైన ఉత్పత్తుల కొరకు కావలసిన విజ్ఞానాన్ని శాస్త్రవేత్తలు ఆహూతులకు వివరించారు.

భారత పౌల్ట్రీ రంగ పితామహుడు ఈ రంగ ఉన్నతికి, జగద్విఖ్యాతికి కృషి చేసిన తెలుగు తేజం పద్మశ్రీ డా॥ బి. వి. రావు నెలకొల్పిన వెన్‌కాబ్ చికెన్, ఆ సంస్థతో పాటు పౌల్ట్రీ రంగానికి మహోన్నత స్థితి కల్పించిన ఆయన అడుగు జాడల్లో నడుస్తున్న కుమార్తె అనురాధా దేశాయ్ సేవలను వివరిస్తూ ఏర్పాటు చేసిన వెంకటేశ్వరా హేచరీస్ ప్రదర్శనా శాల, కోళ్ళ పరిశ్రమకు ఔన్నత్యాన్ని కల్పించిన సుగుణ సంస్థ వారి నిరంతర సేవలను ప్రతిబింబిస్తూ ఏర్పాటు చేసిన విశిష్టమైన ప్రదర్శనా శాల సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. ముఖ్యంగా కోళ్ళ పరిశ్రమను సంక్షోభాల నుండి కాపాడేందుకు డా॥ బి.వి రావు చోరవతో ఏర్పాటైన జాతీయ గుడ్ల సమన్వయ సంఘం (నెక్) ప్రదర్శనాశాల సందర్శకులను బాగా ఆకట్టుకుంది. గుడ్లు, కోడిమాంసం వినియోగం, పౌష్టిక భద్రతపై వారు ప్రచురించిన పుస్తకం బహుళ ఆదరణను పొందింది. నిరంతర పౌష్టికాహార ఆవశ్యకతను తెలియచేస్తూ పరిశ్రమ వర్గాలు చేపడుతున్న ప్రచార కార్యక్రమానికి నెక్ ఎంతో దోహదపడుతుంది.

ఈ ప్రదర్శనలో హైదరాబాద్‌కు చెందిన చక్ర గ్రూప్ సంస్థలు, శ్రీనివాసా హేచరీస్, "హెవే ఫార్మాగ్రూపు" సంస్థలు పశు ఆరోగ్యానికి సంబంధించిన అనేక అంతర్జాతీయ సంస్థలు పౌల్ట్రీ ఉపకరణాల రంగంలో ప్రసిద్ధిచెందిన "గార్‌టెక్ సంస్థ", పౌల్ట్రీ సాహిత్య ప్రచురణ రంగంలో పేరొందిన హిండ్ ప్రచురణ సంస్థలు స్థానికంగా ప్లాస్టిక్

ఉత్పాదనల రంగంలో విశిష్టస్థానాన్ని పొందిన సాయికృష్ణా క్వాలిటీ పౌల్ట్రీ ఎక్విప్‌మెంట్ సంస్థ, శ్రీనివాస ఫార్మావారి హైలైన్, ఇంజెక్షన్ పరిశ్రమలో పేరెన్నిక గన్న "వెంట్రి బయోలాజికల్స్, హువే ఫార్మా, శ్రీనివాసా ఫామ్స్" తదితర సంస్థలు పాల్గొన్నాయి.

కోళ్ళ పెంపకంలో ప్రధాన పాత్ర వహించే పౌల్ట్రీ షెడ్‌ల నిర్మాణ ప్రక్రియ అతిముఖ్యమైనది. కాలుష్యం, ఇతర పర్యావరణ సమస్యల నుండి కోళ్ళను, కోళ్ళ ఫారాలు ఉన్న ప్రాంతాన్ని స్వచ్ఛంగా ఉంచేందుకు షెడ్ల నిర్మాణంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, మెళకువలను పాటిస్తూ నిర్మాణ సంస్థలు రంగంలోకి వచ్చాయి. ఇందులో ముఖ్యమైనవి పూనేకు చెందిన ధూత్ కంపెనీ వారి ప్రీ ఇంజనీర్స్ పౌల్ట్రీ హౌస్ మరియు షెడ్లు సందర్శకులను విశేషంగా ఆకర్షించాయి. అదే విధంగా అత్యంత మెరుగైన సౌకర్యాలతో షెడ్లు నిర్మించే బిల్డ్ క్రీటే సంస్థ కూడా తన నమూనాలను ప్రదర్శించి సందర్శకులను ఆకర్షించాయి.

పర్యావరణ సమస్యలు, రసాయన అవశేషాలు లేని ఉత్పత్తుల తయారీలో ప్రత్యేకత పొందిన ఎన్.హెచ్.ఎఫ్ కంపెనీ కోళ్ళకు ఎంతో శక్తినిచ్చే ఎలక్ట్రాల్ సి ఉత్పాదనను సహజ సిద్ధంగా కోడిపిల్లల ఆరోగ్యాన్ని కాపాడే విటమిన్-ఎ, ఇమ్యూ-100 వంటి ఉత్పాదనలను, విష రసాయనాలను శరీరం నుండి బయటకు పంపే బయోటాక్స్ మందులను ఆకర్షణీయమైన ప్రదర్శనాశాలలో ఉంచింది. ఈ రంగంలో ఎంతో పేరు, ప్రఖ్యాతలు గడించిన బయోమిన్ కంపెనీ స్టాల్ సందర్శకులను ఆకర్షించింది. త్వరలో దేశంలోని ఆరు ప్రాంతాల్లో విషరసాయన రహిత కోళ్ళ ఉత్పత్తుల తయారీకి సహకరించేందుకు ఈ సంస్థ ఆరుచోట్ల అకాడమీలను ఏర్పాట్లు చేయనున్నట్లు ప్రతినిధులు తెలిపారు.

మానవ ఆరోగ్య రక్షణలో విశిష్ట స్థానాన్ని పొందిన అలెంబిక్ బహుళజాతి సంస్థ కోళ్ళలో రక్తహీనత, హెమోగ్లోబిన్ తక్కువగా ఉండి బరువు లేకపోవడం, రోగ నిరోధక శక్తిని సంతరించుకోలేకపోవడం వంటి దుష్పలితాలతో దిగుబడి తగ్గిపోయే పరిస్థితుల్లో ఉన్న చోట ఉపయోగించాల్సిన షార్కోఫెర్రాల్ మందు కోళ్ళ రైతులను విశేషంగా ఆకర్షించింది. గతంలో ఎన్నో తరాల పాటు మానవ ఆరోగ్యానికి విశేషంగా తోడ్పడిన పోషకాహార ఉత్పాదకమైన చేపల నుండి తీసిన షార్కులివర్ ఆయిల్ తరహాలోనే ఈ షార్కోఫెర్రాల్ ప్రస్తుతం కోళ్ళ ఆరోగ్య రక్షణలో ఎంతో ప్రాముఖ్యతను సంతరించుకుంది.

అదే విధంగా పంటలను కాపాడడంలో విశిష్ట స్థానం పొందిన బేయర్ కంపెనీ వారి రసాయనాలు, పోషకాలూ ఆకర్షించాయి. ఇంకా కోడిగుడ్లను, మాంసాన్ని నిల్వ చేసే పరికరాలు, ప్లాస్టిక్ ట్రేలు, ఇంక్యుబేటర్స్, జియూస్ లాంటి ఆధునిక దాణా తయారీ కంపెనీలు, కేజస్ కంపెనీల్లో ఒమెగా లాంటి ప్రముఖ సంస్థలతో పాటు అనేక ఇతర కంపెనీలు, దేశ విదేశ కంపెనీలు పాల్గొన్నాయి. దేశ విదేశాలకు చెందిన వ్యవసాయ, పౌల్ట్రీ, పశు సంవర్ధక కార్యకలాపాలను ప్రపంచం దృష్టికి తీసుకువచ్చే జాతీయ, అంతర్జాతీయ, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా సంస్థలు తమ ప్రచురణలను ఉంచాయి. తెలుగు రాష్ట్రాల్లో వ్యవసాయ రంగంలో, తనకంటూ ప్రత్యేకత ఏర్పరచుకున్న అగ్రిక్లినిక్ మాసపత్రిక సందర్శకులను విశేషంగా ఆకర్షించింది.

ఒక వైపు తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల వేడి క్రమంగా పుంజుకుంటున్నప్పటికీ , రాజకీయ కార్యకలాపాల్లో రైతులు మునిగి తేలుతున్నప్పటికీ పెద్ద సంఖ్యలో పౌల్ట్రీ యజమానులు, భారీ సంఖ్యలో రైతులు, ఆసక్తి గల వర్గాలు ప్రదర్శన చూడడానికి తరలివచ్చాయి.

- వై.వి. నరసింహారావు, అసోసియేట్ ఎడిటర్

2008-2018 10th YEARS ANNIVERSARY CELEBRATIONS

TRUSTED EVERY WHERE... ON EVERY CROP... FOR BETTER YIELD...

KLS Innovative products in "All Crops" for quality and better yield...

Kavitha Life Sciences

An ISO 9001 : 2008 Certified Company

ఖండాంతరాల్లో తెలంగాణ విత్తనం

తెలంగాణ విత్తనానికి ఐక్యరాజ్య సమితి ప్రశంసలు

విత్తన అభివృద్ధిలో రాష్ట్రం దినదినాభివృద్ధి చెందుతూ ప్రపంచ దేశాలను సైతం తెలంగాణ విత్తనం వైపు ఆలోచింప చేసే విధంగా తన సత్తాను చాటుకుంది. నేడు రాష్ట్ర వ్యాప్తంగా విత్తన అభివృద్ధికి అనేక వసతులను కల్పించి వివిధ దేశాల విత్తన సంస్థలకు వెసలుబాటు కల్పించి 400 పైగా కంపెనీలు విత్తన అభివృద్ధిలో పాలు పంచుకునేటట్లు చేసింది. గత ఏడాది విత్తన ఉత్పత్తి రాష్ట్రంతో పాటు ఇతర దేశాలకు 7 వేల క్వింటాళ్ల పైగా ఎగుమతులు గావించింది. విత్తన ఉత్పత్తికి ఇక్కడి భూభాగం అనుకూలంగా ఉండడంతో దేశ వ్యాప్తంగా ఈ మూడేళ్ల కాలంలో 150 పైగా విత్తన సంస్థలు వచ్చి చేరాయి. గతంలో రైతులు నాణ్యమైన విత్తనాల కోసం అనేక వ్యయ ప్రయాసల కోర్చి విత్తనాన్ని సాధించకునే స్థితి ఉండేది. నేడు రైతాంగానికి అందుబాటులోకి విత్తనం తెచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది.

రైతులకు మేలురకాలైన విత్తనాలను అందించే లక్ష్యంగా ఉత్పత్తి సంస్థలు పనిచేసే విధంగా ఎప్పటికప్పుడు అధికారుల నిఘా చర్యలు చేపట్టడంతో కొంతమేర విత్తన రంగంలో నెలకొని ఉన్న కల్తీని అరికట్టగలిగారు. విత్తన శుద్ధితో పాటు మేలైన విత్తనాలను అందించడంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే ముందు వరుసలో నిలిచింది.

ఇటీవల కాలంలో విత్తన రంగంలో అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఆదర్శంగా నిలవడమే కాకుండా అధిక ఉత్పత్తిని చేసి ఎగుమతుల్లో సైతం తన సత్తాను నిరూపించుకున్న విత్తన సంస్థగా రాష్ట్రానికే దక్కింది. ఐక్యరాజ్య సమితిలో ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) అసిస్టెంట్ డైరెక్టర్ జనరల్ బుకార్ టిజాని ప్రశంసలు తెలిపారు. ఇటలీ రాజధాని రోమ్‌లో జరిగిన అంతర్జాతీయ అగ్రిఇన్నోవేషన్ సదస్సులో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ ముఖ్యకార్యదర్శి పార్థసారధి, తెలంగాణ విత్తన ధృవీకరణ సంస్థ కేశవులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జనరల్ బుకార్ టిజాని మాట్లాడుతూ తెలంగాణలో అనేక వినూత్నమైన కార్యక్రమాలు జరుగుతున్నాయని ఇతర దేశాలకు తెలంగాణ విత్తనం ఎగుమతి అవుతోందని తెలిపారు. అభివృద్ధి చెందుతున్న దేశాల రైతులకు నాణ్యమైన విత్తనం అందించేలా చేయాలన్నది ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) నిబంధనలో ఒక కీలకమైన అంశమని తెలిపారు. భారత విత్తన పరిశ్రమ విస్తరిస్తుందని ఇప్పటికే ఆఫ్రికా దేశాలకు ఎగుమతులు చేస్తుందన్నారు. ఆఫ్రికా దేశాల్లో విత్తన అభివృద్ధి కోసం ఎఫ్ఎఒకు తెలంగాణ సహకారం అందించే దిశలో ఆలోచిస్తున్నట్లు ఆయన తెలిపారు. హైదరాబాద్‌లో విత్తన పార్కును నెలకొల్పి 400 విత్తన కంపెనీలకు భాగస్వామ్యం కల్పించడం అభినందనీయమని కొనియాడారు.

అంతర్జాతీయ విత్తనోధ్యమంలో తాము తెలంగాణతో కలసి పనిచేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా విత్తన కొరతను అధిగమించే విధంగా ఉమ్మడిగా పనిచేయాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. విత్తన అభివృద్ధికి తన సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు.

రోమ్ సదస్సులో రైతు బంధు :

రైతుబంధు, రైతుబీమా పథకాలు అన్నదాతకు సామాజిక ఆర్థిక భద్రత కల్పించాయని రాష్ట్ర వ్యవసాయ శాఖ ముఖ్యకార్యదర్శి సి. పార్థసారథి తెలిపారు. నవంబరులో ఇటలీ రాజధాని అయిన రోమ్‌లో ఐక్యరాజ్య సమితికి చెందిన ప్రపంచ ఆహార వ్యవసాయ సంస్థ (ఎఫ్ఎఒ) నిర్వహించిన వ్యవసాయంలో వినూత్న ఆవిష్కరణల అంశంపై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సులో పార్థసారథి ప్యానల్ స్పీకర్ హోదాలో పాల్గొని ప్రసంగించారు. ఈ సదస్సులో అంతర్జాతీయంగా ఎంపికైన 20 విజయవంతమైన పథకాలను ప్రదర్శించారు. ఇందులో రైతుబంధుతో పాటు రైతు బీమా పథకాలు చేర్చడం గర్వకారణం. తెలంగాణ నాలుగున్నర ఏళ్ళ క్రిందట ఏర్పాటైన కొత్త రాష్ట్రమని వర్షాభావ పరిస్థితులతో, కరువు కాటకాలతో ఉంటుందని రాష్ట్రంలో ఎక్కువ మంది అల్పాదాయం కలిగిన సన్న చిన్నకారు రైతులేనని ఇటువంటి రైతులను ఆదుకునేందుకు రైతు బంధు పథకాన్ని ప్రవేశపెట్టామని ఆయన తెలిపారు.

రైతుల అప్పులను నిరోధించాం :

రైతు బంధు పథకం ద్వారా రైతులు వడ్డీ వ్యాపారుల బారి నుండి తప్పించగలిగాం. ప్రతి రైతుకూ వ్యవసాయానికి అందే విధంగా రైతు బంధు పథకం పూర్తిస్థాయిలో అమలు చేయడం జరిగిందని ప్రతి రైతుకూ ఎకరాకు రూ. 4 వేల చొప్పున అందచేస్తున్నామని ఈ మొత్తం వ్యవసాయ సీజన్ ప్రారంభంలోనే విత్తనాలు, ఎరువులు, ఇతర సాగు ఖర్చుల కోసం ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

ఈ ఏడాది ఖరీఫ్ సీజన్‌లో 51 లక్షల మంది రైతులకు రైతుబంధు పథకం ద్వారా రూ. 5200 కోట్లు ఇచ్చామన్నారు. రబీలో ఈ పథకం పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నామని వివరించారు.

రైతు బీమా ఆసరా :

రైతు చనిపోతే వారి కుటుంబాన్ని ఆదుకునేందుకు రైతుబీమా పథకాన్ని సర్కార్ తీసుకువచ్చిందని పార్థసారథి తెలిపారు. ఇప్పటి వరకు రైతు బీమా కింద లబ్ధిపొందిన వారిలో 90 శాతం సన్న చిన్నకారు రైతులేనని స్పష్టం చేశారు. ఈ పథకాలను అమలుకోసం సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకున్నామన్నారు. వ్యవసాయ, విస్తరణ అధికారులు (ఎఇఒ)కు ట్యాబ్‌లను ఇచ్చి చనిపోయిన రైతుకుంటుంబ సమగ్ర సమాచారాన్ని మరణ ధృవీకరణ పత్రంతో పాటు వివిధ పత్రాలను అప్‌లోడ్ చేసేలా ఏర్పాటు చేశామన్నారు. రైతుకుటుంబాలకు 10 రోజుల్లోగా రూ. 5 లక్షల బీమా పరిహారం ఆ కుంబానికి అందేలా తగు ఏర్పాట్లు చేపట్టినట్లు వివరించారు. ఇప్పటి వరకు 3,520 రైతు కుటుంబాలకు బీమా పరిహారం అందించామన్నారు. రాష్ట్రంలో 28 లక్షల మంది రైతులకు బీమా సదుపాయం కల్పించామని తెలిపారు. 18-59 సం॥ ఉన్న రైతులు ఎవరైనా ఏ కారణం చేత చనిపోయినా బీమా పరిహారం వస్తుందన్నారు. ఆయా పథకాలను సమర్థవంతంగా అక్రమాలకు తావే లేకుండా అమలు చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఐక్యరాజ్య సభలో పలువురు అడిగిన ప్రశ్నలకు పార్థసారథి సమాధానాలు ఇచ్చారు.

- ఎలిమిశెట్టి రాంబాబు,
అగ్రిక్లినిక్ ప్రతినిధి, ఫోన్ : 9949285691

డిసెంబరు 16న పూనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో

ఉచిత మెగా కంటి వైద్య శిబిరం

ప్రపంచంలోని అన్ని సేవల కంటే వైద్య సేవలు ముఖ్యమైనవి. ప్రకాశం జిల్లాను అంధత్వ రహితంగా తీర్చిదిద్దే ప్రయత్నంలో భాగంగా **డిసెంబర్ 16, ఆదివారం** ప్రకాశం జిల్లా, యద్దనపూడి మండలం, పూనూరు **జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల** ఆవరణలో **శంకర నేత్ర వైద్యశాల, జిల్లా అంధత్వ నివారణ సంస్థ** వారి సహకారంతో **ఉచిత మెగా కంటి వైద్య శిబిరం** ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఉచిత వైద్య శిబిరంలో శంకర నేత్రాలయ వైద్యులు పాల్గొని ఉచిత కంటి వైద్య సేవలు అందిస్తారు. ఈ కార్యక్రమాన్ని పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవలసినదిగా నిర్వాహకులు తెలియజేశారు. **వివరములకు : 9177998789.**

నాణ్యమైన విత్తనములకు మరియు వ్యవసాయ సలహాలకు

రవి హైబ్రిడ్ సీడ్స్

గత 19 సంవత్సరాలుగా రైతుల ఆదరాభిమానాలు పొందుతున్న సంస్థ.

రవి హైబ్రిడ్ సీడ్స్

DSIR Approved

మిరప రకాలు

RHS-Veda, Swetha-041,955, Haritha, Mahima, Maha Deluxe, Mahanandi, Nava Jwala, Super-16, Super Mahima, RHS-Rani, RHS-001, Yuvaraj, Vishal, Priya, RHS-84, RHS-555, RHS-Raviteja, RHS-Sindhu.

బెండ రకాలు

Kranthi, Lucky, Soni, RHS-Supreme, RHS-2025, Sharadha, Sujatha.

బీర రకాలు

Vanitha, Kavitha, Seetha, Brahma, Vishnu, Maheshwara.

టమాట రకాలు

Teja, Aishwarya-005, RHS-008, RHS-40, RHS-444, RHS-999, Latha, Agni

Watermelon, Bitter Gourd, Bottle Gourd, Brinjal, Snake Gourd, Dolichos, Capsicum, Cluster Beans మొదలైన అన్ని రకాల విత్తనములు లభించును.

రాష్ట్ర వ్యాప్తంగా మా యొక్క బ్రాంచీలు:

ఖమ్మం	:9440608440	మహబూబాబాద్	:9492661440
కొత్తగూడెం	:9440608441	భద్రాచలం	:8978480952
ఏలూరు	:9440608442	చర్ల	:8978480953
విజయవాడ	:9440608443	వరంగల్	:7093926034
విజయనగరం	:9440608444	చేవెళ్ళ	:8978480964
గుంటూరు	:9440608445	హైదరాబాద్	:9440905792
ఏడూళ్ళ బయ్యారం	:9440608446	మదనపల్లి	:8978480954
చిలకలూరి పేట	:9440608447	అనంతపురం	:8978480956
మరిపెడ బంగ్లా	:9493908440	మైదుకూరు	:9866645860
కర్నూలు	:8978480970	ఎమ్మిగనూరు	:9492642441
		బళ్ళారి	:7019652500

RAVI HYBRID SEEDS

E-mail: ravihybridseeds2025@gmail.com
Website: www.ravihybridseeds.com

రవి హైబ్రిడ్ సీడ్స్ ప్రై.లి.

ఇ.నెం. 3-5-839/6, ఫ్లాట్ నెం. 202,
రెండవ అంతస్థు, యల్. ఆర్. ప్లాజా,
హైదర్‌గూడ, హైదరాబాద్ - 500 029.
కస్టమర్ కేర్ : 040-23245792
: 9440905792

హస్తినలో కదం తొక్కిన కర్షక సేన

రైతు ఉద్యమనామ సంవత్సరానికి ఘనవీడ్కోలు
మరిన్ని అస్త్రాలతో 2019 ఎన్నికల్లో రైతు సాధికారతా శంఖారావం

హస్తిన మళ్ళీ ఎరుపెక్కింది. అఖండ రైతు శక్తితో ప్రచండంగా మెరిసింది. అన్నదాతల డిమాండ్లతో, నినాదాలతో ఇంద్రప్రస్థం హోరెత్తింది. గత లోక్‌సభ వివిధ శాసనసభ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానా అమలుకు నోచుకోకపోవడంతో రైతన్నల్లో తీవ్ర నిరాశ, నిస్పృహ ఏర్పడింది. దశలవారీగా ఈ సంవత్సరకాలంలో అనేకసార్లు ఢిల్లీని తాకిన రైతల అసమ్మతి సెగ ఇటీవల కాలంలో పెను ఉప్పెనగా మారి సంఘటిత ఉద్యమాలకు శ్రీకారం చుట్టింది. పండిన పంటలకు గిట్టుబాటు ధర లేక, 'అమ్మబోతే అడవి, కొనబోతే కొరివి' చందంగా రైతుల జీవితాలు కొడిగట్టి కునారిల్లుతున్న సమయంలో సంఘటిత రైతాంగం దేశ అత్యున్నత ప్రజాస్వామ్య పీఠమైన పార్లమెంటును ముట్టడించడానికి తరలి రావడం ఈ సంవత్సరంలో ఇది ఐదవసారి కావడం విశేషం.

ఈసారి ఈ ఆందోళనలో రైతు సంఘాల నేతలతో పాటు 13 ప్రతిపక్ష పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాలు పంచుకున్నారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాహుల్‌గాంధీ, ఆప్ అధ్యక్షులు ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రివాల్, సిపియం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి, కేంద్ర మాజీ వ్యవసాయ మంత్రి, ఎన్‌సిపి అధ్యక్షులు శరద్‌పవార్‌తో పాటు సిబిఐ మాజీ ఉన్నతాధికారి వివి లక్ష్మీనారాయణ, సిపిఐ జాతీయ నాయకుడు సురవరం సుధాకర్ రెడ్డి రైతు ఆందోళనా వేదికను ఎక్కి అఖండ రైతు శక్తికి తమ మద్దతు తెలిపారు.

2014 సాధారణ ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు రైతులకు సంపూర్ణ రుణమాఫీ ప్రకటించి అధికారంలోకి వచ్చిన టిడిపి, తెరాస ప్రభుత్వాలు కొంత మేరకు రుణమాఫీ హామీని నెరవేర్చగా ఉత్తర ప్రదేశ్ రాష్ట్ర శాసన సభ ఎన్నికల్లో అక్కడి బిజెపి ముఖ్యమంత్రి అభ్యర్థి యోగి ఆదిత్యానాథ్ రైతులకు సంపూర్ణ రుణ మాఫీ ప్రకటించి ప్రస్తుతం అమలు చేసే పనిలో పడ్డారు. 2014 ఎన్నికల్లో రుణమాఫీ ప్రస్తావన చేయని ప్రధాని మోడి ఉత్తర ప్రదేశ్ నుండి ఎన్నికైన లోక్‌సభ సభ్యుడిగా ఆదిత్యానాథ్ ప్రతిపాదనకు సుముఖత ప్రకటించారు. దీన్ని ఆసరాగా చేసుకొని విపక్ష పార్టీలు జాతీయ స్థాయిలో రైతు రుణమాఫీకి విధానపరమైన నిర్ణయం తీసుకోవలసిందిగా మోదిపై ఒత్తిడి తెస్తూ ఉన్నారు. అదే సందర్భంలో **రుణమాఫీ అంశం జాతీయ స్థాయిలో ప్రభావం చూపడంతో దేశ వ్యాప్తంగా ఉన్న 207 రైతు సంఘాలు, ఉద్యమ సంస్థలు ఒక కార్యాచరణను ప్రకటించి ఆందోళనను తీవ్రతరం చేశారు. సంపూర్ణ రుణమాఫీ, పంటలకు గిట్టుబాటు ధరలు కల్పించడం, రైతుకు సామాజిక భద్రత కల్పించి ఆత్మహత్యలను నివారించడం, సంక్షోభ నివారణకు జాతీయస్థాయిలో చర్చ జరిగేందుకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేయాలనే ప్రధాన**

డిమాండ్‌తో ఉద్యమాన్ని ప్రారంభించారు.

అఖిల భారత రైతు సంఘర్షణ సమన్వయ సమితి (ఎఐకెఎస్‌సిసి) ఆధ్వర్యంలో ఉధృతంగా ప్రారంభమైన ఈ ఉద్యమం ఢిల్లీలో శుక్రవారం జరిగిన ర్యాలీతో పతాక స్థాయికి చేరింది. దేశంలోని పలు రాష్ట్రాల నుండి గురువారం నాడే ఢిల్లీకి చేరుకున్న వేలాది మంది రైతులు దేశ చరిత్రలో కనీ, వినీ ఎరుగని రీతిలో రాజధాని నగర పురవీధుల్లో కథం తొక్కారు. ఎముకలు కొరికే చలిలో, చెప్పులు లేని పాదాలతో తలపాగాలే శిరస్త్రాణాలుగా భావించి, ఏక వస్త్రలుగా కథం తొక్కిన రైతన్న ప్రతి హృదయంలోనూ తమ భవిష్యత్ పైన తాము చేపట్టిన పవిత్రవృత్తి మనుగడపైన పుట్టెడు అనుమానాలతో, భవిష్యత్ అగమ్యగోచరంగా భావించి ముందుకు కదలాడు. పదండి ముందుకు పదండి తోచుకు అంటూ సింహాలై గర్జించి పదంపాడుతూ కదం తొక్కుతూ పతాకాలతో ఎరుపెక్కిన రోడ్లపై శుశిక్షితులుగా బారులు తీరారు.

చీమల దండులాగా, అలనాటి స్వాతంత్ర్య సమర ఉత్సాహంతో దేశం నలుమూలల నుండి ఢిల్లీకి వచ్చిన రైతులు 5 మార్గాల ద్వారా రామ్‌లీలా మైదానంకు చేరుకున్నారు. శుక్రవారం ఉదయానికే రామ్‌లీలా మైదానం నిండిపోగా పొరుగు రాష్ట్రాల నుండి వచ్చిన రైతులతో ఆ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయి ఉద్విగ్నంగా మారిపోయింది. **రైతు సోదరులు గర్జన చూసిన పాతతరం రైతులు అలనాడు మాజీ ప్రధాని చరణ్‌సింగ్ నేతృత్వంలోనూ, ఆ తరువాత ఉప ప్రధానిగా పనిచేసిన చౌదరి దేవీలాల్ నేతృత్వంలోనూ, ఝాట్ రైతు సింహం మహేంద్రసింగ్ తికాయత్ ఆధ్వర్యంలోనూ బోట్స్‌క్లబ్ తదితర ప్రాంతాల్లో జరిగిన కిసాన్ మేళాలను గుర్తుకు తెచ్చుకున్నారు. ఉత్తరప్రదేశ్, హర్యాన, పంజాబ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల్లో**

ఆ మహానేతలు అస్తమించిన అనంతరం రైతు సాధికారత ఉద్యమాలకు తెరపడిన నేపద్యంలో మళ్ళీ ఇన్నేళ్ళ తరువాత కార్పోరేట్ కుట్రలను ఛేదిస్తూ అన్నదాతలు వెల్లువలా కదలిరావడం, నూతన సంవత్సరానికి, ఈ నెలలో జరిగే కిసాన్ దివస్‌కు స్వాగతంగా ఉద్యమ నీరాజనాలను రైతు నేతలు అర్పిస్తున్నారు.

రైతు నిరసన నేపధ్యం..

ప్రపంచంలో అన్ని సామాజిక వర్గాలూ, సంఘాలు, విభాగాలు, వాణిజ్య వర్గాలకు దినోత్సవాలు జరుపుతుండగా, మానవాళికి ఆహారం అందించే రైతన్నకు ప్రత్యేకమైన ఉత్సవం లేకపోవడం, అయన శ్రమకు సమాజం నీరాజనం పట్టకపోవడం శోచనీయమైన విషయం. పైపెచ్చు అన్నదాతకు, అతని కుటుంబ సభ్యులకు కేవలం ఆత్మన్యూనత మాత్రమే మిగిలి ఉండడం గమనార్హం. **రైతు దేశానికి వెన్నుముక అని, అన్నదాతా సుఖీభవ అని చిలకపలుకులు పలికే వారు సైతం తమ ఇంటి ఆడపడుచును పవిత్రవృత్తిలో ఉన్న వ్యవసాయ దారునికి ఇచ్చి వివాహం చేయలేని దుస్థితిలో ఉండడం మన సమాజ దౌర్భాగ్యానికి, పతనావస్థకు నిదర్శనం.**

దేశంలో ఎన్నో కుల సంఘాలు, మత ఘర్షణలు, ప్రాంతీయ ఉద్యమాల్లో, చివరకు వ్యక్తిగత కారణాలతో కూడా మరణించిన వారికి సమాజం సానుభూతి లభించడం, నివాళులర్పించడం, ఆర్థిక భద్రత కల్పించడం వంటి పనులను సులభంగా చేసుకు పోతున్న తరుణంలో జీవకోటి మనుగడకు, ప్రాణం నిలుపుకునేందుకు ఆహారాన్ని పండించే రైతన్న ఆత్మహత్యలను పట్టించుకోకపోవడం, కనీసం వాటి వెనుక ఉన్న బాధలను అర్థం చేసుకోకపోవడం మరింత శోచనీయం. నూతన ఆర్థిక విధానం, ఆర్థిక సరళీకరణ ప్రారంభమైన 1990వ దశకం నుండి ఇప్పటి వరకు 3 లక్షలకు పైగా రైతులు సంక్షోభాల

సుడిగుండంలో చిక్కుకొని శలభాల్లా మాడిపోతే పట్టించుకునే నాధుడే లేకపోవడం దురదృష్టకరం. మొదటి సస్య విప్లవంలో విలువైన భూసారాన్ని కోల్పోయి కరువునుండి, పోషకాహార లేమి నుండి అన్నార్తులను, బాధార్తులను, వ్యధార్తులను ఆదుకునేందుకు అశధారావ్రతం చేసిన రైతులకు పవిత్ర భారత దేశంగా నీతులు వల్లించే నేతలకు ఈ చావుల పాపాల మర్మం అర్థం కాలేదేమో. **కోట్లాది మంది రైతు వితంతువుల పుస్తెలు తెగిపోయి వివాహ తరుణానికి వచ్చిన పిల్లల పెళ్ళిళ్ళు చేయలేక, చదువులను అర్ధాంతరంగా ఆపివేసిన రైతుబిడ్డల గోడు పట్టించుకునే నాధుడు లేక కాశ్మీరం నుండి కన్యాకుమారం వరకు అస్సాం నుండి గోవా వరకు అఖండ భారతదేశం రోదన, వేదనా భరితమై తమ గోడు వినిపించుకునే నేతల కొరకు తపిస్తున్న నేపధ్యంలో 207 సంస్థలు ఒకే తాటిపైకి వచ్చాయి.**

సంవత్సరం ప్రారంభంలో పార్లమెంటు సమీపంలోని జంతర్ మంతర్ వద్ద తమిళరైతులు అర్ధనగ్నంగా ప్రదర్శన జరిపి, ఆత్మహత్యలు చేసుకున్న రైతుల పుర్రెలతో ప్రపపంచ వ్యాప్తంగా భారత రైతుల వ్యధలను వెలికితీశారు.

మహారాష్ట్రలోని నాశిక్ నుండి ముంబయి వరకు 200 కి.మీ. మహాపాదయాత్ర నిర్వహించి వేలాది మంది రైతులు మహారాష్ట్ర ప్రభుత్వాన్నే కాకుండా, నిత్యం కార్పోరేట్ కనుసన్నల్లో తమ పాలనను వారి కాళ్ల వద్ద ఉంచి మనుగడ కాపాడుకుంటున్న కేంద్రప్రభుత్వం కళ్ళు కూడా తెరిపించారు. రైతుల నిరసనద్వనులకు భీతిల్లిన మహారాష్ట్ర ఫడ్నవిస్ ప్రభుత్వం దిగివచ్చినట్లే వచ్చి హామీలను అమలు చేయలేదు.

మధ్యప్రదేశ్‌లోని మహాసముంద్ జిల్లా, మాండసార్‌లో గిట్టుబాటు ధరలకై పోరాటం చేస్తున్న రైతులను కాల్చిచంపిన సంఘటన దేశాన్నే నివ్వెరపరచింది. చనిపోయిన రైతు కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్ గాంధీని అడ్డుకొని అక్కడి ప్రభుత్వం నిర్భందకాండకు తెరతీసింది. వాస్తవానికి అధికారంలోకి రాగానే కార్పోరేట్లకు అనుకూలంగా 2013 భూసేకరణ చట్టాన్ని రద్దు చేసి దాని స్థానంలో రైతుల హక్కులు హరించే చర్యలు చేపట్టాలని బిజెపి ప్రభుత్వం భావించినా రాజ్యసభలో మెజారిటీ లేకపోవడంతో ఆ బిల్లును ప్రభుత్వం ఉపసంహరించుకోవలసి వచ్చింది.

దేశంలోనే రైతు సంఘాలు. ప్రతిపక్ష రాజకీయ పార్టీల నేతృత్వంలో ఎలాంటి పరిస్థితుల్లోనూ రైతు వ్యతిరేక చర్యలను అడ్డగించి తీరుతామనే పట్టుదలతో ఈ సంవత్సరంలోనే మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, రాజస్థాన్, ఢిల్లీ, హర్యానా, పంజాబ్ రాష్ట్రాల్లో రైతులు స్వచ్ఛందంగా గ్రామబంద్ పేరుతో దేశంలోని పట్టణ ప్రాంతాలకు వ్యవసాయ ఉత్పత్తులను నిలిపివేసింది.

గత నెలలో దేశంలోని పశ్చిమ రాష్ట్రాల రైతులు మూకుమ్మడిగా ఢిల్లీ నగరంలోకి దూసుకువచ్చి ''చక్కార్‌ఘామ్'' ఉద్యమాన్ని ప్రారంభించింది. నగర సరిహద్దుల్లోనే వారిపై విరుచుకుపడ్డ పోలీసులు లాఠీచార్జీలు, భాష్పవాయు ప్రయోగాలు, వాటర్ క్యానర్ల ప్రయోగం ద్వారా ఆ ఉద్యమాన్ని కఠినంగా అణచివేసింది. ఈ సందర్భంగా పెక్కుమంది రైతులకు గాయాలు కావడం, ఆస్పటళ్ళ పాలు కావడం జరిగింది.

ఈ నేపద్యంలో జాతీయ రైతు సంఘాలు, ఉద్యమ సంఘాలు రైతు సాధికారతపై నమ్మకమున్న 207 సంస్థలు ఒకే పతాకం పై

సంఘటితమై నవంబరు 29-30 తేదీల్లో మహోద్యమానికి శ్రీకారం చుట్టారు. 13 ప్రతిపక్ష పార్టీల ప్రోత్సాహం, ఉమ్మడి కార్యాచరణతో పాటు ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అనేక స్వచ్ఛంద సంస్థలు, రైతు సంఘాలు గత రెండు నెలలుగా కృషి చేస్తున్నాయి. రైతులు క్రమ శిక్షణతో, సంఘటితంగా నిరసన ప్రదర్శన శాంతియుతంగా నిర్వహించి ముంబయి తరహా స్పూర్తిని ప్రదర్శించారు. వీరికి ఢిల్లీలోని ఆప్ కార్యకర్తలు, విద్యార్థులు, మేధావులు, వివిధ ప్రజాసంఘాల నేతలు కార్యకర్తలు దారిపొడవునా సహకరించి రైతులకు కావలసిన వసతులు, మంచినీళ్ళ సౌకర్యాలు, భోజన వసతి సౌకర్యాలను స్వచ్ఛందంగా ఏర్పాటు చేశారు.

మహాత్ముని బాటలో స్వచ్ఛందంగా, శాంతియుతంగా, ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఈ రైతు నిరసన ప్రదర్శన చరిత్ర ఉన్నంత కాలం నిలిచిపోతుంది. అంతేకాకుండా దశాబ్దాలుగా రైతుల సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో సాచివేత ధోరణి ప్రదర్శిస్తున్న **జాతీయ, ప్రాంతీయ మీడియా సంస్థలు రైతుల సంఘటిత శక్తికి తలొగ్గి విస్తృతంగా నిరసన ప్రదర్శనా విశేషాలను ప్రదర్శించక తప్పనిసరి పరిస్థితి ఏర్పడింది. గతంలో లాగానే సోషల్‌మీడియా కూడా రైతుల వెన్నంటి ఉండి వారి సమస్యలను ప్రపంచం దృష్టికి తీసుకురావడం భారత వ్యవసాయ రంగం సంక్షోభం నుండి బయటపడేందుకు కావలసిన సహకారాన్ని అందించడానికి తన వంతు సామాజిక బాధ్యతగా మీడియాలోని ప్రముఖులు స్పందిస్తున్నారు.** 2019 సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపద్యంలో ఉత్తేజభరితంగా జరిగిన కిసాన్ మహా ప్రదర్శన, ప్రతిపక్షాల సంఘటితమైన తీరు రాబోయే ఎన్నికలపై ఖచ్చితంగా ప్రభావాన్ని చూపితీరుతుందనడంలో సందేహం లేదు. ఈ సందర్భంగా ఉద్యమ బాట పట్టిన రైతుల వెంట తామున్నామని వారికి ధైర్యాన్నిస్తూ ప్రతిపక్ష నేతలు పాల్గొనడం మరొక ప్రధానమైన పరిణామం. ఈ సందర్భంగా ప్రముఖుల స్పందనను ఈ కింద ప్రచురిస్తున్నాం.

సంపూర్ణ రుణమాఫీ తథ్యం :

మోది ప్రభుత్వం దేశంలోని 50 మంది ఆశ్రిత పెట్టుబడి దారుల చేతిలో బందీ అయిందని, రైతాంగంతో సహా శ్రామిక వర్గాలకు, వ్యతిరేకంగా తనను ఆశ్రయించిన పెట్టుబడిదారుల సంపద పెంపుకు మాత్రమే కృషి చేస్తున్నదని ఎఐసిసి అధ్యక్షుడు రాహుల్‌గాంధీ దుయ్యబట్టారు. ఆరుగాలం శ్రమించి పంటలు పండించిన రైతులకు గిట్టుబాటు ధర లేకపోవడం, పారిశ్రామిక వేత్తల అవసరాల కోసం అడ్డగోలుగా భూ సేకరణ జరపడం, పంటలకు కనీస మద్దతు ధర లభింపచేయకపోవడం వంటి కారణాల వల్ల వ్యవసాయ సంక్షోభం తీవ్రమైందని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కేంద్రంలో అధికారంలోకి రాగానే సంపూర్ణ రుణమాఫీ అమలు చేస్తూ స్వామినాథన్ కమీషన్ నివేదికను పూర్తిగా అమలు చేయడానికి కట్టుబడి ఉందని రాహుల్‌గాంధీ అన్నారు.

ఉద్యమ రైతుల వెంట మేముసైతం...

ఓటు అనే ఆయుదం రైతులకు రానున్న రోజుల్లో మంచి గుణపాఠం చెప్పడానికి ఉపయోగ పడుతుందని ప్రభుత్వ వైఖరి మారకపోతే 2019 ఎన్నికల్లో రైతుల ఆగ్రహం ప్రతి ఫలించేలా నర్కారుకు బుద్ధి వచ్చేలా ఐక్యమవ్వాల్సిన అవసరం ఎంతో ఉందని సిపిఎమ్ నాయకుడు సీతారాం ఏచూరి తెలిపారు.

పెట్టుబడి దారులకు దాసోహం :

ప్రధాన మంత్రి నరేంద్ర మోది దేశంలోని బడా పెట్టుబడి దారులకు దాసోహం చేస్తున్నారు. రైతుల కష్ట సుఖాలను పట్టించుకోని మోది రైతులను అధోగతి పాలు చేస్తున్నారని సిపిఐ నాయకుడు నూరవరం సుధాకర్ రెడ్డి దుయ్యబట్టారు.

రైతులు కన్నీరు పెడుతూన్నారు..

సరిహద్దుల్లో జవాన్...పొలంలో కిసాన్ కన్నీరు పెడుతున్నారు. స్వామినాధన్ కమీషన్ నివేదికను అమలు చేయక మోది రైతులను వెన్నుపోటు పొడిచారు. దీనికి మూల్యం చెల్లించుకోక తప్పదు. రైతల ఓట్లను అడక్కండి. అంబాని, అద్వానీలనే అడగండి అని డిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ అన్నారు.

మోది రైతు వ్యతిరేకి..

ఎన్‌డిఎ ప్రభుత్వం మొదటి నుండే రైతు వ్యతిరేక విధానాన్నే అనుసరిస్తుంది. రైతుకు మేలు చేసే ఒక్క పని కూడా చేపట్టలేదు. పైగా రైతుల భూములను కార్పోరేట్లకు ఇచ్చేయడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుంది అని నర్మదా బచావో ఆందోళన్ ఉద్యమకర్త మేధాపాట్కర్ అన్నారు.

అరకొర మద్దతు ధర పెంచి గొప్పలు....

ప్రస్తుత పాలకులు అరకొరగా మద్దతు ధర పెంచి గొప్పలు చెప్పుకుంటున్నారని ఎన్‌సిపి అధినేత, మాజీ కేంద్ర వ్యవసాయ మంత్రి శరద్‌పవార్ ఎద్దేవా చేశారు.

ప్రఖ్యాత పాత్రికేయుడు, గ్రామీణ భారతంలో పేదల సమస్యలను ప్రపంచం దృష్టికి తీసుకువచ్చిన మెగసెసే అవార్డు గ్రహీత, హిందు పత్రిక మాజీ సంపాదకులు పాలగుమ్మి సాయినాథ్ ఈ ఉద్యమంలో ప్రముఖపాత్ర వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సమస్యలను వ్యక్తిగత సమస్యగా కాకుండా దేశ సమస్యగా గుర్తించాలని పిలుపునిచ్చారు. అన్నదాతలకు మద్ధతుగా వైద్యులు, న్యాయవాదులు, పాత్రికేయులు, విద్యార్థులు సంఘీభావాన్ని ప్రకటించి ముందుకు రావడం హర్షణీయమని వ్యాఖ్యానించారు. ప్రదర్శన సందర్భంగా ఎంతో ఆవేదనతో భవిష్యత్ మీద నమ్మకం లేని సమయంలో తోటి రైతులు కలసిరాగా మిన్నంటిన నినాదాలు నిరసన ఎజెండాను ప్రస్పుటితంగా నిర్ధారించాయి. రైతుల ఆగ్రహానికి ప్రతిరూపంగా గుండె రగిలిన రైతన్నలు మండే గొంతుకతో నినదించారు. మోది ప్రభుత్వ రైతు వ్యతిరేకతను అడుగడుగునా ప్రశ్నించి తమ వివేకాన్ని చాటుకున్నారు. అంతే కాదు సమస్యలను సానుభూతితో పరిష్కరించుకోకపోతే సమరం తప్పదని గర్జించారు. పంటలకు గిట్టుబాటు కల్పించని ప్రభుత్వమెందుకని నిలదీశారు. దేశంలోని రుణ పరపతి వ్యవస్థలో ధనికులకు, పేదలకు ఉన్న తారతమ్యాన్ని, బ్యాంకుల అచేతనత్వాన్ని నిలదీశారు. ప్రకృతి మాత విలయతాండవం చేస్తున్నప్పుడు కరువు ప్రాంతాలుగా ప్రకటించి ఆదుకునే కర్తవ్యాలేవని ప్రశ్నించారు.

ఎవరోవస్తారని, ఏదో చేస్తారని, ప్రభుత్వాలను ఎప్పటికప్పుడు మార్చుకున్న తీరని వెతలపై ఆవేదన వ్యక్తం చేశారు. సంఘటితంగా ఉండి, రాజకీయాలకు అతీతంగా సాధికారత కోసం కృషి చేసి తమ సమస్యలను తామే పరిష్కరించుకుంటామని నినదిస్తూ దిక్కులు పిక్కటిల్లేలా ప్రతిజ్ఞ చేశారు.

దేశంలోని వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చిన అన్నదాతల మహాశక్తికి కేంద్రప్రభుత్వం లొంగక తప్పలేదు. ప్రదర్శనను విచ్ఛినం చేయడానికి వేసిన వ్యూహాలకు ప్రతి వ్యూహంగా రైతు నేతలు వ్యవహరించారు. గతంలో లాగా కాకుండా 5 ప్రవేశ ద్వారాల నుండి నగరంలో ప్రవేశించి రామ్‌లీలా మైదానంలో ఒక చోట గుమిగూడి అక్కడి నుండి ఒక ఉత్తుంగ తరంగంలా, పోటెత్తిన ఆకుపచ్చ సైన్యంలా తమను శాశించే పార్లమెంటు ప్రాంగణానికి జంతర్ మంతర్ నుండి చేరువై సంచలనం సృష్టించారు. **రైతు మహోజ్వల శక్తి ముందు పోలీసు బారికేడ్లు నిలబడలేదు. వారి ఆత్మ విశ్వాసం ముందు ప్రభుత్వ వ్యూహాలు పటాపంచలై కార్పోరేట్ శక్తుల, రైతు వ్యతిరేక ప్రభుత్వాల గుండెల్లో దడ పుట్టే విధంగా గత చరిత్రను తిరగరాస్తూ, గతంలో బోట్స్ క్లబ్ వద్ద మాజీప్రధాని చరణ్‌సింగ్ నిర్వహించిన రైతు గర్జన కంటే మిన్నగా నభూతో నభవిష్యతిగా ఈ ఆకుపచ్చ సైన్యం నూతన వ్యవసాయ విప్లవం ద్వారా, అశేష జనచైతన్యం ద్వారా సాధికారతకు చేరువ కావడమే సంక్షోభ నివారణకు పరిష్కారమని ఒక అభిప్రాయానికి వచ్చారు.** ఈ నిరసన ప్రదర్శనలో పాల్గొని గర్జించిన ప్రతి రైతన్నకు, ఆత్మ హత్య చేసుకున్న రైతుల కుటుంబ సభ్యులకు, పోలీసు నిర్భందాలను ఎదిరించి, చివరకు బారీకేడ్లను సైతం అదిగమించిన యావత్ రైతు, శ్రామిక వర్గాలకు అగ్రిక్లినిక్ ఆకుపచ్చ స్వాగతం తెలియజేస్తున్నది. డిసెంబర్ 23వ తేదీన భారత మాజీ ప్రధాని, రైతు ఉద్యమ మహానేత చౌదరి చరణ్‌సింగ్ జన్మదిన సందర్భంగా జాతీయ స్థాయిలో నిర్వహిస్తున్న 'కిసాన్ దివస్' సందర్భంగా అందరికీ శుభాకాంక్షలు! సస్య విప్లవ అభినందనలు....

- వై.వి. నరసింహారావు, అసోసియేట్ ఎడిటర్
ఎలిమిశెట్టి రాంబాబు, అగ్రిక్లినిక్ ప్రతినిధి, ఫోన్ : 9949285691

ఉల్లి పంటలో సస్యరక్షణ చర్యలు

డా॥ ఎల్. రంజిత్ కుమార్, సైంటిస్టు (ఎంటమాలజీ), కృషీ విజ్ఞాన కేంద్రం, పెరియవరం, ఫోన్ : 7032913914

ముఖ్యమైన వాణిజ్య పంటల్లో ఉల్లి కూడా ఒకటి. ఉల్లి ఉత్పత్తిలో చైనా తరువాత భారతదేశం రెండో స్థానంలో ఉంది. ఉల్లిగడ్డ శీతాకాలం పంట. అన్ని రకాల భూముల్లో ఉల్లిగడ్డను సాగుచేయవచ్చు. మధ్యస్థ నల్లరేగడి నేలలు అనుకూలం. ఉల్లి పంట పెరుగుదలకు 12.8-21° సెం. ఉష్ణోగ్రత వాతావరణ అనుకూలం. ఉదజని సూచిక 5.8-6.5 ఉండే నేలలు అనుకూలం. ఉల్లి గడ్డ పెరుగుదలకు 15-25° సెం. ఉష్ణోగ్రత వాతావరణం అనుకూలం. పంట మొదటిదశలో తక్కువ ఉష్ణోగ్రత ఉంటే పూలకాడలు వస్తాయి.

సస్యరక్షణ–పురుగులు

తామర పురుగులు :

తల్లి పురుగు 1.5 మి.మీ. పొడవుతో పసుపు మరియు గోధుమ రంగు శరీరం కలిగి రెండు జతల రెక్కలు ఉంటాయి. ఇవి లేత ఆకుల మీద గుడ్లు పెడతాయి. పురుగు జీవితకాలం ఒక నెల సమయంలో పూర్తవుతుంది.

లక్షణాలు :

తామర పురుగులు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చి వేయడం వల్ల తెల్లటి మచ్చలు ఏర్పడతాయి. దానితో పాటుగా ఆకులపై, కాడలపై ఊదారంగు మచ్చలు కూడా ఏర్పడతాయి.

నివారణ :

సాంస్కృతిక నియంత్రణ

పురుగును తట్టుకునే రకాలను సాగు చేయాలి. పొలాన్ని క్రిమిరహితం చేయాలి. తామర పురుగులకు ఆశ్రయమిచ్చే వెల్లుల్లి మరియు క్యాబేజి, పత్తి, టమాట, దోస మొదలగు పంటలు సాగుచేయరాదు. స్ప్రింక్లర్ నీటిపారుదల పద్ధతిని అనుసరించడం వల్ల పురుగు ఉధృతిని తగ్గించవచ్చు. పంట చుట్టూ రెండు వరుసల మొక్కజొన్న లేదా లోపలి వరుస గోధుమ మరియు బయటి వరుస మొక్కజొన్నలను రక్షక పంటలుగా వేసుకోవాలి.

రసాయన నియంత్రణ :

డైమిథోయేట్ 30 శాతం 264 ఎం.ఎల్‌ను 200-400 లీటర్ల నీటిలో ఎకరాకు చొప్పున మందును కలిపి పిచికారి చేయాలి. క్వినాల్‌ఫాస్ 25 శాతం 480 ఎం.ఎల్‌ను 200-400 / ఎకరానికి నీటిలో కలిపి మందును పిచికారి చేయాలి. ఆకులకు మందు బాగా పట్టడానికి స్ప్రెడర్ లేదా స్టిక్కర్ 0.05-1.0 శాతం మందులో కలపాలి.

ఉల్లి (ఈగ) :

తల్లి పురుగు 1.5 మి.మీ. పొడవు గల గుడ్లను నేలలో కాండం దగ్గర మరియు కొన్ని సార్లు లేత ఆకుల మీద పెడతాయి. ఉల్లిగడ్డ గాయాల ద్వారా ఈ లార్వాలు గడ్డలోనికి ప్రవేశిస్తాయి.

లక్షణాలు :

ఉల్లి ఈగ ఉల్లి మొలకల మీద గుడ్లు పెట్టడం వల్ల అవి పొదిగి మొలకలను తింటాయి. తరువాత దశలో లార్వాలు గడ్డ భాగాన్ని ఆశించి నాశనం చేస్తాయి. గడ్డ పెరుగుదల దశలో లార్వాలు ఉల్లిగడ్డలో సొరంగాలు చేసి పంటలు నాశనం చేసి నష్ట పరుస్తాయి.

నివారణ :

మొక్కలను దగ్గర దగ్గరగా నాటకూడదు. పంట మార్పిడి పద్ధతిని అనుసరించాలి. భూమిని క్రిమి రహితం చేసుకోవాలి. పురుగు ఆశించిన మొక్క భాగాలను నాశనం చేయాలి.

ఎర్రనల్లి :



వెచ్చని పొడి వాతావరణంలో పురుగుల ఉధృతి ఎక్కువగా ఉంటుంది. జీవితకాలం ఒక వారంలో పూర్తవుతుంది. తల్లి పురుగు ఆకుల అడుగు భాగాన గుడ్లు పెడతాయి.

లక్షణాలు :

నల్లులు ఆకుల అడుగు భాగాన చేరి రసాన్ని పీల్చుతాయి. ఆకుల పై భాగాన చిన్న చిన్న రంధ్రాలు గమనించవచ్చు. నల్లి వల్ల ఆకులపైన ఏర్పడే తెల్లని గూళ్ళ లాంటివి గమనించవచ్చు. తరువాత దశలో ఆకుల రంగు మారి ఎండిపోయి రాలిపోతాయి.

నివారణ :

ఉల్లి పంట మీద స్వచ్ఛమైన నీటిని పిచికారి చేయడం వల్ల మొక్కలపై ఉన్న నల్లులు తొలగిపోతాయి.

రసాయన నివారణ :

★ ప్రొపార్గైట్ 1 మి.లీ. / లీటరు నీటిలో కలిపి మందును పిచికారి చేయాలి.

★ ఫెన్‌పైరాక్సిమేట్ 2 మి.లీ./ లీటరు నీటిలో కలిపి మందును పిచికారి చేయాలి.

★ స్పైరోమైసిఫెన్ 0.75 మి.లీ. / లీటరు నీటిలో కలిపి పిచికారి చేయాలి.

బల్బ్‌మైట్ (నల్లి) :

దీని జీవితకాలం 31-62 రోజుల మధ్య పూర్తవుతుంది. ఈ నల్లి 0.5-0.9 మి.మీ. పొడవు ఉండి నాలుగు జతల కాళ్ళు కలిగి ఉంటుంది.

లక్షణాలు :

★ నల్లి ఆశించిన ఉల్లిగడ్డ పెరుగుదల ఆగిపోయి కుళ్ళిపోతాయి.

★ పురుగు సోకిన గడ్డల నుండి పక్కనున్న ఆరోగ్యవంతమైన మొక్కలకు వ్యాపిస్తుంది.

నివారణ :

★ క్యాబేజి, క్యాలిఫ్లవర్ పంటలు సాగు చేసిన పొలంలో వెంటనే ఉల్లిని సాగు చేయరాదు.

★ ఉల్లి మరియు వెల్లుల్లి పంటలను వెంట వెంటనే పొలంలో సాగు చేయరాదు.

★ వరద నీటి పారుదల పద్ధతిని అనుసరించడం వల్ల నల్లుల ఉధృతిని తగ్గించవచ్చు.

రసాయన నియంత్రణ :

★ ప్రొపార్గైట్ 1 మి.లీ. / లీటరు నీటిలో కలిపి మందును పిచికారి చేయాలి.

★ ఫెన్‌పైరాక్సిమేట్ 2 మి.లీ. / లీటరుకు లేదా స్పైరోమెసిఫెన్ 0.75 మి.లీ. / లీటరు నీటిలో కలిపి మందును పిచికారి చేయాలి.

మంగు నల్లి-ఎరోఫిడ్ మైట్ (నల్లి) :

★ పిల్ల మరియు పెద్ద పురుగులు రెండు లేత ఆకులను మరియు గడ్డలోపల ఉల్లి పొరలను ఆశిస్తాయి. దీనివల్ల గడ్డ పెరుగుదల ఆగిపోయి, ఆకులు ముడుచుకొని ఎండిపోతాయి.

★ ఈ నల్లి ద్వారా చాలా వైరస్ తెగుళ్ళు వ్యాపిస్తాయి.

★ నల్లి యొక్క జీవితకాలం 7-9 రోజుల మధ్యలో పూర్తవుతుంది.

★ గుడ్లు ఆకులను అత్తుకొని ఉండి 3 రోజుల్లో పెరుగుతాయి.

నివారణ :

★ ఉల్లి మరియు వెల్లుల్లి పంటలను వెంట వెంటనే ఒకే పొలంలో సాగు చేయరాదు.

★ వరద నీటిపారుదల పద్ధతిని అనుసరించడం వల్ల నల్లుల ఉధృతిని తగ్గించవచ్చు.

★ ప్రొపార్గైట్ 1 మి.లీ. / లీటరుకు లేదా స్పైరోమెసిఫాన్ 0.75 మి.లీ. / లీటరు నీటిలో కలిపి మందును పిచికారి చేయాలి.

పొగాకు లద్దె పురుగు :

లక్షణాలు :

★ పిల్ల పురుగులు సాయంత్రం సమయాన మొక్కల అడుగు భాగాన్ని కత్తిరించి నష్టాన్ని కలుగచేస్తాయి.

★ ఈ పురుగులు లేత మొక్కలను ఆశించడం వల్ల గడ్డ పెరుగుదలను తగ్గించి నష్టాన్ని కలిగిస్తుంది.

నివారణ :

★ భూమిని క్రిమిరహితం చేయాలి.

★ అంతర పంటగా అలసంద, దనియాలు, మినుము పంటలను రక్షక పంటలుగా, నాలుగు వరుసల మొక్కజొన్నను ఉల్లి పంట చుట్టూ నాలుగు వరుసలు వేసుకోవాలి.

★ ఉల్లి పంటను ధాన్యం పంటలైన వరి, గోధుమ పంటలతో పంట మార్పిడి చేయాలి.

★ ఎకరాకు 20 చొప్పున పక్షి స్థావరాలను ఏర్పాటు చేయాలి.

★ ఎకరానికి 4-5 చొప్పున లింగాకర్షక బుట్టలను ఏర్పరచి ప్రతి 2-3 వారాలకు ల్యూరును మార్చాలి.

★ దీపపు ఎర ఎకరానికి ఒకటి చొప్పున ఏర్పాటు చేయాలి.

నోవా అగ్రిటెక్ వారి
అద్భుత ఉత్పాదన
NOVA AGRI TECH LIMITED
(Formerly known as Nova Agri Tech Private Limited)
నోవా న్యూట్రి
బూస్ట్
అత్యాధునిక న్యూట్రియెంట్ సాంకేతికతతో
తయారు చేయబడిన అమినో పవర్డ్ యీల్డ్ బూస్టర్
An INM Product from
Nova Agri Tech Pvt. Ltd.
Nova Nutri
Boost
Amino Powered Yield Booster
with Advanced Nutrient Technology
FOLIAR SPRAY
AN ISO 9001 : 2015 Certified Company
...for better HARVEST
NOVA AGRI TECH LIMITED
(Formerly known as Nova Agri Tech Private Limited)
నోవా అగ్రిటెక్ లిమిటెడ్
హైదరాబాద్ - 500011
కస్టమర్ కేర్ నెం.: 091-40-27957081/82
E-mail : info@novaagritech.com Visit us at : www.novaagritech.com
An ISO 9001 : 2015 Certified Company
... for better HARVEST

నోవా అగ్రి సైన్సెస్ ప్రై. లిమిటెడ్
NOVA AGRI SCIENCES PVT. LTD
ఫామ్ జైమ్™
పంటకు బలం
రైతుకు వరం
NOVA AGRI SCIENCES PVT. LTD
ఫార్మ్ జైమ్ फार्म जैम వాయ్ జీమ్
FARM ZYME™
PLANT GROWTH REGULATOR
నోవా అగ్రి సైన్సెస్ ప్రై. లిమిటెడ్
కస్టమర్ కేర్ నెం. : 08454-253446 E-mail : info@novaagrisciences.com
An ISO 9001-2015, ISO 14001:2004 & OHSAS 18001:2007 Certified Company
for Better Protection

Agri Clinic RNI APTEL / 2010 / 34567 December, 2018 Regd. No. H/SD/450/2017-19 Printed on 30th November, 2018, To be Posted on 05-12-2018

NOVA™
AGRI TECH LIMITED
(Formerly known as Nova Agri Tech Private Limited)

CELEBRATING 10 YEARS

మూడు అవసరాలకు ఒకేసారి...

మెరుగైన దిగుబడులకు మూడుసార్లు...

- మిరప పంటను ఆశించు రసం పీల్చు పురుగలైనటువంటి తామర పురుగు, ఎర్ర నల్లి బారి నుండి పంటను కాపాడుతుంది.
- కాయతొలుచు పురుగులైన శనగపచ్చ పురుగు, పొగాకు లద్దె పురుగులను సమర్థవంతంగా నివారిస్తుంది.
- అధిక పూత రావాడానికి, కాయ పెరుగుదలకు సహాయపడి నాణ్యమైన అధిక దిగుబడులు సాధించడానికి నోవా మిత్ర తోడ్పడుతుంది

« ఈ క్రింద తెలిపిన విధంగా ఎకరానికి 100 మి.లీ. మిత్ర్రను రైతులు ఉపయోగించినట్లైయితే అధిక దిగుబడులను సాధించవచ్చును. »

నాటిన 25-30 రోజుల తరువాత	మొక్క బలంగా పెరిగేలా చేసి ఈ దశలో ఆశించు తామర పురుగు, నల్లుల నుండి పంటను కాపాడుతుంది.
పూత దశ	ఈ దశలో ఆశించు పూత పురుగును నివారించి పూత రాలకుండా, చిట్టి కాయలు ఏర్పడకుండా కాపాడి దిగుబడి మరియు నాణ్యత పెంచడానికి దోహదపడుతుంది.
కాయ అభివృద్ధి చెందే దశ	ఈ దశలో ఆశించు కాయ తొలుచుపురుగులను అరికట్టి కాయ పెరుగుదలకు మరియు అభివృద్ధికి తోడ్పడుతుంది.

పంటలు : మిరప, పత్తి, టమాట, బెండ, వంగ, పుచ్చ, పొగాకు, తీగ జాతి కూరగాయలు, గులాబి, మల్లె మరియు ఇతర కూరగాయ పంటలు.

మీ ప్రతిష్టాత్మకమైన మిత్ర™

దశాబ్ద కాలపు ఆనంద సంబరాలు

- "భూమికి పచ్చాని రంగు" లద్దే నోవా అగ్రిటెక్ వారి అపూర్వ, అనన్య ఉత్పాదన మీ మిత్ర్ర
- 10 సంవత్సరాల నుండి ఎనలేని రైతు సేవ
- మిరప, టమాట, ఇతర కూరగాయలు మరియు వాణిజ్య పంటలలో అధిక దిగుబడులు సాధించటకై రైతన్నకు నమ్మకమైన మిత్రుడు మన నోవా అగ్రిటెక్ వారి మిత్ర్ర

రైతు సోదరా!!
నకిలీలు నమ్మి మోసపోకు !!
నోవా అగ్రిటెక్ వారి "మిత్ర్ర" అని అడిగి మరీ తీసుకోండి

మిరపలో మూడు దశలలో మిత్ర్ర ఉపయోగం

NOVA™
AGRI TECH LIMITED
(Formerly known as Nova Agri Tech Private Limited)

దశాబ్దకాలం నుండి రైతులకు నాణ్యమైన దిగుబడులను ఇస్తుంది

తయారు చేయువారు మరియు మార్కెట్ చేయువారు:
నోవా అగ్రిటెక్ లిమిటెడ్
హైదరాబాద్ - 500011. కస్టమర్ కేర్ నెం.: 91-40-27957081/82 E-mail : info@novaagritech.com
An ISO 9001 : 2015 Certified Company ... for better HARVEST